
# తెలుగుప్రభ

మన భాష.. మన పత్రిక

కర్నూలు
శనివారం
3-12-2022
వెల. రూ. 6.50
సంపుటి: 9 సంచిక: 35
పేజీలు: 12

Published from: Kurnool, Guntur, Hyderabad

స్వస్తి శ్రీ శుభకృత్ నామ సం|| మార్గశిర మాసం, శనివారం, తిథి: దశమి తె.5.39, తదుపరి ఏకాదశి, నక్షత్రం: రేవతి, వర్జ్యం: రా.3.05-4.45 వరకు, రాహుకాలం: ఉ.9.20-10.43 వరకు, శుభసమయం: రా.3.49-5.27 వరకు

ప్రధాన నగరాల్లో అలాంటి ఇళ్లకే డిమాండ్ ఎక్కువ 10



## గుంటూరు, విజయవాడ ఆస్పత్రులపై
# ఈడీ దాడులు
### మంగళగిరిలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో ఈడీ తనిఖీలు

అమరావతి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): ఏపీలోని గుంటూరు, విజయవాడలోని పలు ఆస్పత్రులు, పలువురి ఇళ్లపై శుక్రవారం ఈడీ, ఐటీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గుంటూరులోని మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ఈడీ, ఐటీ అధికారులు నాలుగు బృందాలుగా వీడిపోయి సోదాలు నిర్వహించారు. ఆస్పత్రుల్లోని రికార్డులను పరిశీలించారు. నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్ ఇంట్లోనూ సోదాలు నిర్వహించిన అధికారులు, ఎన్ఆర్ఐ ఆస్పత్రి పాత మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ఇళ్లలో నూ సోదాలు చేశారు. విజయవాడలోని అక్కినేని ఉమెన్స్ ఆస్పత్రిలో ఈడీ తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా విదేశీ పెట్టుబడుల వ్యవహారంలో ఈ -మిగతా 2వ పేజీలో



## పార్నపల్లి రిజర్వాయర్‌లో
# సీఎం జగన్ బోటింగ్

### వైఎస్సార్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన
**చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో రూ. 6.50 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం**



వైఎస్సార్ జిల్లా, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైఎస్సార్ జిల్లాలో పర్యటిస్తున్నారు. జిల్లాలోని లింగాల మండలం పార్నపల్లి వద్ద చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో రూ. 6.50 కోట్ల అభివృద్ధి పనులను సీఎం వైయస్ జగన్ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం తాడేపల్లిలోని నివాసం నుంచి బయలుదేరిన సీఎం జగన్.. వైఎస్సార్ జిల్లాకు చేరుకున్నారు. లింగాల మండలంలోని పార్నపల్లె వద్ద చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) వద్ద బోటింగ్ సౌకర్యాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. అనంతరం జెట్టీలో ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పలువురు అధికారులతో కలిసి సీఎం జగన్ బోటింగ్ చేశారు. జగన్‌తో సహా బోట్‌లోని అందరూ లైఫ్ జాకెట్స్ ధరించారు. అనంతరం లేక్ వ్యూ పాయింట్‌కు చేరుకుని వైఎస్సార్ లేక్ వ్యూ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. తర్వాత లింగాల మండలానికి చెందిన వైసీపీ నాయకులతో జగన్ సమావేశమయ్యారు. అనంతరం సీఎం జగన్ అక్కడి నుంచి బయలుదేరి ఇడుపులపాయలోని గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. శుక్రవారం రాత్రి అక్కడే బస చేశారు. నేడు పులివెందుల భాకాపురం చేరుకోనున్న సీఎం జగన్.. కదిరి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న తన వ్యక్తిగత సహాయకుడు రవిశేఖర్ కూతురు వివాహ వేడుకకు హాజరుకానున్నారు. అనంతరం తిరిగి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్న సీఎం జగన్.. అక్కడి నుంచి తాడేపల్లిలోని నివాసానికి బయలుదేరుతారు. ఇక, సీఎం జగన్ జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నంద్యాల పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య

నంద్యాల, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): ఏపీలోని నంద్యాల జిల్లాలో ఓ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణంలోని నంద్యాల త్రీ టౌన్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రామకృష్ణ స్టేషన్‌లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రామకృష్ణ ఇటీవల ఆళ్లగడ్డ నుంచి నంద్యాల త్రీటౌన్ పీఎస్‌కు బదిలీపై వచ్చాడు. ఆత్మహత్యకు కుటుంబ సమస్యలా, పని ఒత్తిడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.

## వైద్యారోగ్యశాఖలో
# నోటిఫికేషన్ రిలీజ్



2



## అవినీతిని కడిగేసేందుకు
# ఒక్క ఛాన్స్ ఇవ్వండి
### ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో పేరుకుపోయిన అవినీతిని కడిగేసేందుకు తమకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రివాల్ అక్కడి ఓటర్లను కోరారు. డిసెంబర్ 4 ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో కేజ్రివాల్ శుక్రవారం నగరంలో వ్యాపారులతో సమావేశమయ్యారు. ఢిల్లీలో అధికారం తమది ఉంటే, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ చేతిలో ఉన్నదని, దాంతో ఢిల్లీలో వాయు, నీటి కాలుష్య నివారణకు ఏమీ చేయలేకపోతున్నామని కేజ్రివాల్ చెప్పారు. గతంలో కూడా ఎప్పుడూ ఢిల్లీ పీఠం, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం ఒకే పార్టీ చేతిలో లేవని, ఈ సారి ఆ సంప్రదాయాన్ని తిరగరాయాలని, మున్సిపల్ కార్పొరేషన్‌లో తమను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొన్నది. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యే ప్రధానంగా పోటీ ఉండనుంది. ఈ నెల 4న ఎంసీడీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, ఈ నెల 7న ఓట్లను లెక్కించనున్నారు.

# తిరుపతి జిల్లాలో పరువు హత్య?
### చంద్రగిరి యువతిది ఆత్మహత్య కాదు.. హత్యే

చంద్రగిరి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): తిరుపతి జిల్లా చంద్రగిరిలోని రెడ్డివారిపల్లెలో ఇంటర్ విద్యార్థిని మృతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కొద్ది నెలల మృతిచెందిన మోహనకృష్ణ ఆత్మహత్య చేసుకోలేదని.. ఆమెది పరువు హత్య అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోస్టుమార్టమ్ రిపోర్ట్‌లో ఆమెది ఆత్మహత్య కాదని.. హత్య అని నిర్ధారించినట్టుగా తెలుస్తోంది. అయితే యువతి మృతిచెందిన తర్వాత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రేమ విఫలం కావడంతో ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. దీంతో ప్రేమ విఫలం కావడంతోనే యువతిఆత్మహత్య చేసుకుని ఉంటుందని అంతా భావించారు. అయితే తాజాగా యువతి పోస్టుమార్టమ్ రిపోర్ట్‌లో ఆమెది హత్యగా నిర్ధారణ అయింది. దీంతో -మిగతా 2వ పేజీలో



## సీఎం జగన్ సభలకు హాజరయ్యేందుకే
# డ్వాక్రా సంఘాలు: చంద్రబాబు

కొవ్వూరు, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): మహిళా శక్తి అంటే ఏంటో మళ్లీ ప్రపంచానికి చాటి చెప్పాల్సిన సమయం వచ్చిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని రాష్ట్రంలోని మహిళలను ఎవరు పైకి తీసుకొచ్చారో.. ఎవరు మోసం చేస్తున్నారో బేరీజు వేసుకోవాలని మహిళలకు సూచించారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. కొవ్వూరులోని డ్వాక్రా, అంగన్వాడీ, పొదుపు సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ -మిగతా 2వ పేజీలో





## 13,000 మంది
# ఉక్రెయిన్ సైనికుల మృతి!

కీవ్, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భారీగా ప్రాణనష్టం చోటు చేసుకుంటోంది. ఉక్రెయిన్ వైపు భారీ సంఖ్యలో సైనికులు మరణించారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సలహాదారు మైఖైలో పొడొల్యాక్ వెల్లడించారు. 10,000 నుంచి 13,000 మంది వరకు తమ సైనికులు మరణించి ఉంటారని పేర్కొన్నారు. యుద్ధం మొదలై దాదాపు తొమ్మిది నెలలు దాటినా ఇరు పక్షాల నుంచి మృతుల సంఖ్యపై కచ్చితమైన వివరాలు వెలువడలేదు. మైఖైలో జూన్‌లో ఒక సారి మాట్లాడుతూ యుద్ధంలో ప్రతి రోజు 100 నుంచి 200 మంది ఉక్రెయిన్ సైనికులు మరణిస్తున్నట్లు చెప్పారు. తాజాగా ఆయన ఓ టీవీ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఉక్రెయిన్ మృతుల సంఖ్యను పారదర్శకంగా చెబుతుందని పేర్కొన్నారు. ''మా కమాండర్ ఇన్ ఛీఫ్ అధికారికంగా మూల్యాంకనం చేస్తారు. వారి లెక్క ప్రకారం మృతుల సంఖ్య 10,000-13,000 మధ్యలో ఉంది'' అని పేర్కొన్నారు. పౌరుల సంఖ్య అధికంగా ఉందని వెల్లడించారు. రష్యా వైపు లక్ష మంది -మిగతా 2వ పేజీలో

# శ్రీవారికి కానుకల వర్షం
### రూ.131 కోట్లు దాటిన హుండీ ఆదాయం



తిరుమల, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి శ్రీవారిపై భక్తులు కానుకల వర్షం కురిపించారు. వరుసగా నవంబర్ మాసంలో కూడా శ్రీవారి హుండీ ఆదాయం రూ.100కోట్ల మార్క్ దాటింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి భక్తులను ఎలాంటి ఆంక్షలు లేకుండా అనుమతిస్తుండటంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. శ్రీవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. దీంతో స్వామివారికి హుండీ కానుకలు భారీగా లభిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా శ్రీవారి హుండీ కానుకలు రూ.100కోట్లకు పైగా వస్తున్నాయి. ఇందులో భాగంగా నవంబర్‌లో రూ.131.56కోట్లు హుండీ కానుకలు లభించాయని తితిదే అధికారులు వెల్లడించారు.

## 2030 నాటికి మూడో అతిపెద్ద
# ఆర్థిక వ్యవస్థగా భారత్

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): బ్రిటన్‌ను అధిగమించి ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్.. 2030 నాటికి జపాన్, జర్మనీనీ దాటేసి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. అప్పటికల్లా భారత స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు సగటున 6.3 శాతంగా నమోదవుతుందని తెలిపింది. 2031 నాటికి భారత జీడీపీ ప్రస్తుత స్థాయి నుంచి రెండింతలు వృద్ధి చెందుతుందని పేర్కొంది. ప్రస్తుతం అమెరికా, చైనా తొలి రెండు స్థానాల్లో ఉండగా.. జపాన్, జర్మనీ ఆ తర్వాతి రెండు స్థానాల్లో నిలిచాయి.



### వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు
## ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై
# విచారణ 9కి వాయిదా



న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుతు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై విచారణను ఈ నెల 9వ తేదీకి వాయిదా వేసింది సుప్రీంకోర్టు. గంగిరెడ్డికి బెయిల్ రద్దు చేయాలని సీబీఐ తరపు న్యాయవాది నటరాజ్ వాదించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ నెల 9వ తేదీకి వాయిదా వేసింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎర్ర గంగిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నాడని సీబీఐ తరపు న్యాయవాది వాదించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్ పై సుప్రీంకోర్టు విచారణ నిర్వహించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డికి బెయిల్ రద్దు చేయడంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని సీబీఐ తరపు న్యాయవాది ఆరోపించారు. తగిన సమయంలో చార్జ్‌షీట్ దాఖలు చేయకపోవడంతోపాటు సీబీఐ విచారణకు ముందే ఈ కేసును సీఐడీ విచారణ నిర్వహించిందని సీబీఐ తరపు న్యాయవాది తెలిపారు. దీంతో ఎర్ర గంగిరెడ్డికి డిఫాల్ట్ కింద ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిందని సీబీఐ తరపు న్యాయవాది వాదించారు. ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌లో వివేకానందరెడ్డి కూతురు వైఎస్ సునీతారెడ్డి కూడా ఇంప్లీడ అయ్యారని సీబీఐ తరపు న్యాయవాది ఉన్నత -మిగతా 2వ పేజీలో



## తవ్వకాలు జరుగుతుండగా
# కూలిన గని
### ఏడుగురు దుర్మరణం

రాయ్‌పూర్, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): చత్తీస్‌ఘడ్‌లోని మాలగావ్‌లో శుక్రవారం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ గని కూలడంతో ఏడుగురు వ్యక్తులు మరణించగా మరో పన్నెండు మందికి పైగా శిధిలాల్లో చిక్కుకున్నారు. ఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందం ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టింది. శిధిలాల్లో చిక్కుకున్న గ్రామస్తులను బయటకు తీసేందుకు సిబ్బంది శ్రమిస్తున్నారు. ఇక మరణించిన ఏడుగురిలో ఆరుగురు మహిళలు ఉన్నారని అధికారులు తెలిపారు. మైన్ కూలడంతో సమీపంలోని రెండు గ్రామాల ప్రజలను అదికారులు ఖాళీ చేయిస్తున్నారు. తవ్వకాలు జరుగుతుండగా అనూహ్యంగా గని కూలడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం వెలుగుచూడాల్సి ఉంది.

## శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం

తిరుమల, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. 16 కంపార్టుమెంట్లలో భక్తులు స్వామివారి సర్వదర్శనానికి వేచియున్నారు. వీరికి 24 గంటల్లో దర్శనం కలుగుతుందని టీటీడీ వర్గాలు వెల్లడించాయి. నిన్న స్వామివారిని 65,568 మంది భక్తులు దర్శించుకోగా 25,144 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.26 కోట్లు వచ్చిందని తెలిపారు. నేడు డయల్ యువర్ ఈవో డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని నేడు ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుందని వివరించారు. భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి 0877-2263261 అనే నంబర్‌కు ఫోన్ ద్వారా వెల్లడించవచ్చని సూచించారు.

## గుంటూరు, విజయవాడ ఆస్పత్రులపై ఈడీ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

దాడులు కొనసాగాయి. కొవిడ్ సమయంలో భారీగా అవకతవకలు జరిగాయని గుర్తించిన అధికారులు ఈ దాడులు నిర్వహించారు. సుమారు 1500 మంది కొ విడ్ కేసులకు చెందిన వివరాలను నమోదు చేయాలేదని వారికి కంప్యూటర్ రసీదులు కాకుండా మాన్యువల్, నకిలీ రసీదులతో నిధులు పక్కదారి పట్టించారని కేసులు నమోదు అయ్యాయి. ఆస్పత్రుల నిర్వహణకు వచ్చిన నిధులు పక్కదారి పట్టించి ఇతర భవనాల కోసం వెచ్చించి నట్లు, ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ఎంబీబీఎస్ సీట్లకు సంబంధిన ఫీజుల విషయంలో నిధుల గోల్‌మాల్ జరిగిందని గుర్తించిన అధికారులు ఆ దిశగా నిర్వాహకులపై దాడులు చేశారు.

## తిరుపతి జిల్లాలో పరువు హత్య?

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసుకు సంబంధించి చంద్రగిరి పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఆత్మహత్య అని ఎందుకు తప్పుడు ఫిర్యాదు చేయాల్సి వచ్చింది?.. అసలు ఆ యువతిని ఎవరూ హత్య చేశారనే విషయాలను ఆరా తీసే పనిలో పడ్డారు. అయితే మరణించిన యువతి ఓ వ్యక్తిని ప్రేమించినట్టుగా తెలుస్తోంది. అయితే కులాలు వేరు కావడంతో అతడితో పెళ్లికి ఆమె కుటుంబ సభ్యులు అంగీకరించలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆమెను కుటుంబ సభ్యులే ఆమె హత్య చేసినట్టుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ 9కి వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానం దృష్టికి తీసుకు వచ్చారు. అయితే గతంలో కొన్ని బెయిల్ రద్దు తీర్పులను సీబీఐ తరపు న్యాయవాది నటరాజ్ కోర్టు ముందుంచారు.ఈ విషయమై నివేదిక ఇవ్వాలని కూడా కోర్టు ఆదేశించింది.మరో వైపు ఈ కేసు విచారణను ఈ నెల 9వ తేదీకి వాయిదా వేస్తున్నట్టుగా సుప్రీంకోర్టు తెలిపింది. 2019 మార్చి 19వ తేదీ రాత్రి తన నివాసంలోనే మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని దుండగులు హత్య చేశారు.ఈ కేసులో ఎర్రగంగిరెడ్డి సహా పలువురిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్ర గంగిరెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న దస్తగిరి సీబీఐకి అప్రూవర్ గా మారాడు. దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం సీబీఐ అధికారులకు కీలకంగా మారింది. ఈ కేసును ఇతర రాష్ట్రాల్లో విచారించాలని కోరుతూ వైఎస్ వివేకానందరెడ్డి కూతురు సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇటీవలనే కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును తెలంగాణకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.ఈ విషయమై ఇరువర్గాల వాదనలను విన్న సుప్రీంకోర్టు ఈ కేసు విచారణను ఏపీ నుండి తెలంగాణకు బదిలీ చేసింది. తెలంగాణలోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

## 13,000 మంది ఉక్రెయిన్ సైనికుల మృతి!

(మొదటి పేజీ తరువాయి)

మరణించగా.. మరో లక్షన్నర మంది గాయపడి ఉంటారని పేర్కొన్నారు. మరోవైపు గత నెల అమెరికా సైనిక జనరల్ మార్క్ మిల్లీ మాత్రం పూర్తిగా భిన్నమైన సంఖ్యను చెప్పారు. వారి లెక్కల ప్రకారం సుమారు లక్ష మంది రష్యా సైనికులు చనిపోగా.. ఉక్రెయిన్ వైపు కూడా లక్ష మంది మరణించడమో.. గాయపడటమో జరిగిందన్నారు. ఐరోపా కమిషన్ అధిపతి ఉర్సులా వొన్‌డెర్ లెయెన్ కూడా మాట్లాడుతూ లక్ష మంది ఉక్రెయిన్ సైనికులు మరణించారని వెల్లడించారు.

# ఉద్యోగులకు జీతాలు టైంకి రావు.. మహిళలు ధైర్యంగా తిరగలేరు



### ప్రజల వల్లే ఏపీకి ఈ ఖర్మ : అశోక్ గజపతి

విజయనగరం, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై మండిపడ్డారు టీడీపీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు. శుక్రవారం విజయనగరం కలెక్టరేట్ వద్ద ఈ రోజు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ''ఇదేం ఖర్మ'' కార్యక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...జగన్ పాలనలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే అమ్మాయిలు వణికిపోతున్నారని.. రైతుల ఆత్మహత్యలు కూడా ఎక్కువయ్యాయని అశోక్ ఆరోపించారు. ఏపీకి ఇలాంటి ఖర్మను ప్రజలే తీసుకురావడం దురదృష్టకరమని.. ప్రజల సొమ్మును దోచుకుని జైలుకు వెళ్లొచ్చిన వారికి అధికారం అప్పగించడం ఖర్మకాకపోతే ఏంటని ఆయన ప్రశ్నించారు. జైలుకు వెళ్లొచ్చిన ప్రతి వ్యక్తి మహాత్మా గాంధీ కాదని.. జీతాలను కూడా సకాలంలో పొందలేకపోవడం ఉద్యోగుల ఖర్మేనంటూ అశోక్ గజపతి రాజు దుయ్యబట్టారు. అంతకుముందు టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో 175 సీట్లలో గెలుస్తామంటున్న జగన్.. దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. బీసీ, దళిత వర్గాలను సీఎం నమ్మించి మోసం చేశారని .. నవరత్నాల పేరుతో రాష్ట్రానికి నవ బొక్కలు పెట్టారని విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా 2 కోట్ల మంది ప్రజలను రాబోయే రోజుల్లో తెలుగుదేశ పార్టీ కలుస్తుందని బొండా ఉమ తెలిపారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన ఆదేశాలతోనే పోలవరం ప్రాజెక్ట్ చంద్రబాబును వెళ్లకుండా అడ్డుకుంటున్నారని బొండా ఉమా ఆరోపించారు. ఇక సంకల్ప సిద్ధి స్కాంలో వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీల హస్తం వుందని ఆరోపించారు. ఈ స్కాం చాలా పెద్దదని.. ఈ కుంభకోణంలో ఎమ్మెల్యే వంశీ, ఆయన అనుచరుడి పాత్రను బయటపెట్టాలని బొండా ఉమా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో సెక్స్ స్కాం కూడా వుందని.. కాలేజీ విద్యార్థినులను వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీని వెనుకా వైసీపీ నేతల హస్తం వుందని ఉమా ఆరోపించారు.

# చింతామణి నాటకంపై నిషేధం..

### రఘురామ పిటిషన్‌పై ఏపీ హైకోర్ట్‌లో విచారణ



అమరావతి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): చింతామణి నాటకాన్ని నిషేధిస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. దశాబ్దాలుగా తెలుగు ప్రజలను వారు వాడా ఉర్రూతలూగించిన చింతామణి నాటక ప్రదర్శనపై ఇటీవల ఏపీ ప్రభుత్వం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఆర్యవైశ్య సామాజిక వర్గం విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించాలని కోరుతూ వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై శుక్రవారం న్యాయస్థానం విచారణ జరిపింది. రఘురామ తరపున లాయర్ ఉమేశ్ చంద్ర వాదనలు వినిపించారు. చింతామణి నాటకం సమాజానికి సందేశాన్ని అందిస్తుందని.. దీనిపై నిషేధం సరికాదన్నారు. దీని వల్ల నాటక రంగంపై ఆధారపడిన వందలాది మంది కళాకారుల ఉపాధి దెబ్బతింటుందని ఉమేశ్ చంద్ర కోర్ట్ దృష్టికి తీసుకెళ్లారు. ఒక కులం మనోభావాలు దెబ్బతిన్నాయని నాటకాన్ని నిషేధిస్తే.. మిగిలిన కులాలు కూడా ఇదే బాట పట్టే అవకాశం వుందన్నారు. దీనిపై స్పందించిన ధర్మాసనం తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. కాగా.. చింతామణి నాటకంలో సుబ్బిశెట్టి పాత్ర ప్రధానమైనది. ఆయన ఓ వైశ్యుడు. స్త్రీ వ్యామోహంలో పడి డబ్బు ఎలా పోగొట్టుకున్నాడు. అయితే ఈ పాత్ర ద్వారా తమ మనోభావాలు దెబ్బతీస్తున్నారని ఆర్య వైశ్యులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆర్యవైశ్యుల విజ్ఞప్తి మేరకు ఏపీ సర్కార్ చింతామణి నాటక ప్రదర్శనను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా చింతామణి నాటకాన్ని ప్రదర్శించకుడదని ఆదేశాలు జారీ చేసింది. తెలుగు నాట ప్రసిద్ధి చెందిన సాంఘిక నాటకం చింతామణి. 20వ శతాబ్దంలోని మూడో దశకంలో సామాజిక సమస్యల ఆధారంగా కవి కాళ్లకూరి నారాయణరావు ఈ నాటకాన్ని రచించారు. ఈ నాటకం ఇప్పటికీ ఊరూరా ప్రదర్శిత మవుతూనే ఉంటుంది. ఇది వేశ్యావృత్తి దురాచారాన్ని ఖండించే నాటకం. ఈ నాటకాన్ని తొలిసారి బందరు రామమోహన నాటక సంఘం వారు ప్రదర్శించారు. 1923 నాటికే సుమారు 446 సార్లు దేశమంతా ప్రదర్శింపబడింది. అలాంటిది ఈ నాటకాన్ని రాష్ట్రంలో నిషేధించడంతో సర్వత్రా చర్చ జరుగుతోంది. దీంతో పలువురు రంగస్థల నటులు, ఇతరులు చారిత్రాత్మక నాటకంపై నిషేదం తగదని జగన్ సర్కార్‌ను కోరారు. అయినప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడంతో పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఇలా రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు హైకోర్టును ఆశ్రయించగా విచారణ కొనసాగుతోంది.

# కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం

### మంటలు చెలరేగడంతో నలుగురు సజీవదహనం



కాకినాడ, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు సజీవదహనం అయ్యారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అతడ్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. ధర్మవరం జాతీయ రహదారిపై ఉన్న హెచ్.పి పెట్రోల్ బంక్ వద్ద ఈ ఘటన జరిగింది. ఎర్రవరం నుంచి విశాఖపట్నం వైపుగా వెళ్తోన్న ఇసుక లారీ అదుపుతప్పి డివైడర్ దాటి ఎదురుగా వస్తోన్న మరొక లారీని ఢీకొట్టింది. ప్రమాద ఘటనలో లారీ క్యాబిన్ నుంచి మంటలు చెలరేగాయి. రెండు లారీలలో ఉన్న ఇద్దరు డ్రైవర్లు ఒక క్లీనర్ సజీవ దహనం అయ్యారు. రెండు లారీలు ఢీకొనడంతో క్యాబిన్ లోంచి చెలరేగిన మంటలు చెలరేగి ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు. కాకినాడ జిల్లాలో ప్రత్తిపాడు మండలం ధర్మవరం సమీపంలో జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంతో ఒక్కసారిగా లారీల క్యాబిన్‌లో మంటలు వ్యాపించాయి. దీంతో క్యాబిన్‌లో చిక్కుకున్న ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ ఘటనాస్థలిలో సజీవ దహనం అయ్యారు. మరొకరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ప్రాణాలు కోల్పోయారు. మొత్తం నలుగురు మరణించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. రాజమండ్రి నుంచి విశాఖపట్నం వైపుగా వెళ్తోన్న ఇసుక లారీ అదుపుతప్పి డివైడర్ దాటి మరొక లారీని ఢీ కొట్టింది. రెండు లారీలు వేగంగా ఒకదానిని మరొకటి ఢీకొట్టడంతో ఒకదానికొకటి ఇరుక్కుపోయాయి. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో కొద్దిసేపు జాతీయరహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

అమరావతి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): ఏపీలోని నెల్లూరు జిల్లాలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని దొరవారిసత్రం మండలం నెలబల్లి జాతీయ రహదారి వద్ద లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న దంపతులు మునస్వామి, సునీత అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం జగన్ సభలకు హాజరయ్యేందుకే డ్వాక్రా సంఘాలు: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

''డ్వాక్రా సంఘాల స్వయం సాధికారత స్ఫూర్తిని జగన్ దెబ్బతీశారు. సీఎం మాటలు కోటలు దాటుతున్నాయి.కానీ, అమలు మాత్రం గడప దాటట్లేదు. ఇచ్చే డబ్బుకు, దోచుకునే దానికి పొంతన లేదు. మహిళలు తమ ఇంటి ఆర్థిక పరిస్థితిని బేరీజు వేసుకోవాలి. గత 4ఏళ్లలో మీ ఖర్చులు పెరిగిపోయాయా.. లేదా? అనేది చూసుకోవాలి. మీ కొనుగోలు శక్తి తగ్గిందో లేదో ఆలోచన చేయాలి. కేవలం తన సభలకు హాజరు కావడం కోసమే డ్వాక్రా సంఘాలను సీఎం జగన్ వినియోగించుకుంటున్నారు. మహిళల ఆత్మగౌరవానికి తెదేపా మరుగుదొడ్లు కట్టిస్తే, వాటిపైనా పన్ను విధించిన ఘనత జగన్‌కే దక్కుతుంది. మేం అధికారంలోకి రాగానే డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తాం. మహిళలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం'' అని చంద్రబాబు తెలిపారు.

## న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేస్తేనే న్యాయం జరుగుతుంది: ఏపీ అడ్వొకేట్ జేఏసీ



అమరావతి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేసినపుడే కక్షిదారులకు న్యాయం జరుగుతుందని ఏపీ అడ్వొకేట్ జేఏసీ అభిప్రాయపడింది. ఏపీ అడ్వొకేట్ జేఏసీకి చెందిన పలువురు న్యాయవాదులు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలను నిలిపివేయాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి. రమేష్‌లను కొలీజియం సిఫార్సు మేరకు బదిలీ చేయడం సరికాదన్నారు. ఇది సాధారణ బదిలీల్లో భాగంగా జరిగింది కాదని అడ్వొకేట్ జేఏసీ న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ అంశంపై గవర్నర్, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కూడా కలిసి వివరించినట్లు చెప్పారు. దీనిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారన్నారు. అడ్వొకేట్ జేఏసీ అభ్యంతరాలను రాష్ట్రపతికి పంపాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు. ఈనెల 4న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజయవాడకు రానున్నారని.. ఆమెను కలిసి వినతిపత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని గవర్నర్‌ను కోరామని న్యాయవాదులు వివరించారు.

### నిరుద్యోగులకు శుభవార్త

# వైద్యారోగ్యశాఖ నోటిఫికేషన్ రిలీజ్

అమరావతి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): ఏపీలో నిరుద్యోగులకు ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖలో స్టాఫ్‌నర్స్ పోస్టుల నియమాకానికి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. కాగా, 957 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి కాంట్రాక్ట్ పద్ధతిన శుక్రవారం నోటిఫికేషన్ రిలీజ్ అయ్యింది. పోస్టులకు డిసెంబర్ 2వ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు అప్లికేషన్స్‌ను స్వీకరించనున్నారు. పూర్తి చేసిన అప్లికేషన్లను డిసెంబర్ 9లోగా ఆయా రీజనల్ డైరెక్టర్ కార్యాలయాల్లో అందజేయాలి. ఇక, మెరిట్ లిస్ట్ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ జరుగనుంది. వచ్చిన దరఖాస్తుల్లో ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను 19వ తేదీన తీస్తారు. అనంతరం, 20వ తేదీన సెలక్షన్ లిస్ట్‌ను తీసి.. డిసెంబర్ 21, 22వ తేదీల్లో కౌన్సిలింగ్, అపాంట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వనున్నారు. అయితే, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన పోస్టులు భర్తీ చేయనున్నట్టు అధికారులు స్పష్టం చేశారు.

రీజనల్ డైరెక్టర్ కార్యాలయాలు: విశాఖపట్నం ఆర్డీ కార్యాలయం: రీజనల్ డైరెక్టర్, బుల్లయ్య కాలేజీ ఎదురుగా, రేసపువానిపాలెం, రాజమండ్రి ఆర్డీ కార్యాలయం: జిల్లా ఆసుపత్రి ప్రాంగణం, రాజమండ్రి, గుంటూరు ఆర్డీ కార్యాలయం: పాత ఇటుకులబట్టి రోడ్ , అశ్విని ఆసుపత్రి వెనుక, గుంటూరు వైఎస్సార్ కడప ఆర్డీ కార్యాలయం: పాత రిమ్స్ ప్రాంగణం, కడప, జోన్ల వారీగా ఖాళీల వివరాల కోసం https://cfw.ap.nic.in/ వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

## 2024 తర్వాత చంద్రబాబుకు అదే పరిస్థితి



అమరావతి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): రామోజీరావు ఎన్ని జాకీలు పెట్టి లేపినా బాబు లేచే పరిస్థితి లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తనకు ఇవే చివరి ఎన్నికలని చంద్రబాబు అంటున్నారని, బాబుతో ఇదే కర్మ అంటూ జనం అంటున్నారని పేర్ని నాని ఎద్దేవా చేశారు. బయట ధరలు ఎలా ఉన్నాయి. హెరిటేజ్‌లో ఎంత ఉన్నాయి?. రామోజీ అమ్మే ప్రియ ఆయిల్స్ రేట్లు ఎంత ఉన్నాయి? అంటూ ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ''హైదరాబాద్‌లో ఏపీ వారు చాలా మందే ఉన్నారు. అక్కడి నిత్యావసర వస్తువుల రేట్లు ఎలా ఉన్నాయో ఒకసారి కనుక్కో చంద్రబాబూ. ఇతర రాష్ట్రాల్లోని రేట్లు, ఇక్కడా ఒకేలా ఎందుకు ఉన్నాయి?. జనం అమాయకులని చంద్రబాబు అనుకుంటున్నారు. ప్రజలు తిరగపడి బాదేవరకు చంద్రబాబు ఇలానే మాట్లాడతారు. కాంతారావు, రాజనాల సినిమాల్లోని డైలాగులు ఇంకా చెప్తే ఎలా?'' అని పేర్ని నాని ప్రశ్నించారు. మల్లెల బాబ్జీ మరణ వాంగ్మూలం ఇచ్చేవరకు చంద్రబాబు కుట్ర తెలియలేదు. లేకపోతే అప్పట్లోనే ఎన్టీఆర్ ని చంపేసేవారు. 2024 తర్వాత చంద్రబాబు కూడా ఎన్టీఆర్ లాగా మానసికంగా కుంగిపోవాల్సిందే. సంక్షేమ పథకాల వలన రాష్ట్రం శ్రీలంక అవుతుందని మొన్నటి దాకా భోరుమని ఏడ్చారు. ఇప్పుడేమో అంతకన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని అంటున్నారు. పవన్, చంద్రబాబును చూస్తే జాలేస్తుంది. జగన్ సత్తా ఏంటో వారిద్దరికీ ఇప్పుడు తెలిసొచ్చింది'' అని పేర్ని నాని అన్నారు.



## జీన్స్, టీ షర్టులు వేసుకోవద్దు!

### వైద్య విద్యార్థులకు డీఎంఈ ఆదేశాలు!

అమరావతి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): వైద్య విద్యార్థులు జీన్స్ ప్యాంట్లు, టీ షర్టులు ధరించకూడదని రాష్ట్ర వైద్య విద్య సంచాలక కార్యాలయం (డీఎంఈ) స్పష్టంచేసింది. అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థినులు చీర లేదా చుడీదార్లు మాత్రమే ధరించాలని సూచించింది. డీఎంఈ కార్యాలయంలో జరిగిన వారాంతపు సమీక్షలో తీసుకున్న నిర్ణయాలతో బోధనాసుపత్రులకు పంపిన సూచనల్లో ఈ డ్రస్ కోడ్‌ను ప్రస్తావించింది. ఎంబీబీఎస్, పీజీ వైద్య విద్యార్థులు శుభ్రంగా ఉండే దుస్తులు ధరించాలి. గడ్డం గీసుకోవాలి. మహిళలు జుట్టు వదిలేయొద్దు. తప్పనిసరిగా స్టెతస్కోప్, యాప్రాన్‌ను ధరించాలి అని సూచించింది. నిర్దేశించిన డ్రస్ కోడ్‌ను కొందరు విద్యార్థినులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాటించక పోవడాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు ఈ మేరకు ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. బోధనాసుపత్రులకు వచ్చే రోగులను ఇన్‌పేషంట్లుగా చేర్చుకోవాల్సి వస్తే.. సహాయకులు లేరని తిరస్కరించొద్దని తెలిపింది. ముఖ ఆధారిత హాజరు విధానాన్ని అమలు చేయాలని డీఎంఈ డాక్టర్ వినోద్‌కుమార్ బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లకు ఆదేశాలిచ్చారు.

## చంద్రబాబుపై బీజేపీ ఎంపీ జీవీఎల్ షాకింగ్ కామెంట్స్



విశాఖపట్నం, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): పోలవరం నిర్మిస్తామని కేంద్రం చెబితే.. మేమే నిర్మిస్తామని చంద్రబాబు తీసుకున్నారని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పోలవరం ఆలస్యానికి చంద్రబాబే కారణమన్నారు. పోలవరం పేరుతో టీడీపీ నేతలు కమీషన్లు దండుకున్నారని దుయ్యబట్టారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులు ఎందుకు నిర్మించలేదో సమాధానం చెప్పాలన్నారు.

**చంద్రబాబు ఓవరాక్షన్**

కాగా, ఏలూరు జిల్లాలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఓవరాక్షన్ చేసిన సంగతి తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి తననే అడ్డుకుంటారా అంటూ కొత్త డ్రామాకు తెరతీశారు. జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబుకు అడుగడుగునా నిరసన సెగ తగలడంతో కొత్త నాటకాన్ని ప్లే చేయబోయారు. పోలవరాన్ని పరిశీలిస్తానంటూ బాబు హడావిడి చేశారు. పోలవరానికి వెళ్లేదారిలో బైఠాయించి పబ్లిసిటీ స్టంట్‌కు తెరలేపారు చంద్రబాబు.యాత్రలో అడుగడుగునా నిరసన సెగలు తగలడం వల్లే కొత్త నాటకాన్ని రక్తికట్టించే యత్నం చేశారు చంద్రబాబు.

## పాత 5 పైసల నాణెం తెస్తే ఫుల్ స్టార్ మీల్స్

### విజయవాడలో ఓ హోటల్ బంపరాఫర్

ఐదు పైసల నాణెం తీసుకొస్తే భోజనం

ఎగబడిన జనాలు.. కండిషన్స్ అప్లై అనడంతో నిరాశ

అమరావతి, డిసెంబర్ 2 (తెలుగుప్రభ): హోటల్‌లో ఐదు పైసలకే మంచి కాస్ట్లీ భోజనం తింటే ఎలా ఉంటుంది.. అది కూడా ఫుల్‌స్టార్ మీల్స్. వినడానికి విచిత్రంగా ఉంది కదూ.. నిజంగానే ఓ హోటల్ ఈ బంపరాఫర్ ప్రకటించింది. సింపుల్‌గా ఒక ఐదు పైసల నాణెం ఉంటే చాలు కడుపునిండా మంచి భోజనం తినేయొచ్చు. విజయవాడ మొగల్రాజపురంలోని ఓ హోటల్ బంపరాఫర్ ప్రకటించింది. ఇంకేముంది జనాలు అక్కడికి క్యూ కట్టారు. ఈ హోటల్ రెండు నెలల క్రితం ప్రారంభమైంది.. తమ బిజినెస్ పెంచుకోవడానికి సోషల్ మీడియాలో ఇలా ఆఫర్ ప్రకటించారట. అలా ఆఫర్ ప్రకటించారో లేదో.. జనాలు క్యూ కట్టేశారు. ఐదు పైసల నాణెలు తీసుకుని భోజన ప్రియులు హోటల్ దగ్గరకు భారీగా తరలివచ్చారు. అక్కడ రోడ్డు మీదకు పెద్ద క్యూ లైన్ వచ్చేసింది.. ఇదంతా చూసి రోడ్డుపై వెళ్లే జనాలు అవాక్కయ్యారు. వారు కూడా వివరాలు తెలుసుకుని ఇళ్లకు పరిగెత్తారు. పాత వస్తువుల్ని తిరగేసి మరీ ఐదు పైసల నాణెం వేటలో మునిగిపోయారు. దొరికినవారు తీసుకుని హోటల్ దగ్గరకు చేరుకున్నారు. అందరికి ఓ అనుమానం రావొచ్చు.. ఐదు పైసలకే మంచి భోజనం పెడితే ఆ హోటల్ యజమానికి ఏం మిగులుతుందని. అక్కడ కూడా ఓ కండిషన్ ఉందట.. ఐదు పైసలు తెచ్చిన మొదటి 50 మందికే భోజనం అట.. ఆ తర్వాత వచ్చిన ఎవరికైనా ఒక స్టార్ భోజనానికి రూ.418 పెట్టి.. 50 శాతం డిస్కౌంట్ ఇవ్వడంతో 50 తర్వాత నంబర్ల వాళ్లు ఇంటికి వెళ్లిపోయారట. ఈ ఆఫర్ విషయం స్థానికులు చర్చించుకున్నారు. అంతేకాదు సోషల్ మీడియాలో ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇలాంటి తరహాలోనే తమిళనాడు మధురైలో మరో హోటల్ ఆఫర్ ప్రకటించింది. సెల్లూర్‌లో కొత్తగా బిర్యానీ సెంటర్ ప్రారంభించిన నిర్వాహకులు.. పాత ఐదు పైసల నాణెం ఇస్తే బిర్యానీ ఫ్రీ అని ప్రకటించారు. ఇంకేముంది జనాలు వెంటనే అక్కడికి క్యూ కట్టారు.. పాత ఐదు పైసల నాణెం తీసుకుని అక్కడికి వెళ్లారు. అందరూ బిర్యానీ కోసం పోటీపడటం అప్పట్లో హైలైట్ అయ్యింది. అప్పుడు కరోనా నిబంధనలు అమల్లో ఉన్నా పట్టించుకోలేదట. ఇప్పుడు విజయవాడలో కూడా సేమ్ అలాంటి ఆఫర్ ప్రకటించారు. ఐదు పైసలకే భోజనం అనడంతో జనాలు భారీగా అక్కడికి వెళ్లారు.. కానీ కండిషన్స్ అప్లై అనడంతో వెనుదిరిగారు. మొత్తం మీద ఈ ఐదు పైసలకు భోజనం ఏపీలో చర్చనీయాంశం అయ్యింది.

## బీఎల్ సంతోష్‌ను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది

### జగ్గారెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసు తెలంగాణలో పొలిటికల్ హీట్‌ను పెంచింది. లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక పాత్ర ఉన్నట్టు ఈడీ అధికారులు నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో బీఎల్ సంతోష్‌కు సిట్ నోటీసులు పంపి విచారణకు రావాలని కోరిన ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. కాగా, లిక్కర్ స్కాం, ఎమ్మెల్యేల ఎపిసోడ్ వ్యవహారంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జగ్గారెడ్డి స్పందించారు. ఈ క్రమంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవితను, బీజేపీ నేత బీఎల్ సంతోష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి. బీఎల్ సంతోష్‌ను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. టీఆర్ఎస్, బీజేపీ నేతలు డ్రామాలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద స్కాంలు చేశాయి. వారిద్దరినీ తక్షణమే అరెస్ట్ చేసి, వాస్త వాలు వెలికితీయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలోనే బీఎల్ సంతోష్‌ను తెలంగాణ ప్రభుత్వం అరెస్ట్ చేస్తే మరిన్ని విషయాలు బయటికొస్తాయని కామెంట్స్ చేశారు.

## సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### మంత్రి తలసాని శ్రీనివాస్



హైదరాబాద్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): రెండో దశ మెట్రో రైలు నిర్మాణ పనులకు ఈ నెల 9వ తేదీన సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీఆర్ఎస్ నాయకులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. మెట్రో రెండో దశలో భాగంగా మైండ స్పేస్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు రూ. 6,250 కోట్ల వ్యయంతో 31 కిలో మీటర్ల మేర మెట్రో లైన్‌ను ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఈ పనులకు మైండ స్పేస్ వద్ద సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ పోలీస్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. నగరంలోని అన్ని నియోజక వర్గాల నుండి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మైండ్ స్పేస్ జంక్షన్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు 31 కిలో మీటర్ల మేర నిర్మించనున్న రెండో దశ మెట్రో రైలు ప్రాజెక్టు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ ప్రాజెక్టు విమానయాన ప్రయాణీకులు, ఐటీ కారిడార్, ఇంకా అనేకమందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి, ప్రభాకర్ రావు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, సాయన్న, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, నియోజకవర్గ ఇంచార్జిలు ఆనంద్ గౌడ్ ప్రేం సింగ్ రాథోడ్ నంద కిషోర్ వ్యాస్, శ్యాం సుందర్ రెడ్డి, సలా ఉద్దిన్ లోది, జీవన్ సింగ్, బక్రి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ



### విద్యార్థినిలతో అసభ్యకర ప్రవర్తన

#### కీచక టీచర్‌కు దేహశుద్ధి

నిజామాబాద్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): విద్యాబుద్ధులు నేర్పాల్సిన కొందరు టీచర్లు తమ స్థానం మరిచిపోయి విద్యార్థినిలను వేధింపులకు గురిచేస్తున్నారు. పాఠాలు నేర్పించే క్రమంలో కామ కాంక్షను వారిపై ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో కటకటాల్లోకి వెళ్తున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. మాడ్రన్ ఎయిడెడ్ పాఠశాలలో రమణ అనే వ్యక్తి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే, పాఠాలు చెప్పే క్రమంలో రమణ.. విద్యార్థి నిలతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో, ఆవేదనకు గురైన విద్యార్థినిలు ఈ విషయాన్ని ఇంటి వెళ్లి తమ పేరెంట్స్‌కు చెప్పారు. ఈ క్రమంలో పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు రమణకు దేహశుద్ధి చేశారు. టీచర్ రమణకు విద్యార్థులు, టీచర్స్ చితకబాదారు. ఈ ఘటనపై విద్యార్థులు పేరెంట్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రమణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రమణకు పోలీసులు తీసుకువెళ్తున్న క్రమంలో కూడా రమణను విద్యార్థులు పేరెంట్స్ తీవ్రంగా కొట్టారు. అనంతరం, చిరిగిన చొక్కాతోనే రమణను పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

## ఘనంగా తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం




హైదరాబాద్ , డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం నందమూరి తారకరామారావు కళా మందిరంలో ఘనంగా నిర్వహించారు. 2020 సంవత్సరానికి గాను సాహిత్యరంగం నుండి ప్రముఖ సాహితీవేత్త, రచయిత డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి, 2021 సంవత్సరానికి గాను సాంస్కృతిక రంగం నుండి ప్రసిద్ధ సంగీత రికార్డుల సేకర్త, సంగీత, సాహిత్య, నృత్య కళా విమర్శకులు బొబ్బిలి జమిందారీ వంశీయులు వీఏకే రంగారావులకు విశిష్ట పురస్కారాలతో పాటు రూ. లక్ష నగదును అందజేశారు. ప్రత్యేక జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించి, ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు మాతృభాషను మరవద్దని, తెలుగు సంస్కృతి సంప్రదాయాలు తెలుగు వారికి జీవనాడులనీ, వాటి పరిరక్షణకు పాటుపడుతున్న తెలుగు విశ్వవిద్యాలయం కృషి అభినందనీయమనీ అన్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం కేవలం ఇంగ్లీషు వలనే ఆర్జించవచ్చుననే అపోహ ఉండొద్దనీ, పాశ్చాత్య శాస్త్రవేత్తలు తమ మాతృభాషలోనే పరిశోధనలు చేస్తూ ప్రపంచానికి ఉత్పత్తులను అందించారనీ తెలియజేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా వున్న ఉద్యోగాలతో పాటు అదనంగా మరో వెయ్యి ఉద్యోగాలను నియమించడానికి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారనీ తెలిపారు. త్వరలో బాచుపల్లికి తరలించే తెలుగు విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించుకుందామని సూచించారు.

సాంస్కృతిక సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి మాట్లాడుతూ.. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలవైపు ఆకర్షితులవుతున్న యువత మాతృభాషను మరువకుండా, సంస్కృతి, సంప్రదాయాలను రక్షిస్తూ తెలుగు భాషా వికాసానికి దోహదపడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తెలుగు విశ్వవిద్యాలయం కోర్సులు కేవలం స్వయం ఉపాధికే పరిమితం కాకుండా, ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించే విధంగా కోర్సులను రూపొందించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఉపాధి అవకాశాలుంటాయని అన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు మాట్లాడుతూ.. అన్య రాష్ట్రాల సరిహద్దులలో తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాలను ఏర్పాటు చేసి తెలుగు భాషా సాహిత్య సాంస్కృతిక వికాసానికి మరింత చేరువవ్వడానికి విశ్వవిద్యాలయం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు డా. నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. 2023 జనవరి రెండవ వారంలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని బాచుపల్లి ప్రాంగణానికి తరలిస్తున్నట్లు ప్రకటించారు.

విశిష్ట పురస్కార గ్రహీతలు వీఏకే రంగారావు, డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి తమ స్పందనలో విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ విశ్వవిద్యాలయ ప్రగతి నివేదికను సమర్పించారు. కార్యక్రమానికి ముందుగా నృత్యశాఖ అధ్యాపకురాలు, ప్రముఖ ఆంధ్రనాట్య కళాకారిణి డాక్టర్ సువర్చలాదేవి కుమార్తె సాత్విక ఆంధ్రనాట్య ప్రదర్శనకు పలువురు ముగ్ధులయ్యారు. జానపద కళల శాఖ విద్యార్థిని దివ్యాం గురాలైన కుమారి భాగ్య బృందం చేసిన నాట్యప్రదర్శన అందరిని విస్మయపరిచింది. జానపద పరిశోధక విద్యార్థి చుక్కా రవికుమార్ బృందం ఒగ్గుడోలు నృత్యప్రదర్శన సభికులను ఆకట్టుకుంది. విస్తరణ సేవా విభాగం ఇంఛార్జి రింగు రామ్మూర్తి కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు.

## దశలవారీగా సమస్యల పరిష్కారం

ఎల్బీనగర్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా అంజలి రెసిడెన్సీలో నెలకొన్న పలు సమస్యలను, చేయాల్సిన అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి దృష్టికి కాలనీ సంక్షేమ సభ్యులు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. మిగిలి ఉన్న భూగర్భ డ్రైయినేజీ, త్రాగునీరు, సీసీ రోడ్లు పనులను తొందర్లోనే ప్రారంభిస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీలో మిగిలివున్న వివిధ సమస్యలను దశలవారీగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్బి జలమండలి అధికారులు ఏఈ రాజు, డబ్ల్యూ. ఐ నర్సింగ్ రావు, రాజు, నాయక్ కాలనీవాసులు సత్యనారాయణ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్, నాగభూషణం, శ్రీనివాస్, శేఖర్, సుధాకర్, నాయకులు కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతితో సుందరంగా మారుతున్న నగరాలు



### ఎమ్మెల్యే కోరుకంటి

పెద్దపల్లి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమాం ద్వారా పట్టణాలు, నగరాలు అందంగా ముస్తాబవుతున్నాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రామగుండం ఒకటవ డివిజన్‌లో రూ. 50 లక్షల పట్టణ ప్రగతి నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తుందని పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో పట్టణాలను ఎవరూ పట్టించుకోక పోవడం వల్ల మురికి కూపాలుగా మారేవని ఆరోపించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అటు పల్లెలు, ఇట్టు పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు , మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, సర్పంచ్ ధర్మాజీ కృష్ణ, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్రలో పాల్గొన్న బోదాసు మాధవి



ఉప్పల్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర 5వ విడతలో భాగంగా హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గం మల్లపూర్ డివిజన్ కు చెందిన మేడ్చల్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బోదాసు మాధవి బండి సంజయ్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శుక్రవారం నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో ప్రజాసంగ్రామ యాత్ర ముగిసింది. అనంతరం నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం నందన్ తండా లోకి చేరుకుందని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమాన ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికి బండి సంజయ్‌కి ఛత్రపతి శివాజీ ఖడ్గాన్ని బహుకరించారు. నందన్ తండావద్ద బండి సంజయ్ నిర్మల్ జిల్లా బీజేపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి అని తెలిపారు. బండి సంజయ్ వెంట మేడ్చల్ జిల్లా బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బోదాసు మాధవి, చిన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్

### రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకుందాం

జమ్మల మడుగు, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): రాష్ట్రానికి పట్టిన వైసిపి కర్మను వదిలించుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని టిడిపి జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మైలవరం మండలం నార్జమ్‌పల్లె గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సర్వమతం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. ఈ మూడున్నర సంవత్సర కాలంలో ఒక కోటి 50 లక్షల మంది నిరుద్యోగులతో దేశంలోనే మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను అలాగే ఉంచి పిల్లలకు క్వాలిటీ విద్య కావాలం ఎక్కడి నుంచి వస్తుందన్నారు. సంక్షేమ పథకాలు ఇచ్చి నిరుద్యోగుల గురించి విద్యార్థుల భవిష్యత్తు గురించి మాట్లాడకుండా జగనన్న వట్టి సంక్షేమ పథకాలతో క్లశారన్నాడు. రేపటి పిల్లల భవిష్యత్తును, నిరుద్యోగుల భద్రతను అర్థం చేసుకొని 2024 ఎన్నికలలో ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదిలించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంబా పురం రమణారెడ్డి, కొండయ్య యాదవ్, రాయల్ కిరణ్, పాపిరెడ్డి, పొన్నతోట శ్రీనివాసులు, పోన్న తోట మల్లికార్జున పాల్గొన్నారు.

## కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలి




పులివెందుల, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలంటూ కన్యతీర్థం నుండి కడప వరకు జనవరి 9నుండి 13 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్ట బోతున్న పాదయాత్ర గోడ పత్రికను శుక్రవారం వేం పల్లెలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, టిడిపి నాయకులు అవిష్క రించారు. ఈ పాదయాత్రకు కాంగ్రెస్, టీడీపీ పార్టీలు పూర్తి సంఘీభావం తెలియజేశాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాల పారిశ్రామిక ప్రగతికి కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్లును నిర్మాణం చేపట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్టీల్ ప్లాంట్ కావాల్సిన భూమి, నీరు విద్యుత్, రవాణా సౌకర్యం పుష్కలంగా ఉన్నాయి అన్నారు. ముడి సరుకు సంబంధించి కడప జిల్లాలో కావాల్సిన సున్నపు రాయి, డోలమైట్ ఉన్నాయి అన్నారు. మెగ్నీటెట్‌కు సంబం ధించి కడప, ప్రకాశం, అనంతపురం, బళ్లారి జిల్లాలో ఉంది. కాబట్టి స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి కావాల్సిన అన్ని హంగులు కడపలో ఉన్నాయి వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటేడ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటేడ స్టీల్ ప్లాంట్ నిర్మించాలని ఆ రోజు చట్టంలో పెట్టడం జరిగింది. వచ్చే ఎన్నికలలోపు పూర్తి చేసి ప్రారభించక పోతే ముఖ్యమంత్రి వేసిన పునాది రాయే వైకాపా పార్టీకి జిల్లాలో సమాధి రాయి అవుతుందని తులసిరెడ్డి హెచ్చరించారు.

## ప్రకాశం జిల్లాలో ఘోరం

### నిద్రిస్తున్న పసికందును బలిగొన్న వానరం

ప్రకాశం, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): జిల్లాలో శుక్రవారం ఘోరం జరిగింది. పసి బిడ్డను ఓ కోతి బలి తీసుకుంది. ఆరుబయట నిద్రపోతున్న ఓ చిన్నారిని ఈడ్చుకెళ్లి కింద పడేసింది వానరం. ఈ క్రమంలో తలకు తీవ్ర గాయం కావడంతో ఆ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. పెదచర్లోపల్లి మండలం మురుగుమ్మిలో ఈ ఘటన జరిగింది. రవీంద్ర – సుమతీ దంపతులు స్థానికంగా పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ జంటకు ఇద్దరు కూతుళ్లు. రెండు నెలల కిం దటే బిడ్డకు జన్మనిచ్చింది సుమతీ. ఈ క్రమంలో ఎప్పటిలాగే.. పసికందును ఆరు బయట మంచం మీద పడుకోబెట్టి ఇంటి పనులు చేసుకుంటోంది. ఆ సమయంలో అక్క డికి వచ్చిన ఓ కోతి.. పసికందును మంచం మీద నుంచి ఈడ్చుకెళ్లింది. గట్టిగా కిందపడే యడం.. అదే సమయంలో అక్కడే ఉన్న వ్యవ సాయ సామాగ్రి ఆ పసికందుపై పడడంతో అక్కడికక్కడే కన్నుమూసింది. అలికిడికి అక్క డికి వచ్చిన తల్లి.. రక్తపు మడుగులో ఉన్న బిడ్డను చూసి కన్నీరుమున్నీరు అయ్యింది. పసికందు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## విశాఖలో భూ దోపిడీపై వైసీపీ, టీడీపీ చర్చకు రావాలి

### జీవీఎల్ సవాల్



విశాఖపట్నం, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): వైకాపా, భాజపా మధ్య రాజ్యాంగబద్ధ సంబంధాలే ఉన్నాయని.. అంతకుమించి ఏమీ లేదని ఎంపీ జీవీఎల్ నరసింహారావు స్పష్టం చేశారు. వైకాపాకు భవిష్యత్తులో ప్రత్యామ్నాయం అవ్వాలన్నదే తమ ఆలోచన అని తెలిపారు. విశాఖలోని భాజపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ రాష్ట్రానికి ప్రధాన ప్రత్యామ్నాయంగా భాజపా, జనసేనలే నిలబడతాయని చెప్పారు. పోలవరం మాదంటే మాది అని రెండు ప్రధాన పార్టీలు ప్రగల్భాలు పలకుతున్నాయని, పోలవరం ప్రాజెక్టు ఆలస్యం కావడానికి వైకాపా ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. విశాఖలో భారీగా భూములు దోచేస్తున్నారని జీవీఎల్ ఆరోపించారు. దీనిపై వైకాపా, తెదేపా నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు దశాబ్దాలుగా కుంటుపడ్డాయని.. రిజర్వాయర్లకు కనీస మరమ్మతులు జరగలేదన్నారు. వచ్చే ఏప్రిల్ నాటికి విశాఖకు 5జీ సేవలు వస్తాయని వెల్లడించారు. విశాఖ నుంచి 3 వందే భారత్ రైళ్లు నడుపుతామని తెలిపారు. విశాఖ నుంచి తిరుపతి, హైదరాబాద్, బెంగళూరుకు ఈ రైళ్లు నడుస్తాయన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన సభ నిర్వహణ ఖర్చులో సింహభాగం కేంద్ర ప్రభుత్వ సంస్థే ఖర్చు పెట్టిందని తెలిపారు. దీనికి కూడా ఎవరైనా స్టిక్కర్ వేసుకుంటే అది కచ్చితంగా దుస్సాహసమే అవుతుందని జీవీఎల్ పేర్కొన్నారు.

## పెరవలిలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం




సింగనమల, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): సింగనమల మండలం పెరవల్లి గ్రామం లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంల ఎమ్మెల్యే పద్మావతి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాలను ఎమ్మెల్యే వివరించారు. గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సీఎం జగనన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచిమాట



గర్వపడాల్సింది ధనవంతులుగా
మారినప్పుడు కాదు..
ఆ ధనంతో పేదలకు సహాయం చేసినప్పుడు.
– జవహార్ లాల్ నెహ్రూ






సరసి
సౌజన్యంతో..

# వేడెక్కుతున్న అమరావతి రాజకీయం

వచ్చే శాసనసభ సమావేశాల్లో మూడు రాజ ధానుల బిల్లు ప్రవేశపెడతామంటూ ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి అమర్ నాథ్ రెడ్డి రెండు రోజుల క్రితం ప్రకటించడం అమరావతి సమస్య మరోసారి చర్చనీయాంశం అయింది. నిజానికి రాష్ట్ర రాజధానిగా అమరావతి కొనసాగాలా, వద్దా, మూడు రాజధానుల వ్యవహారం న్యాయబద్ధమా, కాదా అన్న అంశంపై సుప్రీం కోర్టు జనవరి ఆఖరు వారంతో ఏ విషయమూ తేల్చనున్న నేపథ్యంలో అమర్నాథ్ ప్రకటన ప్రాధాన్యం సంతరించు కుంది. అంతేకాదు, డిసెంబర్ 17, 18 తేదీలలో ఢిల్లీలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని అమరావతి రైతులు తలపెట్టడం అసలే వేడెక్కిన అమరావతి రాజకీయా లకు అగ్నికి ఆజ్యం పోసినట్టుగా తయారయింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది నిజంగా గడ్డ సమస్యే. వెనక్కు వెళ్ల డమూ కష్టమే. ముందుకు వెళ్లడమూ కష్టమే. అమరావతి రైతుల నిరసన కార్యక్రమాలు అనేక నెలలుగా సాగుతున్న ప్పుడు, ఈ సమస్యను మొదట్లోనే పరిష్కరించడానికి కృషి చేయాల్సి వచ్చింది. ప్రభుత్వ కొలువులో డజన్లకొద్దీ సలహా దార్లు ఉన్నా, న్యాయవాదులకు, న్యాయ నిపుణులకు లోటు లేకపోయినా రాష్ట్రంలో దాదాపు ప్రతి సమస్యా, ముఖ్యంగా అమరావతి సమస్య అపరిష్కృతంగా ఉండి పోవడం నిజంగా ఆశ్చర్యం కలిగిస్తోంది.

ప్రభుత్వ కొలువులో లేని న్యాయ నిపుణులు, రాజ కీయ, మీడియా విశ్లేషకులు మాత్రం ప్రభుత్వానికి కొన్ని విలువైన సూచనలు చేస్తున్నారు. సలహాలు ఇస్తున్నారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధతే లేదని గుర్తు చేస్తు న్నారు. న్యాయపరంగా, చట్టపరంగా, సాంకేతికంగా ఆం ధ్రప్రదేశ్ ఇంకా హైదరాబాదే రాజధానిగా కొనసాగు తోందని, 2024 వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక, అమరా వతిని రాజధానిగా పరిగణించే విషయంలో కొన్ని చట్ట బద్ధమైన అంశాలు కూడా ప్రధాన అడ్డంకులు కాబోతున్నా యని కూడా వారు స్పష్టం చేస్తున్నారు. వారు అటు ప్రభుత్వ దృష్టికి, ఇటు ప్రజల దృష్టికి తీసుకు వస్తున్న ప్రధానాంశాలు ఏమిటంటే, ఆంధ్రప్రదేశ్ కేపిటల్ రీజి యన్ డెవలప్మెంట్ అథారిటీ (సి.ఆర్.డి.ఏ) పరిధిలో భూముల సేకరణే పూర్తి కాలేదు. అంటే, ఆంధ్రప్రదేశ్ రాజ ధాని అమరావతి ప్రాంత పరిధిలో రాజధానిని నిర్మించ డానికి అవసరమైన భూముల సేకరణ పూర్తి కాలేదు. ఇంకా 40 శాతం భూముల సేకరణ మిగిలే ఉందనేది వారు స్పష్టం చేస్తున్న అంశం.

రాజధాని నిర్మాణానికి రైతులు అమరావతి ప్రాంతం లో ప్రభుత్వానికి స్వాధీనం చేసిన భూములకు పరిహా రంగా ప్రభుత్వం ప్లాట్లు ఇవ్వడం కూడా పూర్తి కాలేదు. రైతులకు ప్రత్యామ్నాయ, పరిహార ప్లాట్లు ఇచ్చి వాటిని రిజస్టర్ చేసే వరకూ రాజధాని నిర్మాణానికి మార్గం సుగమం కాదు. అంటే, రైతులకు పరిహారంగా స్థలాలు ఇచ్చి వాటి రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాతే భూ సేకరణ వ్యవహారం పూర్తయినట్టు భావించాల్సి ఉంటుంది. నిజా నికి రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లను మూడేళ్లలోగా అప్పగిస్తామని వెనుకటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీ ఇంతవరకూ నెరవేర లేదు. విచిత్రమేమిటంటే, రైతుల్లో కూడా చాలామంది తమకు ప్రభుత్వం ఇచ్చిన భూములను ఇంతవరకూ రిజిస్టర్ చేయించుకోలేదు. పైగా, కొందరు రైతులు ఈ భూముల్లో వ్యవసాయాన్ని కొనసాగించుకుంటున్నారు కూడా. అంటే, అటు ప్రభు త్వం, ఇటు రైతులు సి.ఆర్.డి.ఏకు కట్టుబడి ఉండక పోగా, తెలిసో తెలియకో ఆ చట్టాన్ని ఉల్లంఘించడం జరుగు తోంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకునే గత ప్రభుత్వం కూడా చట్టబద్ధంగా అమరావతినే రాజధానిగా ప్రకటించ లేక పోయిందనే అభిప్రాయం కూడా వినవస్తోంది. సుప్రీంకోర్టు తుది నిర్ణయం ప్రకటించే ముందు ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.

ఒక రాజధానిగా అమరావతికి ఇంకా హద్దులు నిర్ణ యించలేదు, విస్తీర్ణమూ నిర్ధారించలేదు. అమరావతే తమ రాజధాని అనీ, అందువల్ల ఉమ్మడి రాజధానిగా హైదరా బాద్ నగరంపై తమకున్న హద్దులు వదులుకుంటున్నా మని గత ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయలేదు. అంతేకాదు, ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియజేయాల్సి ఉంది. ఆ పని కూడా జరగలేదు. హైదరా బాద్ నగరాన్ని తమ రాజధాని కాదని ప్రకటించకుండానే అమరావతిని రాజధానిగా ప్రకటిస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి రెండు రాజధానులు ఏర్పాటు చేసినట్టు అవుతుంది. ఇది ఇలా ఉండగా, రాష్ట్ర రాజధానిపై నిర్ణయాధికారం కేంద్రానిదేనంటూ ఇటీవల న్యాయ నిపుణుడు సోలీ సొరాబ్జీ సుప్రీంకోర్టులో వాదించటం కూడా గమనించా ల్సిన విషయమే.

మరో విచిత్రమైన విషయమేమిటంటే, రాజధానిగా అమరావతికి చట్టబద్ధతే లేని పరిస్థితిలో ప్రస్తుత ప్రభుత్వం మూడు రాజధానులని ప్రకటించడం హాస్యాస్పదమే అవుతుంది. ఇక రాష్ట్రానికి మూడు రాజ ధానులు ఉండాలా, ఒకే రాజధానిగా ఉండాలా అన్న పాలనాపరమైన నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుం దని, ఈ విషయంలో న్యాయ స్థానాలు జోక్యం చేసుకోకూడదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే, రాష్ట్ర రాజధానిగా హైదరాబాద్ నగరం మరో ఏడాదిన్నర పాటు కొనసాగాలా, వద్దా, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత ఉందా అని సుప్రీం కోర్టు తేల్చి చెప్పిన తర్వాతే ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయానికి సరైన న్యాయం జరుగుతుంది.

ఓపెన్ పేజీ కొరకు వ్యాసాలు, సాహిత్యం, కవితలు, లేఖలు పంపవలసిన ఇ-మెయిల్
editor@teluguprabha.net

# హద్దులు మీరుతున్న భావ ప్రకటన స్వేచ్ఛ

ఇటీవలి కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా ద్వేషపూరిత ప్రసంగాలు, ప్రకటనలు, వ్యాఖ్యలు, విమర్శలు పెరిగి పోవడం ఎంతగానో ఆందోళన కలిగిస్తోంది. అధికారంలో ఉన్నవారు, అధికారానికి దగ్గరగా ఉన్నవారు, అధికారం కోసం ఆరాటపడుతున్నవాళ్లు ఇటువంటి ద్వేషపూరిత ప్రకటనలకు పాల్పడుతూ అల్లకల్లోలం సృష్టిస్తున్నారు. దేశం పట్ల, ప్రజల పట్ల, ప్రభుత్వాల పట్ల బాధ్యత కలిగి ఉండాల్సిన వారే ఇటువంటి ధోరణికి తెగబడుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. పార్టీల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య, వర్గాల మధ్య అడ్డూ ఆపూ లేకుండా సాగి పోతున్న ఈ ధోరణి ప్రజాస్వామ్యవాదుల మనసుల్లో అల జడి రేకెత్తిస్తున్న మాట నిజం, వాస్తవానికి, ఇటువంటి ద్వేషపూరిత ప్రసంగాలు నేర శిక్షాస్మృతి కిందకే వస్తాయి. ఎవరికైనా కేసు నమోదు చేసి, కోర్టులో విచారణ జరిగితే ఈ నేరాలకు కఠిన శిక్షలే విధించడం జరుగుతుంది. అయితే, 'న్యాయం', 'చట్టం' వీటిపైన తగిన చర్యలు తీసు కోలేకపోతోంది. చట్టాల్ని, న్యాయస్థానాల్ని ఉద్దేశపూర్వకం గా, వాంఛితంగా ధిక్కరించడం రానురానూ సర్వసాధా రణమైపోతోంది. విచిత్రమేమిటంటే, ఊచకోతలకు, నరమే ధానికి కూడా దారితీయగల ద్వేషపూరిత ప్రసంగాలు, వ్యాఖ్యలను వదిలిపెట్టి, సాధారణ ప్రజానీకం సరదా కోసమో, హాస్యం కోసమో చేసే వ్యాఖ్యల మీద అధికారులు తమ ప్రతాపం చూపించడం కూడా జరుగుతోంది.

ఏతావతా, దేశం రాజకీయంగా, సాంస్కృతికంగా అతి దారుణంగా పతనమవుతోందనిపిస్తోంది. సుమారు పదేళ్ల నుంచి అతి ప్రముఖ వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ద్వేషపూరిత ప్రసంగాలకు పాల్ప డడమన్నది సుమారు 490 శాతం పెరిగిపోయిందని అంచనా. అంతేకాదు, ఈ పదేళ్ల కాలంలో 45 మంది ప్రముఖ రాజకీయ నాయకులకు సంబంధించి, 124 కేసులు నమోదయ్యాయి. అటు అధిక సంఖ్యాకుల్లోనూ, ఇటు అల్పసంఖ్యాకుల్లోనూ మతోన్మాతం, మత ద్వేషం అనేవి కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఆరోగ్యకరమైన చర్చలకు, వాదోపవాదాలకు ఈ ధోరణులు మాయని మచ్చ తెచ్చిపెడుతున్నాయి. సంస్థల కార్యకలాపాలను, సంస్థలను నిర్వహిస్తున్నవారి కార్యకలాపాలను ప్రజలు, ప్రముఖులు విమర్శించడానికి స్వేచ్ఛ ఉండాలనడంలో సందేహం లేదు. ప్రజల విమర్శలను అడ్డుకోవడానికి ప్రభుత్వాలు కానీ, చట్టసభలు కానీ, న్యాయస్థానాలు కానీ ఎటువంటి ప్రయత్నాలూ చేయకూడదని ప్రజాస్వామ్య వాదులంతా అంగీకరిస్తున్నారు. ప్రజాస్వామ్యం సక్ర మంగా పని చేయాలంటే భావ ప్రకటన స్వేచ్ఛ, స్వేచ్ఛగా విమర్శించే హక్కు వగైరాలన్నీ మౌలికంగా అవసరం. ఈ స్వేచ్ఛకు రాజ్యాంగబద్ధత ఉంది. ప్రభుత్వం ఈ స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తోంది. 'ప్రజల భావ వ్యక్తీకరణకు భంగం కలి గించే, ఈ స్వేచ్ఛకు హద్దులు విధించే ఎటువంటి చర్యనూ న్యాయస్థానాలు సహించకూడదు. ఒక స్వేచ్ఛ కోసం మరో స్వేచ్ఛను బలిచేయటం సమంజసం కాదు' అని సుప్రీం కోర్టు చాలా ఏళ్ల కిందటే ఒక కేసులో తీర్పునిచ్చింది.

ప్రజలదే పూర్తి బాధ్యత అయితే, ఇక్కడ సమస్య భావ ప్రకటన స్వేచ్ఛకు సంబంధించింది కాదు. మంత్రులు, చట్ట సభల సభ్యులు, ప్రజాప్రతినిధులు, బహిరంగంగా విద్వేష పూరిత, ద్వేషపూరిత, నిందాపూర్వక ప్రసంగాలు, వ్యా ఖ్యలు చేయడం సమాజాన్ని ముక్కలు చెక్కలు చేయడమే కాకుండా, వ్యక్తిగతంగా తీవ్ర మనస్తాపాన్ని కూడా కలుగ జేస్తోంది. దీనికి పరిష్కారం ఏమిటి? ప్రజల హక్కుల విషయంలో ప్రభుత్వాలు కల్పించుకోవడం లేదు కానీ, ప్రభుత్వంతో, చట్ట సభలతో సంబంధం ఉన్నవారు, వాటికి దగ్గరగా ఉన్నవారితోనే పేచీ అంతా వస్తోంది. నిజానికి, వీరు తప్పనిసరిగా రాజ్యాంగబద్ధంగా మాట్లాడాల్సి ఉంటుంది. కేవలం బాధితులు మాత్రమే ఈ ధోరణుల మీద పోరాడాలా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కోర్టులు తమకు తాముగా ఇటువంటి విషయాల్లో జోక్యం చేసుకోవ డానికి వీలుండదు. రాజ్యాంగంలోని 19(1) ప్రకారం ప్రతి వారికీ భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుంది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప జోక్యం చేసుకోవడానికి అవకాశం ఉండదు. ఇటువంటి వాటిని నిరోధిస్తూ రాష్ట్రాలు చట్టాలు చేస్తే తప్ప నిరోధించడం సాధ్యం కాదు.

కొన్ని ప్రత్యేక కేసుల్లో వీటిని నిరోధించడం అనివార్య మవుతుంది. ఏదైనా వ్యాఖ్య లేదా ప్రకటన వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు సృష్టించేదిగా ఉన్నప్పుడు దానిని నేర పూరిత చర్యగా పరిగణించి, శిక్షలు విధించవచ్చని సుప్రీం కోర్టు ఒకప్పుడు రూలింగ్ ఇచ్చింది. ఏవైనా వ్యాఖ్యలు మత పరంగా విద్వేషాలు, వైషమ్యాలు సృష్టించిన పక్షంలో వాటిపై కఠిన చర్యలు తీసుకోవచ్చని అత్యున్నత న్యాయ స్థానం ఒక కేసులో చెప్పింది. సంబంధిత అధికారులు నిషే ధాజ్ఞలు విధించవచ్చని కూడా చెప్పింది. విద్వేషపూరిత వ్యాఖ్యలు, విద్వేషపూరిత నేరాల విషయంలో ఇటీవల కూడా సుప్రీం కోర్టు వివిధ రకాల ఆదేశాలు జారీ చేసింది. అసహనానికి సంబంధించిన, మతపరమైన ఆధిపత్యానికి సంబంధించిన, దురభిప్రాయాలకు సంబంధించిన నేరాల్లో సహనంతో వ్యవహరించకూడదని, ఇటువంటివి ఒక రకంగా ఉగ్రవాద ధోరణులేనని సుప్రీం కోర్టు వ్యాఖ్యా నించింది. న్యాయేతర శక్తులు, ప్రభుత్వేతర శక్తులు న్యాయ, ప్రభుత్వ అధికారాలను తమ గుప్పిట్లోకి తీసుకోవ డాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని కూడా అది పేర్కొంది. మొత్తానికి, విద్వేషపూరిత ప్రసం గాలు, వ్యాఖ్యలకు అడ్డుకట్ట వేయడానికి అటు పోలీసు లకు, ఇటు న్యాయస్థానాలకు అధికారముందనే సంగతి సుప్రీం కోర్టు ఆదేశాలతో తేలిపోయింది. అయితే, అధి కారం, రాజకీయాల కారణంగా న్యాయస్థానాల ఆదేశాలు కార్యరూపం దాల్చడం లేదు.

పోలీసులు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వ్యవహరించ గలిగితే తప్ప న్యాయస్థానాల ఆదేశాలు కార్యరూపం దాల్చ లేవు. నిజానికి పోలీసులు స్వతంత్రంగా వ్యవహరించడా నికి అవకాశమివ్వాలని కూడా సుప్రీం కోర్టు అనేక సంద ర్భాలలో స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వాలు, కార్య నిర్వాహక వ్యవస్థలు అందుకు అవకాశం ఇవ్వడం లేదు. ఇంగ్లండ ఆస్ట్రేలియా వంటి దేశాలు బహిరంగ వ్యాఖ్యలు, ప్రసంగాలకు కొన్ని నైతిక హద్దులు, పరిమితులు, నిబంధ నావళిని నిర్దేశించాయి. ఇక ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు తమకు తాముగా కొంత క్రమశిక్షణను నిర్దేశించు కోవడం కూడా జరుగుతోంది. అయితే, ఇటువంటివి భారతదేశంలో అమలు జరగడం లేదు. ఎన్నికలను దృష్టి లో పెట్టుకుని, ఓటర్ల నుంచి అత్యధికంగా ప్రయోజనాలు రాబట్టడానికి నాయకులు, అత్యున్నత స్థానాల్లో ఉన్నవారు విద్వేషపూరిత వ్యాఖ్యలపై ఎక్కువగా ఆధారపడడం జరుగుతోంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిషేధ, శిక్షా త్మక అంశాలకు, నిబంధనలకు విరుద్ధంగా మత సంబం ధమైన అంశాలతో, అజెండాలతో బహిరంగంగానే ప్రసం గాలు సాగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు.

ఇటువంటి ధోరణులను అడ్డుకోవడానికి ఒక సంస్థా గతమైన యంత్రాంగం చాలా అవసరం. నిజానికి మానవ హక్కుల కమిషన్ వంటి సంస్థలు ఇటువంటి విషయాల్లో ప్రధాన పాత్ర పోషించాల్సి ఉంది. ప్రతి విద్వేషపూరిత ప్రసంగమూ మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుంది. ఇటువంటి మానవ హక్కుల సంస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించడం వల్ల ఉపయోగం ఉంటుంది. రాజకీయ నియామకాల విధానం, ఇందుకు సంబంధించిన ప్రక్రియ అనేక సంస్థల పనితీరును బలహీనపరిచినట్టే మానవ హక్కుల సంస్థను కూడా బలహీనపరుస్తోంది. విద్వేష పూరిత ప్రసంగాలను వెనువెంటనే ఎదుర్కోవడంలో మానవ హక్కుల సంస్థలు విఫలమైనప్పుడు న్యా యస్థానాలు కల్పించుకోవచ్చు. కానీ, అవి కల్పించుకోవు. మానవ హక్కుల సంస్థలను పనిచేయించడానికి న్యాయ స్థానాలు ముందుకు రానప్పుడు, ప్రజలే కల్పించుకోవాల్సి ఉంటుంది. సోషల్ యాక్షన్ లిటిగేషన్ (ఎస్.ఏ.ఎల్) ద్వారా ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. ప్రజా ప్రతినిధులే ద్వేషపూరిత ప్రసంగాలు చేయడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం నిజంగా దిగ్భ్రాంతికర విషయం. ఎంతో పరిపక్వంగా, సమతూకంగా వ్యవహరించాల్సిన తమ నాయకులు కొట్టు, నరుకు, చంపు అన్నతీరులో వ్యవహరించడం ప్రజలకు కొరుకుడు పడని సమస్య. ఏది ఏమైనా, ప్రజల వల్లే, అప్రమత్తంగా ఉన్న పౌరుల వల్లే ఇటువంటి ధోరణులకు తెరపడుతుంది.



ఇటువంటి ధోరణులను అడ్డుకోవడానికి ఒక సంస్థా గతమైన యంత్రాంగం చాలా అవసరం. నిజానికి మానవ హక్కుల కమిషన్ వంటి సంస్థలు ఇటువంటి విషయాల్లో ప్రధాన పాత్ర పోషించాల్సి ఉంది. ప్రతి విద్వేషపూరిత ప్రసంగమూ మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుంది. ఇటువంటి మానవ హక్కుల సంస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించడం వల్ల ఉపయోగం ఉంటుంది. రాజకీయ నియామకాల విధానం, ఇందుకు సంబంధించిన ప్రక్రియ అనేక సంస్థల పనితీరును బలహీనపరిచినట్టే మానవ హక్కుల సంస్థను కూడా బలహీనపరుస్తోంది. విద్వేష పూరిత ప్రసంగాలను వెనువెంటనే ఎదుర్కోవడంలో మానవ హక్కుల సంస్థలు విఫలమైనప్పుడు న్యా యస్థానాలు కల్పించుకోవచ్చు. కానీ, అవి కల్పించుకోవు. మానవ హక్కుల సంస్థలను పనిచేయించడానికి న్యాయ స్థానాలు ముందుకు రానప్పుడు, ప్రజలే కల్పించుకోవాల్సి ఉంటుంది. సోషల్ యాక్షన్ లిటిగేషన్ (ఎస్.ఏ.ఎల్) ద్వారా ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు.

ఓపెన్ పేజీ కొరకు వ్యాసాలు, సాహిత్యం, కవితలు, లేఖలు పంపవలసిన ఇ-మెయిల్
editor@ teluguprabha.net

# శ్రీ పండిత నరేంద్రజీ

తెలుగు వెలుగు

శ్రీ పండిత నరేంద్రజీ హైదరాబాద్ ఉక్కు మనిషిగా కీర్తిగడించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా ఆయన ఎన్నో ఉద్యమాలు నడిపారు. 1940వ దశకం లోనే 'వైదిక దర్శనం' అనే పత్రికను నిర్వహించారు. ఈ పత్రిక ద్వారా నిజాం ప్రభువుల దమననీతిని, పక్షపాత వైఖరిని ఎండ గట్టారు. నిజాం ప్రభుత్వ అత్యాచారాలను ఎదిరించిన ధీశాలి. నరేంద్రజీ పలు మార్లు జైలు శిక్ష అనుభవించారు. రాజద్రోహ నేరం సయితం అనుభవించారు. ఎంత కఠిన శిక్షలనైనా తట్టు కుని, ఎదిరించిన 'ఉక్కు మనిషి'గా నరేంద్రజీ కీర్తి గడించారు.

నరేంద్రజీ పూర్వీకులు ఉత్తర ప్రదేశ్‌కు చెందినవారు. వీరి తండ్రి రాయ్ కేశవ ప్రసాద్ సక్సేనా. ఉర్దూ, పారశీక భాషలలో గొప్ప పండితులు. వీరు నిజాం ప్రభువులకు సన్నిహితంగా ఉం డేవారు. నిజాం రాజుల ద్వారా శ్రీ రాయ్ కేశవ ప్రసాద్ సక్సే నా మున్సబారీని పొందారు. ఆ మాదిరిగా వీరు హైదరాబాద్లో స్థిరపడ్డారు. నరేంద్రజీ పూర్తి పేరు నరేంద్ర ప్రసాద్ సక్సేనా. 1907 ఏప్రిల్ 10, శ్రీరామ నవమి నాడు హైదరాబాద్లో జన్మిం చారు. నరేంద్రజీ ప్రాథమిక చదువులు స్థానిక హైదరాబాద్ పాఠశాలలోనే జరిగింది. ఈయన చిన్నతంలోనే ఆర్యసమాజ్ సిద్ధాంతాలపట్ల ఆకర్షితులయ్యారు. 1930 ప్రాంతంలో లాహెర్లోని దయానంద ఉపదేశిక విద్యాలయంలో వైదిక సిద్ధాంతాలను, హిందీ, సంస్కృత భాషలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారాయన. ఆదరిమిలా, హైదరాబాద్కు తిరిగి వచ్చి ఆర్య సమాజ్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఆర్య సమాజపు మంత్రిగా, అంతర్జాతీయ ఆర్యన్ లీగ్‌కు ఉపా ధ్యక్షునిగా (1944) నరేంద్రజీ చాలాకాలం వ్యవ హరించారు. నేడు హైదరాబాద్ ఆర్య సమాజ్ కార్యక్రమాలు వైభవోపేతం గా జరుగుతున్నాయంటే అందుకు పండిట్ నరేంద్రజీ చేసిన విశేష కృషే ప్రధానమని– ఆర్య సమాజం నిర్వాహకులు అభిప్రాయపడతారు.

అంతేకాదు, 1938 ప్రాంతంలో నిజాం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆర్య సమాజం వారు నిర్వహించిన సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు గాను శ్రీ నరేంద్రజీకి నిజాం ప్రభువులు మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు. అండమాన్ నికోబార్ దీవుల్లోని సెల్యులార్ జైలును పోలివున్న కన్ననూర్ జైల్లో నిర్బంధించారు. మహబూబ్ నగర్ – శ్రీశైలం వెళ్ళేదారిలో ఈ జైలువుంది. బహు అనారోగ్య విషమ వాతావరణ పరిస్థితులు ఈ జైలు ప్రాంగణంలో వుండేవని స్థానిక చరిత్రకారుల రాతల వల్ల తెలుస్తోంది. ఇలాంటి జైల్లో మూడు సంవత్సరాలపాటు జైలు శిక్ష అనుభవించారు. జైలు నుండి విడుదల య్యాక 'వైదికాదర్శనం' పత్రిక సంపాదకత్వ బాధ్యత చేపట్టారు. 1952లో జరిగిన శాసన సభ ఎన్నికలలో హైదరాబాద్ నగర నియోజక వర్గం నుంచి ఆయన ఎన్నికయ్యారు ఆ దరిమిలా పండిట్ నరేంద్రజీ హిందీ ప్రచారసభ అధ్యక్షులుగా, ఎఐసీసీ సభ్యునిగా విశేష సేవలందిం చారు. పండిట్ నరేంద్రజీ గొప్ప వక్త. ఆయన ఉపన్యాసాలు మంత్రముగ్ధుల్ని చేసేవి. ఆర్యసమాజ సేవలకు, హిందీ ప్రచార ఉద్యమానికి హైదరాబాద్ నగరంలో అనేక కళా, సాంస్కృతిక, విద్యా సంస్థల అభివృద్ధికి తమ జీవితాన్ని అంకితం చేసిన పండిట్ నరేంద్రజీ 1976 సెప్టెంబర్ 24 న తుదిశ్వాస విడిచారు. తొలినాళ్ళ నుండీ బ్రహ్మచారిగానే వున్న పండిజీ, రాజకీయ ప్రస్థానం నుండి వైదొలగి 1975 ప్రాంతంలో సన్యాసం స్వీకరించి స్వామి సోమానంద్ గా పేరు మార్చుకున్నారు.

# మంచి స్నేహితులు

చిట్టి కథ

పొట్ట ముత్తయ్య, పొడువు కనకయ్య మంచి స్నేహితులు. చిన్న చిన్న పనుల వలన కుటుంబ పోషణ కష్టం అవుతుంది. కావున ఏదైనా స్థిరమైన ఆదాయం వచ్చేటట్టు మార్గము చూపమని ఊరి పెద్ద ఈశ్వరయ్య దగ్గరకు వెళ్ళారు ఇద్దరు. మీరు ఇద్దరు మంచి స్నేహితులు కదా! ఏదైనా వ్యాపారం చేసుకోండీ. కావాలంటే పెట్టుబడికి డబ్బు అప్పుగా ఇస్తాను అన్నాడు ఈశ్వరయ్య.

సరే అంటూ ఈశ్వరయ్య దగ్గర అప్పు చేసి కిరాణ దుకాణం పెట్టారు. గల్లాపెట్ట దగ్గర ముత్తయ్య కూర్చుంటే, కొనడానికి వచ్చేవారికి సరుకులు ఇచ్చే బాధ్యత కనకయ్యదిగా ఒప్పుకున్నారు. కొన్ని రోజుల లోనే ఈశ్వరయ్య అప్పు తీర్చేశారు. తక్కువ సమయం లో వారి వ్యాపారం బాగా అభివృద్ధి చెందడంతో ఎదు రుగా ఉన్న దుకాణదారుడు చంద్రయ్యకు అసూయ కలిగింది. ఎలాగైనా స్నేహితుల మధ్య గొడవ పెట్టి వ్యాపారాన్ని దెబ్బ తీయాలనుకున్నాడు.

ఒక రోజు ముత్తయ్య దుకాణంలో లేని సమ యం చూసి కనకయ్యతో నువ్వు రోజంతా నిలబడి పొట్లాలు కట్టివ్వాలి, ముత్తయ్య మాత్రం చక్కగా కూర్చొని డబ్బులు వసూలు చేస్తాడు అంటూ కల్పించి చెప్పాడు చంద్రయ్య. మరునాటి నుండి కనకయ్య, ముత్తయ్యతో పోట్లాడి గల్లాపెట్ట వద్ద కూర్చున్నాడు. పాపం ముత్తయ్యకు అల్మారాలో (సెల్ఫ్) సరుకు అందక కింద పడుతున్నాయి, డబ్బులు తీసుకొని చిల్లర ఇవ్వడానికి గాబరా పడి లెక్కలో తప్పులు జరిగాయి. దీంతో వారి దుకాణానికి వచ్చేవారి సంఖ్య తగ్గిపోయింది. కొన్ని రోజులకు దుకాణం మూతపడే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న ఈశ్వ రయ్య ఆ ఇద్దరి స్నేహితులను పిలిపించాడు. మీలో భేదాలు రావడానికి కారణం ఏమిటి అని అడిగాడు. కనకయ్యతో, చంద్రయ్య చెప్పిన మాటలు చెప్పాడు. అసూయతో చంద్రయ్య చెప్పిన మాట లు విని మీ వ్యాపారాన్ని చెడగొట్టుకు న్నారు. అలా కాకుండా ఎప్పటిలాగే ఎవరి పని వాళ్ళు నిజాయితీగా చేసు కొండి. ఇతరుల మాటలని వినకండి అని బెదిరించి పంపాడు ఈశ్వరయ్య. స్నేహితులు ఇద్దరు తమ తప్పును తెలు సుకొని ఎప్పటిలాగే ఎవరి పని వారు చేసుకుంటున్నారు. దుకాణం మంచి లాభాలతో నడుస్తుంది.

**నీతి : ఎవరు ఏమి చెప్పినా ఆలోచించకుండా వినకూడదు.**



## సీమ పిలుపు బహిరంగ సభను జయప్రదం చేద్దాం



ఆదోని, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ(ఆర్ సి సి) ఆధ్వర్యంలో ఈ నెల 22 తేదీన రిక్రేయేషన్ క్లబ్ మైదానంలో జరిగే సీమ పిలుపు బహిరంగ సభను జయప్రదం చేద్దామని ఆర్.సి.సి కార్యాలయంలో రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆర్.సి.సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కరువు,వలసలు,నీటి ప్రాజెక్టుల గురించి,విద్యా, వైద్యం,రాయలసీమ అంశాలపై నిరంతరం పోరాడుతున్న రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ డిశంబరు 22 నాటికి మూడేళ్లు పూర్తి అవుతుందని అన్నారు, ఈ నెల 22 న ఆర్.సి.సి 3వ వార్షికోత్సవం సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలని,కరువువలసలు నివారించాలని సీమ పిలుపు బహిరంగ సభ జరుగుతుందన్నారు. రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ నాయకులు వాల్మీకి అర్జున్, ప్రతాప్, సుధాకర్, రవి, అనిల్ మాట్లాడుతూ వివక్ష కలిగిన పాలన రాజకీయ తప్పుడు నిర్ణయాల వలన సామాజిక,ఆర్థిక రంగాలలో వెనుకబడి నీళ్లు,నిధులు నియామకాల ఊసే లేకుండా ఒక వలస ప్రాంతాన్ని సృష్టించాలని కుట్రలో భాగమే రాయలసీమలో కరువు, వలసల దుర్భిక్ష పరిస్థితి. ఈ పరిస్థితి మారాలంటే పార్టీలు ఏవైనా,జెండాలు ఎన్నున్నా రాయలసీమ సమగ్ర అభివృద్ధి ఎజెండాగా పోరాటం చేసే ఒక వేదిక అవసరం అని భావించిన రాయలసీమలోనే కొద్ది మంది బుద్ధి జీవులు హక్కుల కార్యకర్తలు సీమ అస్థిత్వం కోసం నిరంతరం పోరాడే కొన్ని శక్తుల కలయికే రాయలసీమ కోనేషన్ కమిటీ అన్నారు. 2019 డిసెంబరు 22న కర్నూలు పట్టణంలో ఆర్ సి సి ఏర్పడింది నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాల మైలురాళ్లు దాటుతూ సీమ ముఖద్వారమైన కర్నూలు జిల్లాలోని చారిత్రక రెండవ ముంబాయిగా పేరుగాంచిన ఆదోని పట్టణంలో డిసెంబర్ 22నమూడవ మహాసభకు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏ. ఐ. ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు కరీం భాష,గంగన్న సీమ విద్యార్థి సంఘం నవీన్ కుమార్,బాలు,వీర వీరేశ్ స్త్రీ విముక్తి సంఘం సుజ్ఞానమ్మ,కళావతమ్మ తదితరులు హాజరయ్యారు.

## కలెక్టర్ ఆదేశాలను పాటించని వీఆర్ఓను సస్పెండ్ చేయాలి

సీపీఐ 14 సంవత్సరాలైనా బదిలీ కానీ వీఆర్ఓ మౌలి బాషాపై చర్యలు తీసుకోవాలి

ఎన్టీఆర్ జలాశయం భూ ఆక్రమణపై విచారణ చేయాలి

ఆర్డీవో దాస్‌కు వినతి పత్రం అందజేత

సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు



ఆత్మకూర్ టౌన్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): నందికొట్కూరు మండల రెవెన్యూ కార్యాలయంలో అనేక సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులను బదిలీ చేసి కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని వీఆర్వో మౌళి భాష పై చట్టపరమైన చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని శుక్రవారం సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, బిఎస్పీ ఇంచార్జ్ స్వాములు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ దాస్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు మండల కార్యాలయం పరిధిలో బ్రాహ్మణ కొట్కూరు వీఆర్వోగా పనిచేస్తున్న మౌళి భాష కలెక్టర్ చట్ట పరంగా బదిలీ చేస్తే ఆర్డర్ ను లెక్క చేయకపోవడం చట్టాన్ని ఉల్లంఘించడమేనన్నారు. ఒకే చోట 14 సంవత్సరాలు వీఆర్వోగా విధులు ఏ విధంగా నిర్వహిస్తారని వారికీ చట్టాలు వర్తించావా అని ప్రశ్నించారు. అతని పై విచారణ చేపట్టాలన్నారు. అవినీతి ఆరోపణలు అనేకంగా ఉన్నాయని.. విఆర్ఓను బదిలీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా నందికొట్కూరు మండలంలోని అత్యధిక సంఖ్యలో ఏడు మంది వీఆర్వోలు పది సంవత్సరాల పైబడి ఒకే చోట పనిచేస్తున్నారని వారిని కూడా వేరే ప్రాంతాలకు బదిలీ చేయాలన్నారు.. నందికొట్కూరు పట్టణ నడిబొడ్డున ఉన్న ఎన్టీఆర్ జలాశయం ఆక్రమణదారుల చేతుల్లో ఉందని తక్షణమే ఎన్టీఆర్ జలాశయం భూ ఆక్రమణ సమస్యపై విచారణ జరిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కంచ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్పందించకుంటే ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్షకు పూనుకుంటామని వారి హెచ్చరించారు.

### పనిచేయని దినాలకు జీతాలు పెట్టాలని

# తహశీల్దార్‌పై వేధింపులా..

కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేసిన వీఆర్ఓ

అసోసియేషన్ పేరుతో వీఆర్ఓ

14 ఏళ్లు ఒకే చోట తిష్ట

వీఆర్ఓలను మభ్యపెట్టిన మౌళి భాష

రెండు నెలలు విధులు నిర్వహించని వీఆర్ఓ

జీతం చెల్లించాలని తహసిల్దార్‌పై వేధింపులు తగవు

విధుల పట్ల నిబద్ధతగా వ్యవహరించిన అధికారి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి



నందికొట్కూర్ టౌన్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : తహశీల్దార్ కార్యాలయం పరిధిలో బ్రాహ్మణ కొట్టకూరు వీఆర్ఓగా పనిచేస్తున్న మౌళి భాష విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉంటూ ఒకే చోట 14 సంవత్సరాలు వీఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న వలన నంద్యాల జిల్లా కలెక్టర్ మంజీర్ జిలాని ముసాన్ బ్రాహ్మణ కొట్కూరు నుంచి బిజినవేముల గ్రామానికి బదిలీ చేయడం జరిగిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిపకీర్ సాహెబ్ సిఐటియు నాయకులు ఎస్ ఉస్మాన్ భాష మహిళా సంఘం మండల కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. శుక్రవారం ,స్థానిక సుందరయ్య భవనంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వీఆర్ఓ సంఘం పేరుతో ఒకే స్థానంలో 9 సంవత్సరాలు పనిచేసేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. దీనిని అతిక్రమించి 14 సంవత్సరములు ఒకే చోట పనిచేసినందుకు జిల్లా కలెక్టర్ బదిలీ చేశారన్నారు. బిజినవేముల లో రెండు నెలలు విధులకు హాజరు కాకుండా తహశీల్దార్ రాజశేఖర్ బాబు తనకు రెండు నెలల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతోనే సమస్య మొదలైన అన్నారు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు బెగతార్ చేసి నిధులకు హాజరుకాకుండా జీతాలు ఇవ్వాలని తహశీల్దార్‌ను బ్లాక్ మెయిల్ చేయడం సరైనది కాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా బ్రాహ్మణ కొట్కూరు బదిలీపై వెళ్లిన వీఆర్ఓ నర్సరాజుకు బిజినవేములకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్న మౌళి భాష తోటి విఆర్ఓలను తప్పుదోవపట్టించి జిరిన విషయం తెలపకుండా ముక్కుమ్మడిగా జిల్లా కలెక్టర్‌కు తహశీల్దార్‌పై ఫిర్యాదు చేయడం సరేంది కాదన్నారు, వీఆర్ఓ విధులు నిర్వహించకుండా జీతాలు చెల్లించాలని బదిలీ అయిన స్థానానికి వెళ్లకుండానే తహశీల్దార్ ఎలా జీతాలు చెల్లిస్తాడని వారున్నారు, ఇప్పటికైనా మౌళి భాష తన తీరు మార్చుకొని జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు బదిలీ అయిన స్థానంలో ప్రజలకు తన సేవలో అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేణుగోపాల్, మండల నాయకులు నాగరాజు, ముర్తుజావలి, రైతు సంఘం నాయకులు నాగశేషులు, శ్రీనివాసులు తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కామాక్షి సిల్క్ శారీస్ షోరూంను ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): నగరంలోని నెహ్రూ రోడ్‌లో ఏర్పాటుచేసిన కామాక్షి సిల్క్ శారీస్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు షోరూమ్ నిర్వాహకులు, ఘనంగా స్వాగతం పలికారు. కామాక్షి సిల్క్ సారీస్ షోరూమ్ ను ప్రారంభించిన అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ షోరూంను పరిశీలించారు .ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కార్పొరేట్ నగరాల స్థాయిలో బ్రాండెడ్ షోరూమ్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్రంలో కర్నూల్ నగరం వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతూ ఉండడం అభినందనీయమని వివరించారు. నగరంలో ఏర్పాటు చేసిన కామాక్షి సిల్క్ శారీస్ షోరూమ్ ప్రజల ఆదరణ పొంది మరిన్ని బ్రాంచ్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు .అనంతరం షోరూం నిర్వాహకులు వినోద్ కుమార్, జితేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజల అభిరుచులకు అనుగుణంగా కామాక్షి సిల్క్ సారీస్ లో మహిళలను ఆకట్టుకునే అన్ని రకాల కంచి పట్టుచీరలు లభిస్తాయని వివరించారు. మహిళలకు సంబంధించి అన్ని శుభకార్యాలకు అవసరమైన చీరలు అందుబాటు ధరల్లో తమ షోరూమ్ లో అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. తమ షోరూమ్‌ను ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు.

## హంద్రీనీవా నీరు చెరువులకు నింపేదెప్పుడు

డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి




నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): హంద్రీనీవా నీటితో చెరువులను ఎప్పుడు నింపుతావో చెప్పాలని డోన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గనను ప్రశ్నించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం డోన్ పట్టణం లోని తారకరామా నగర్ నుండి వెంకటాపురం గ్రామం వరకు జరిగింది. వెంకటాపురం గ్రామం దగ్గర ఉన్న తుమ్మలచెరువు వరకు పాదయాత్ర చేపట్టిన నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చెరువులను నీటితో నింపే కార్యక్రమంలో గత ప్రభుత్వంలో అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి కేఈ కృష్ణమూర్తి పట్టుబట్టి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి 80 శాతం పనులను పూర్తయ్యేలా చేశారని ఈ సందర్భంగా అన్నారు. మిగిలి న 20 శాతం పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వానికి చేతకావడం లేదని అన్నారు. కోట్ల, కే ఈ కుటుంబాల వల్ల డోన్ ఎంతో అభివృద్ధి చెందిందని తాగునీరు తీసుకురావడంలో ఈ రెండు కుటుంబాలు ఎంతో కృషి చేశాయన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో జాతీయ రహదారులు నిర్మిస్తే అవి తాము చేశామని సిగ్గుచేటు అన్నారు. కడప గడప కార్యక్రమం ఇంటింటా చేపడితే ప్రజలు తిరగబడతారని తెలిసి రోడ్లపై తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి బుగ్గన తమలపాక రోడ్డు వేసి ఎంతో అభివృద్ధి చేశామని అబద్ధాలు మాట్లాడుతు న్నారన్నారు. డోన్ నుండి కంబాలపాడు వెళ్లే రోడ్డు మార్గంలో ఒక్కసారి మంత్రి నడిస్తే అభివృద్ధి వ్యంగంగా మాట్లాడినంత మాత్రాన అభివృద్ధి చేసినట్లు కాదని అన్నారు. గ్రాఫిక్స్ చూపించి మోసం చేసినంత మాత్రాన ప్రజలు మోసపోరని వచ్చే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు వై నాగేశ్వర యాదవ్, వలసల రామకృష్ణ, మాజీ ఎంపీపీ ఆర్ ఈ రాఘవేంద్ర, తెదేపా నాయకులు గంధం శ్రీనివాసులు, మురళి కృష్ణ గౌడ్, విజయ భట్టు, వెంకటనారాయణ, ప్రజా వైద్యశాల మల్లికార్జున, అబ్బిరెడ్డిపల్లి గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడ వద్దండి..

ప్రజల ఆశీర్వాదంతో రాబోయేది టీడీపీ ప్రభుత్వమే..

20వ వార్డులో ఇదేమి కర్మ మన రాష్ట్రాన్ని'

వైసీపీ మోసపూరిత హామీలను వివరించేందుకే ప్రజాక్షేత్రంలోకి..

జగన్ రెడ్డి పాలనపై ప్రజలు అసంతృప్తి

సుపరిపాలనకై టీడీపీని ఆశీర్వదించండన్నా..

గౌరు కష్టాలు కొన్నాళ్లే..

అండగా ఉంటామంటూ ప్రజలకు భరోసా

టీడీపీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి





నందికొట్కూరు టౌన్, డిసెంబర్ 2 ( తెలుగు ప్రభ): నందికొట్కూరు పట్టణంలో 20వ వార్డులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం నందికొట్కూరు పట్టణ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఇది మీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గౌరవ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణంలో టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి వార్డులో ఇంటింటి వద్దకు వెళ్లి నేడు వైసిపి పాలనలో నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల, సరైన గిట్టుబాటు ధర, నిరుద్యోగము, ఒకవైపు దోపిడి.. మరోవైపు నగదు జమలపై ప్రజలను దోచుకుంటున్న విధానాన్ని వివరిస్తూ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం గౌరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకే ప్రజాక్షేత్రంలోకి వెళ్లడం జరుగుతుందని, వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. వార్డులో ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రభుత్వ పాలనపై ప్రజల అసంతృప్తి వ్యక్తం చేశారని నిత్యవసర వస్తువులపై ధరలు పెంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పెంచిన కరెంటు చార్జీలు, గ్యాస్ ధర విపరీతంగా పెరిగిపోయి, ఇంట్లో చదువుకున్న యువకులు ఉన్న ఉపాధి అవకాశాలు లేవని తమ ముందు వాపోయారని పేర్కొన్నారు. ప్రజలకు నవరత్న పథకాలలో బటన్ నొక్కుడు తప్ప.. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. గత చంద్రబాబునాయుడు పరిపాలనలో ప్రజలకు అందించిన ప్రభుత్వ సేవలను ప్రజలకు గుర్తు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవకపోవడానికి అసమర్థ జగన్ పాలననే అంటూ రాష్ట్రంలో గుండాయిజం అరాచకం, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. నిత్యవసర వస్తువులపై ధరలు పెంచి పన్నుల రూపంలో ప్రజల నుంచి దోపిడీ చేస్తూ మరోవైపు నగదు జమ చేస్తున్నారని ఇది ఒక బూటకపు ప్రజా సేవ అని తీవ్రంగా విమర్శించారు. ఇకనైనా రాష్ట్రంలో జరుగుతున్న వైసిపి ఆరాచకపాలనపై ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అది మాజీ సీఎం చంద్రబాబు నాయుడుతోని సాధ్యమని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి మోసపూరితమైన వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కాలని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రజలను కష్టాలు పట్టించుకోకుండా నిత్యవసర ధరలను విపరీతంగా పెంచారన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు మోసపూరిత, అరాచక పాలన కొనసాగిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, ముస్లిం మైనార్టీ సేల్ అధికార ప్రతినిధి షకీల్ అహమ్మద్, లీగల్ సేల్ రాష్ట్ర నాయకులు జాకీర్ హుస్సేన్, ఐటీడీపీ నియోజకవర్గం అధ్యక్షులు మూర్తు జావలి, టీడీపీ పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎస్సి సేల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయసూర్య, యస్సి సేల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాల రాజు, మండల కన్వీనర్ లు ఖాతారమేష్ రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి, తెలు గు యువత నాయకులు మద్దిలేటి, వార్డు ఇన్చార్జిలు కళాకర్, అయ్య రాజు, టిడిపి యువ నాయకులు నిమ్మకాయల మోహన్, బిసి సెల్ నాయకులు వేణు గోపాల్, ఎస్సీ సెల్ నాయకులు రాజన్న మరియు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు ప్రభ దినపత్రిక జిల్లా సంచిక విడుదల



నందవరం, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): నందవరం మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు శుక్రవారం తెలుగు ప్రభ దినపత్రిక జిల్లా సంచికను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఈశ్వరయ్య, పంచాయతీరాజ్ పరిపాలన అధికారి కృష్ణమూర్తి ముందుగా తెలుగు ప్రభ దినపత్రిక జిల్లా సంచిక విడుదలచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే తెలుగు ప్రభ పత్రిక అంచలంచలాగా ఎదుగుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలలో అగ్ర పత్రికల సరసన నిలిచిందని, ఇలానే అంచలంచెలుగా ఎదుగుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారిదిగా, ఎల్లప్పుడూ నీతి, నిజాయితీలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ.. నిస్వార్థంగా అవినీతిని అంతమొందించడంలో కలం అనే ఆయుధంతో నిరంతరం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఓ మాలిక్ భాష, పంచాయతీ రాజ్ సిబ్బంది లక్ష్మీ నారాయణ, ఈరన్న, సిఆర్పి ఉరుకుందు, తెలుగు ప్రభ రిపోర్టర్ భీమ శేఖర్, పాత్రికేయ మిత్రులు విశ్వనాథ్, బజారి తదితరులు పాల్గొన్నారు.

## ఇదేమి కర్మ మన రాష్ట్రానికి



ఆదోని, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఆంధ్ర రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమానికి శుక్రవారం మండలంలోని దిబ్బనకల్ గ్రామం నుంచి మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామాల్లో వాడవాడనా గడపగడపకు తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలం చెందిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు ఆసక్తిగా సార్వత్రిక ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని అభిప్రాయ వ్యక్తం. మీనాక్షి నాయుడు రాకతో గ్రామంలో ప్రజలు నీరాజనంగా భూమి గుడి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనియన్ మెంబర్స్ అయ్యన్న,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

ఏఐఎస్ఎఫ్ నాయకులు బి.రాజు

ఫ్లెక్సీతో పార్లమెంట్‌లో నిరసన




కోసిగి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు బి.రాజు ఫ్లెక్సీ ద్వారా ఏకంగా ఢిల్లీ పార్లమెంటులో నిరసన తెలిపారు. ఈ?సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీలు, పిజీలు పూర్తి అయినా సరే నిరుద్యోగ యువతకు ఏ ఉపాధి లేకాపవడం సిగ్గుచేటు గత ప్రభుత్వ అయంలోన నిరుద్యోగులకు గౌరవ వేతనంగా ఖర్చులకు 2000 వేల రూపాయలు అయినా ఇచ్చేవారు. కానీ ఈ ప్రభుత్వ అయంలో నిరుద్యోగులకు రూపాయి కూడా ఇవ్వని పరిస్థితి పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి యువతకు ముద్దులు పెట్టి మరి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, సంవత్సరానికి లక్ష జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం మాట తప్పం మడమ తిప్పం అన్నారు. కానీ ఇప్పుడు మాట తప్పడు , మడమ తిప్పడు నిరుద్యోగులను నట్టింట్లో ముంచి ఏ ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు కూలిగా వెళ్లే పరిస్థికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన నిరుద్యోగులకు ఉపాధి హామీ కల్పించి ముఖ్యమంత్రి అన్నట్టు గా మాట ఇచ్చినట్టుగా సంవత్సరానికి లక్ష జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## దళిత రైతులకు సత్వరమే న్యాయం చేయాలి

**ఆర్డీఓకు వినతి**

ఆత్మకూర్ టౌన్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): 1996 సంవత్సరంలో ప్రభుత్వం అలగనూరు గ్రామ పొలిమేరలో ఎస్సీలకు ఒక్కొక్కరికి 2 ఏకరాల చొప్పున పట్టాలు ఇచ్చారని, నేటికీ 27 సంవత్సరాలైన పొలాలు చూపించకుండా ఇబ్బందుల గురించి తగ్గదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సిపిఎం నేతలు నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి భాష పోగు దర్గయ్య లు హెచ్చరించారు. దళితులకు ఆ గ్రామంలో ఏ సర్వే నంబర్ పైన పట్టాలు ఇచ్చారో అదే భూములను రెవిన్యూ డిపార్ట్మెంట్ తిరిగి రైతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అలా చేయకుండా రెవెన్యూ అధికారులు లంచాలకు పాల్పడి అలగానూరు గ్రామానికి సంబంధించిన వాళ్లకు మిడుతూర్ గ్రామానికి చెందిన దళితుల భూములను అమ్ముకొని పాస్ బుక్స్ తయారు చేసి మిడుతురు రైతులకు అన్యాయం చేయటం కదలని వారికి న్యాయం చేయాలని కోరారు. శుక్రవారం మిడుతురు గ్రామ దళిత రైతులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాలు సిపిఎం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో ను కలిసి వినతిపత్రం అందజేశారు. మిడుతూరు గ్రామ దళిత రైతులకు జరిగిన అన్యాయాన్ని వివరించి న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని సూచించారు. కార్యక్రమంలో ఆత్మకూర్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తప్పెట. నాగశేషులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, మదనపల్లి బుజ్జి, సీపీఎం నాయకులు, ఒబులేష్ రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఉరివేసుకొని ఆత్మహత్య

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): నంద్యాల లోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రామకృష్ణ శుక్రవారం పోలీస్ స్టేషన్ లోనే తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తోటి పోలీస్ సిబ్బంది హుటాహుటిన నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటన స్థలానికి నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, డిఎస్పీ చేరుకొని విచారించారు.ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## తెలుగు ప్రభ ప్రజల మన్ననలను పొందాలి

**డిఈ నాగరాజు**



ఆళ్లగడ్డ, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ):?‘తెలుగు ప్రభ’ దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజల మందలను పొందాలని హౌసింగ్ డిఈ ఎద్దుల నాగరాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని హౌసింగ్ కార్యాలయంలో నాగరాజు మాట్లాడుతూ సమాజ చైతన్యంలో పత్రికలే కీలకమని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ఇప్పుడు జరుగుతున్న అన్యాలను వెలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడి ప్రజల యొక్క మనలను తెలుగు ప్రభ పొందాలని ఆయన ఆకాంక్షించారు. హౌసింగ్ ఏఈ నరసింహులు పాల్గొన్నారు.

## విప్పు గంగుల ప్రభాకర్ రెడ్డిని కలిసిన ఏవో అల్లిపిర



ఆళ్లగడ్డ, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ ): రుద్రవరం మండల వ్యవసాయ అధికారిగా నియమితులైన అల్లిపిర శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే గంగుల కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ని మర్యాదగాపూర్వకంగా కలిశారు. అనంతరం రుద్రవరం మండలంలోని రైతులకు అన్ని విధాల సహకారం అందిస్తూ సలహాలు సూచనలు తో పనిచేయాలని విప్పు గంగుల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# కౌమార బాలికల ఆరోగ్య అవగాహన సదస్సు

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 02 (తెలుగు ప్రభ): నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న ఎస్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు కౌమార, యుక్త వయసు బాలికల ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి అధ్యక్షతన, రాష్ట్ర మిషన్ థింక్ హెల్త్ విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున రెడ్డి,కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ రెడ్డి అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.ఈ సదస్సులో మిషన్ పింక్ హెల్త్ విభాగం కార్యదర్శి డాక్టర్ నెరవాటి అరుణకుమారి బాలికలలో రక్తహీనత అంశంపై, ఐ ఎమ్ ఎ నంద్యాల మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ మాధవి ఎయిడ్స్ ఏ విధంగా ఒకరి నుండి మరొకరికి ఎలా వస్తుందో సంక్రమణ విధానాలు ,ముందు జాగ్రత్తలు అనే అంశం పైన, స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ పెసల సునీత రొమ్ము గడ్డల ఉనికి ప్రాథమిక దశలోనే తెలుసుకోవడానికి స్వంతంగా పరీక్షించుకునే విధానం గురించి, యుక్త వయసు బాలికల మానసిక ప్రవర్తన, ఆందోళనలు అన్న అంశంపై మానసిక వైద్య






నిపుణురాలు డాక్టర్ ఆరిఫా భాను మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినులకు వివరించారు. సదస్సులో భాగంగా బాలికల సందేహాల నివృత్తి చేశారు. సదస్సు ప్రారంభంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా ఐఎంఏ మహిళా విభాగం మరియు మిషన్ పింక్ హెల్త్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు, పాఠశాల కళాశాల యుక్త వయసు బాలికలకు వైద్య అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని, అందులో నంద్యాల మహిళా విభాగం కార్యక్రమాల నిర్వహణ ప్రశంసనీయమని అన్నారు.

## ఘనంగా తిక్కతాత ఉరుసు



మంత్రాలయం, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ ): మండల పరిధిలోని చెట్నిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ తిక్కతాత ఉరుసు శుక్రవారం గ్రామ ప్రజల అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిక్కతాత దర్గా ను వివిద పుష్పాలతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువతులు, చిన్నారులు కలశములతో దర్గా వరకు ఊరేగింపుగా నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## విద్యుత్ సమస్యలపై అధికారులు దృష్టి సారించండి

**సీసీ రోడ్ల పెండింగ్ బిల్లులు**

**త్వరితగతిన మంజూరుపై చర్చ**

**కోసిగి మండల సర్వసభ్య సమావేశం**



కోసిగి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): కోసిగి మండల యంపీపీ ఈరన్న అధ్యక్షతన,యంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యం లో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సభ్యుల మధ్య సర్వసభ్య సమావేశం జరిగింది, ఏడు అంశాల ఎజెండాతో సమావేశం మొదలు పెట్టగా, విద్యుత్ అధికారులు డిపాజిట్లు కట్టి, అమలు విషయంలో నిర్లక్ష్యం ఎందుకు అని ఇంచార్జ్ ఏఈ గోవిందును సభ్యులు వివరణను అడిగి తెలుసుకున్నారు, పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారా సిసి రోడ్ల నిర్మాణ బిల్లులను జాప్యంపై అధికారులు సమగ్రమైన సమాచారాన్ని అందించాలని కోరారు, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 28 గ్రామాలకు గాను 15 కోట్లు మంజూరు అయ్యాయని, సర్వశిక్షా అభియాన్ ఏఈ రంగరాజు మండలంలోని నాడు-నేడు కార్యక్రమం క్రింద 40 స్కూలుకు 26 మంజూరు కాగా, అందులో 4.23 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం పై ఏపీఓ జయరాం మాట్లాడుతూ వలసలపై ప్రత్యేకంగా జిల్లా అధికారులతో సమగ్రమైన నివేదికలతో రుపోందించి, అందుకుతగ్గ ప్రణాళికలు సిద్ధం చేయడం రూపకల్పన చేయడం జరిగిందని తెలిపిన అనంతరం సభ్యుల ఆమోదంతో సభను ముగించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాసరికంగా జగనన్న ఇల్లు నిర్మాణం

**ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య**

ఆలూరు, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : పేదలకు ఇల్లు కల్పన కోసం జగనన్న కాలనీలు నా సరికంగా నిర్మిస్తున్నారని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షల తో నిర్మాణం చేసే పరిస్థితి కనిపించడం లేదని కనీసం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని శివారు ప్రాంతంలో ఉన్న జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనులను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టించి ఇంట్లోకి పంపిస్తామని ఎంతో అట్టహాసంగా ప్రకటించడం జరిగిందన్నారు. నేటికీ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీలలో ఎక్కడ కూడా ఆ పరిస్థితి కనిపించడం లేదని తెలిపారు. పేదల ఇంటి నిర్మాణానికి జగనన్న కాలనీలు ఊరికి దూరంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు సరిపోక అప్పులు చేసి నిర్మాణపు పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయం లోగా నిర్మాణపు పనులను పూర్తిచేయాలని లేనిపక్షంలో రద్దు చేస్తామని అధికారులు చెప్పడంతో అధిక వడ్డీలకు అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేస్తున్న దుస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రస్తుత ధరల పెరుగుదల వలన కనీసం ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇస్తూ ఆ




కాలనీల్లో త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్, మండల కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి హోతూరప్ప, చంద్రకాంత్ రెడ్డి, ఏఐటియూసి మండల అధ్యక్షులు శివ, సిపిఐ నాయకులు సిద్ధా, చిన్న, సాయి లు పాల్గొన్నారు.

## బ్రతకడం కోసం బాబు బాపు వేషం

శ్రీశైలం, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): గాంధీ మహాత్ముడు తన దేశ ప్రజలు స్వేచ్ఛగా బ్రతకాలని భారతదేశానికి స్వాతంత్రాన్ని పోరాడి తీసుకొచ్చాడు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్ముడిగా మర్చిపోకుండా ఉండాలని ప్రతి ఊర్లలోను గాంధీ విగ్రహం కుదిరితే ఊర్లో ఒక బజారుకి ఆ మహాత్ముడు పేరు పెట్టుకొని జయంతి రోజుల్లో వర్ధంతి రోజుల్లో స్వాతంత్ర దినోత్సవం రోజు ఆయనను స్మరించుకుంటూ ఉన్నాం. అయితే ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలకు గాంధీ వేషం వేయించి నడి రోడ్డులో నిలబెట్టి బిక్షాటన చేయిస్తూ ఆ వచ్చే డబ్బులతో బ్రతక నేర్చిన వాళ్ళు ఎక్కువైపోయారు. అభం శుభం తెలియని చిన్న పిల్లలు వాళ్ల పెద్దవాళ్లు కొనిపెట్టే చాక్లెట్స్ కు బిస్కెట్లకు మోజుపడి ఎండ వాన చలి తెలియకుండా నడిరోడ్డులో గంటలు తరబడి నిలబడుతున్నారు. ప్రతి ఒక్కరూ జాలిపడి డబ్బులు వేస్తున్నారు తప్ప వారి తల్లిదండ్రులని మందలించాలని ఆలోచన ఏ ఒక్కరికి రాలేదు. మనకు కొన్ని చట్టాలు ఉన్నాయి ఇలా చేయకూడదని





చైల్ లేబర్స్ ఉండకూడదని అన్ని తెలిసి కూడా మౌనం వహిస్తున్నారు. ఇలాంటి వారిని అరికట్టే బాధ్యత ఎవరిది వీరు చిన్నప్పుడే ఇలా డబ్బు అలవాటు పడితే పెద్దయ్యాక ఇలాంటి పనులు చేయడం ఇష్టం లేక ఏ విధమైన పనులకు అలవాటు పడతారు అని కొంతమంది జనాలు ఆలోచన. చాలాసార్లు చూస్తూ ఉంటాం ఆపరేషన్ ముస్కాన్, బాలల రక్షణ చట్టం ,మినిస్ట్రీ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్ డిపార్ట్మెంట్, లేబర్ డిపార్ట్మెంట్ వీరంతా ఏం చేస్తుంటారు వీరికి కనపడవా ఇవన్నీ. శ్రీశైలం మహా క్షేత్రంలో అయితే మరీ దారుణం 50 నుంచి 100 మంది చిన్న పిల్లలు ఇలా కనపడతారు. కొంతమంది అయితే హిందూ సంప్రదాయానికి విరుద్ధంగా భక్తులకు బొట్టు పెట్టి పది రూపాయలు వసూలు చేస్తూ ఉంటారు. బతుకుదెవరు కోసం అంటారు కానీ ఇలా ఈజీ డబ్బుకి అలవాటు పడితే పెద్దయ్యాక వీళ్ళు నడిచే దారి ఎటువైపు దారితీస్తుందో ఎదురు చూడాలి. ఇకనైనా ప్రభుత్వ చట్టాలు వీరిపై దృష్టి సారించి నిర్ణయాలు తీసుకుంటే మంచిదని పలువురు శ్రీశైలం వచ్చే భక్తులు స్థానికులు అంటున్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలే ధ్యేయం

## గ్రామ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రామాణికంగా తీసుకొని ప్రతి గ్రామ పంచాయతీలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సంపూర్ణ శిక్షణ ఇవ్వాలని నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాస్టర్ ట్రైనర్ లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023-24వ సంవత్సరానికి తయారు చేయడానికి రెండు రోజుల టీఓటీ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి






ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రతి మండలం నుండి ఎంపీడీవో, ఈఓఆర్డి, పంచాయతీ సెక్రటరీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ నలుగురు టీఓటీ (మాస్టర్ ట్రైనర్)లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసరలైనా నీటి సరఫరా, పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఆరోగ్యం, విద్య, తదితర కీలకమైన సేవలను దృష్టిలో ఉంచుకొని 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశలో గ్రామపంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని మాస్టర్ ట్రైనర్లకు పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమాలలో సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసేందుకు సంపూర్ణ అవగాహన పొందాలన్నారు. సచివాలయాల్లో అన్ని శాఖలకు చెందిన సిబ్బంది ఉన్నారని వారి సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలన్నారు. కీలకమైన గ్రామ ప్రణాళిక ద్వారానే మండల, జిల్లా అభివృద్ధి ఆధారపడి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లోనే 60 నుంచి 70 శాతం వరకు జనాభా నివాసం ఉంటున్నారని అభివృద్ధి అనేది గ్రామాల నుండే ప్రారంభం కావాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా పరిగణలోకి తీసుకొని వారి సహకారం కూడా తీసుకొని అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడమే కాకుండా వాటి ఆలంబన కూడా మండల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అందుకు తగ్గ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి సాధించే దిశలో అధికారులు కృషి చేయాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది పక్కా ప్రణాళిక రూపొందించి ఆ మేరకు గ్రామాల అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామ్మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డీఈవో అనురాధ, డిపిఓ శ్రీనివాసులు, తదితరులు సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు.

## వాడ వాడల ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం

**టీడీపీ నాయకులు**



కౌతాళం, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : కౌతాళం మండలంలోని ఎరిగేరి గ్రామంలో టిడిపి నాయకులు శుక్రవారం పులిగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిప్రోగ్రాం పోస్టర్లు విడుదల చేశారు. క్లస్టర్‌లోని గ్రామాలు కౌతాళం, ఎరిగేరి, తోవి, బదినెహల్, కుంటానహల్, ఉప్పరహల్, రౌడూరుగ్రామాల యూనిట్,బూత్ ఇంచార్జిలకు ఇదేం ఖర్మ ప్రోగ్రాం మెటీరియల్ అందజేశారు. మొదటిరోజు ఎరిగేరి గ్రామంలో ఇదేంకర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెన్న బసప్ప, క్లస్టర్ ఇంచార్జి తెలుగురైతు సంఘం జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైయస్సార్ ప్రభుత్వం వైఫల్యాలు వివరిస్తూ ప్రజలు సమస్య తెలుసుకుంటు రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నారు. ప్రజలు కోసం పని చేసే పార్టీ తెలుగు దేశం పార్టీ అని వైయస్సార్ పార్టీ చేసింది ఏమి లేదు అని ప్రజలకు వివరించారు. ప్రజలను పలకరిస్తూ వైయస్సార్ ప్రభుత్వం మోసాలు తప్ప అభివృద్ధి చేసింది ఏమి లేదు అని ప్రజలుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురువ వీరేష్, డా.రాజానంద్, ఎరిగేరి బసవరాజు, రాజబాబు, దొడ్డన గౌడ్,వెంకటేష్ గౌడ్,మైనారిటీ సంఘం జిల్లా కార్యదర్శి రహిమాన్, తిప్పలదొడ్డి రామాంజి,ఉమేష్ గౌడ్, అన్ని గ్రామాల యూనిట్, బూత్ ఇంచార్జిలు మరియు ఐ.టిడిపి బృందం మంజునాథ, ఏసి వీరేష్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలు తొలగించేందుకే భూ రీసర్వే

**పట్టణంలో ప్రారంభమైన భూ రక్ష**

**భూమి వివాదాలు లేని పట్టణంగా భూ రీసర్వే**

**టౌన్ ప్లానింగ్ అధికారి బాల మద్దయ్య**




నందికొట్కూరు టౌన్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : జగనన్న హక్కు మరియు శాశ్వత భూ రక్ష (రీ సర్వే) కార్యక్రమంలో భాగంగా పట్టణంలో డ్రోన్ ఫ్లై చేపట్టెందుకు జిపిఎస్ పాయింట్లు ఏర్పాటు శుక్రవారం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి బాల మద్దయ్య, ఆధ్వర్యంలో భూ సర్వే చేపట్టారు. సందర్భంగా టీ.పి.ఓ బాలమద్దయ్య మాట్లాడుతూ భూ వివాదాలు, భూ తగాదాలు లేని పట్టణంగా, గ్రాములుగా సాక్షాత్కారం కావాలని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం లో భాగంగా ఏరో డైన్ ఇండియా వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూఢిల్లీ ఏజెన్సీతో భూ రీసర్వే భూ రి సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. క్వాలిటీ అనేది కచ్చితంగా ఉండాలని ఎక్కడా కూడా సర్వే అసంపూర్తి లేకుండా ఒక సంవత్సరం పాటు నిర్విధమంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. మొబైల్ ట్రిబ్యునళ్లు, సరిహద్దులు, సబ్ డివిజన్లు ఇవన్నీ కూడా చాలా క్రమ పద్ధతిలో ముందుకు పోతూ రీ సర్వే చేస్తున్నప్పుడు ఉత్పన్నమైన సమస్యలను అత్యంత ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తామన్నారు. ప్రజలను పూర్తిస్థాయిలో సంతృప్తి పరిచేలా, వారి భూ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారాలు చూపేలా రీసర్వే ఉంటుందని ఇదే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.అనంతరం భూమి రీసర్వేలో సమస్యలు తొలగిన వారికి భూమి మీద శాశ్వత హక్కు పత్రాలు అందజేయబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ శివుడు నాయక్,వార్డు ప్లానింగ్ మరియు రెగ్యులేషన్ సెక్రటరీలు ప్రవీణ్, హుస్సేన్, నరేష్, రియాజ్, శ్రీనాథ్, రమేష్, సుదర్శన్, అశోక్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల ప్రవేశ పరీక్షలకు విజ్ఞాన్ కోచింగ్ సెంటర్

**విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ ఆర్గనైజర్**

**సి.ప్రేమ్ కుమార్**



ఆత్మకూరు టౌన్, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ ) : పట్టణంలో నిరుద్యోగులు ప్రభుత్వం కల్పించే ఉద్యోగాల ఎంపిక పరీక్షలకు అనుభవజ్ఞులైన సిబ్బందిచే విజ్ఞాన్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆర్గనైజర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఆత్మకూరు పరిధిలోనే అనేకమంది నిరుద్యోగులు ప్రభుత్వం ఉద్యోగుల భర్తీ కోసం విడుదల చేసే ఉద్యోగాలకు ఎంపిక పరీక్షలలో శిక్షణ తీసుకునేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్లేవారని, దాని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు సాధించాలని పట్టుదల కలిగిన వారికి కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 14వ తేదీన కోచింగ్ సెంటర్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్, కోర్టు ఉద్యోగాలకు శిక్షణ తరగతులు ప్రారంభము కావడం జరిగినదని తెలిపారు. అదేవిధంగా నవోదయ, సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలకు కూడా విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ సెంటర్‌లో పరీక్షల విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కోచింగ్ సెంటర్ నందు ఎల్కేజీ నుండి పదో తరగతి, ఇంటర్ వరకు అన్ని సబ్జెక్టులకు ట్యూషన్ చెప్పబడునని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు పొందేందుకు, విద్యార్థిని విద్యార్థులు కోచింగ్ సెంటర్‌లో చేరాలని కోరారు. సంప్రదించవలసిన నెంబర్ 9949544 904.



బీజీడీఎస్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన

## డి.చంద్రశేఖర్‌కు సన్మానం

### సన్మానం చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

కోసిగి డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): కోసిగి బిజిడిఎస్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన డి.చంద్రశేఖర్ కు స్థానిక స్త్రీ శక్తి భవనంలో శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేశారు. మండల అధ్యక్షులు వి.షబ్బీర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఏపీయుడబ్యూజే జిల్లా సహయ కార్యదర్శి హనుమేష్, మండల అధ్యక్షులు వి.షబ్బీర్, గౌరవ అధ్యక్షులు గడ్డం ఈరన్న, సీనియర్ విలేకరి శ్రీరాములు మాట్లాడుతూ అల్ ఇండియా జనరల్ సెక్రటరీగా మారుమూల రాయలసీమ పశ్చిమ ప్రాంతమైన కోసిగి గ్రామవాసి చంద్రశేఖర్ ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు, స్థానిక తపాల కార్యక్రమంలో పనిచేస్తున్నందుకు మనందరికీ గర్వకారణమని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు, అనంతరం సన్మాన గ్రహీత చంద్రశేఖర్ మాట్లాడుతూ, 160 సంవత్సరాల చరిత్రగల పోస్టల్ వ్యవస్థ అని,అందులో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఈడీ ఉద్యోస్తులను రెగ్యులర్ చేయాలని డిమాండుతో ముందుకు పోవడం జరుగుతుందని, అందుకు అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమం లో కోసిగి ఏపియూడబ్ల్యూజే నాయకులు కోశాధికారి నాగరాజు, రాజేష్ ,మధు, రఘు, ప్రవీణ్, బాబు, లక్ష్మ న్న, నాగరాజు, ఈరన్న, సతీష్, రంగస్వామి, యూసుఫ్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఇంచార్జి ఏఈగా మల్లికార్జున

ఆస్పరి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): మండల విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈగా మల్లికార్జున శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ బాబా ఆజాద్ బదిలీలపై వెళ్లడంతో వారి స్థానంలో ఆదోని డీ3 సెక్షన్ ఇంజనీర్ గా పనిచేస్తున్న మల్లికార్జున ఆస్పరి విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు లైన్ మెన్ లు, విద్యుత్ సిబ్బంది మల్లికార్జున కు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఏఈ విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులకు వ్యవసాయపరంగా అన్నివేళలా విద్యుత్ సరఫరా చేస్తామని దీనికి రైతులందరూ సహకరించాలని, ప్రజలు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు విన్నవించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇసుక కోసం పొలాన్ని గుంతలు పెడుతున్న వైనం

### పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన టీడీపీ నేత

వెల్దుర్తి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : మండల కేంద్రం వెల్దుర్తిలో అక్రమ ఇసుక ను ట్రాక్టర్ల తో 486/1 సర్వే నెంబర్ పొలంలో ఇసుకను తరలిస్తున్నారని టీడీపీ నేతలు వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి టిడిపి మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, తమ్ముడు గోపాల్ గౌడ్‌లు మాట్లాడుతూ వారి పొలంలో వైసిపి వారు ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారని, ఇసుక డంపు దగ్గర ట్రాక్టర్ పోలీస్ వారికి అప్ప చెప్పామని అయినా న్యాయం జరగలేదని శుక్రవారం స్టేషన్ ముందు బేటాయించామని తెలిపారు. వెంటనే పోలీసులు ట్రాక్టర్ తీసుకొచ్చి లోపల పెట్టారని సీఐ యుగంధర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించామని వారు తెలిపారు.

# ఆత్మకూరులో రాజకీయ ముసుగులో నాసిరకం, గడువుతీరిన మందుల అమ్మకం

### బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు మల్లెల కృష్ణారెడ్డికి తప్పిన ప్రాణ ముప్పు..

### వైసీపీ నాయకుని సోదరుడు నిర్వహిస్తున్న సంతోష్ మెడికల్ షాపులో గడువు తీరిన మందుల అమ్మకం

### ఆహంకారంతో మీడియా ప్రతినిధులను బెదిరించిన మందుల షాపు యాజమాన్యం




ఆత్మకూరు డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి జగనన్న కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజా సంక్షేమం మన ప్రభుత్వం అంటూ మీడియాలో భారీ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఆత్మకూరు పట్టణంలో ప్రజల ప్రాణాలను నాణ్యమైన మందులను అందించి కాపాడాల్సిన మందు లు షాపుల యాజమాన్యాలు కొందరు నకిలీ మందులు, గరువు తీరిపోయిన మందులను అమ్ముతూ ప్రజల ఆరోగ్యం పాడు చేస్తున్నారు. ఇలాంటి ఘటన. ఆత్మకూరు పట్టణంలో చోటుచేసు కుంది ఆత్మకూరులో అధికార వైసిపి పార్టీ లో కీలక పాత్ర పోషిస్తున్న ఓ నాయకుని సోదరుడు నిర్వహిస్తున్న సంతోష్ మెడికల్ షాప్ లో గడిచిన ఆగస్ట్ నెలలో గడువు తీరిన మందులను డబ్బు కోసం కక్కుర్తి తో పాటు,అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నా యనే ధీమాతో మేము ఏమి చేసినా ఎదురించే వాడే లేదు అన్న ట్లుగా వ్యవహరిస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు .ఒకటవ తేదీ సాయంత్రం కొత్తపల్లి మండలం భావాపురం గ్రామానికి చెందిన జాతీయ అధికార బిజెపి పార్టీలో సీనియర్ నాయకుడుగా కొనసాగుతున్న మల్లెల కృష్ణారెడ్డి గుండెకు సంబంధించిన మందులు ప్రముఖ వైద్యుడు పర్యవేక్షణలో వ్రాయించుకొన్న మందుల చీటీ చూపించి సంతోష్ మెడికల్ షాపులో మందులు కొనుగోలు చేశాడు.మల్లెల కృష్ణారెడ్డి కేవలం నాలుగు మాత్రలు మాత్రమే కావాలని అడిగినా పది మాత్రలు వున్న మొత్తం షీటు కొనాల్సిందేనని అలాగైతే నే ఇస్తామని చెప్పి నాలుగు నెలలు ముందే గడువు తీరి పోయిన నాసిరకం మందులను మల్లెల కృష్ణారెడ్డి కి అమ్మినారు .ఇంటికి వెళ్ళి సంతోష్ మెడికల్ లో కొన్న మాత్రను నీటితో కలిపి మింగిన కొద్ది నిమిషాలకే వాంతులు,తలతిరగడం, శరీరం చమటలు పట్టడం,బి పి.తగ్గడం



లాంటి విపత్కర పరిస్తుతు లు ఏర్పడటంతో హడావుడిగా మల్లెల కృష్ణారెడ్డి వైద్యుడు పర్యవేక్షణలో చికిత్స చేయించుకొన్నాడు సంతోష్ మెడికల్ షాపులో కొన్న గడువు తీరిపోయి న మాత్రలు వాడినట్లుగా వైద్యుడు గుర్తించాడు. ఈ విషయం తెలుసుకున్న మీడియా బృందం మల్లెల కృష్ణారెడ్డి ని కలసి జరిగిన సమాచారం తెలుసుకొని,సంతోష్ మందుల షాప్ యాజమాన్యం వారిని మల్లెల కృష్ణారెడ్డి ఇచ్చిన సమాచారం గురించి అడుగగా సంతోష్ మెడికల్ షాప్ నిర్వహిస్తున్న యజమాని సోదరుడు అధికార వైసిపి పార్టీ నాయకుడు నిర్లక్ష్యంగా, నిర్భయంగా మేము ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని అన్నాడు. మీడియా వాళ్ళు వార్త ప్రచురించిన మాత్రాన ఏమవుతుంది. మేము అధికార పార్టీలో పదవిలో ఉన్నాము,స్థానిక ఎమ్మెల్యే మాకు ముఖ్యం,వైద్యశాఖ మంత్రి నుండి అధికారుల వరకు అవసరమైతే ముఖ్యమంత్రి వరకు సమస్యను మాఫీ చేసుకోగల సత్తా మాకు వుంది .మీరు ఏమి వ్రాతలు వ్రాసుకుంటారో వ్రాసుకోమంటూ మీడియా మిత్రులను బెదిరింపులకు గురిచేస్తూ మేము తలుచుకుంటే మీ మీడియా లో నుండి మిమ్మల్ని విధు ల నుండి తొలగించ గల సత్తా వుంది.అధికార పార్టీ నాయకులతో పెట్టుకొంటే అంతే సంగతులు అంటూ బెదిరించడంతో పాటు, మల్లెల కృష్ణారెడ్డి మా షాపులో అసలు మందులే కొనలేదు అని సాక్ష్యాలు పుట్టించగల సత్తా మాకు వుంది,అని ఒకసారి,ఎప్పుడో నాలుగునెలల క్రితం కొన్నాడ ని ఒకసారి,మల్లెల కృష్ణారెడ్డి మా ఖాతా దారుడు అని ఒకసారి, పొంతన లేని వాదనలు వినిపిస్తూ అధికారంలో వున్నాము,మీడియా వాళ్ళు చూసి చూడనట్లు పోతు వుండాలని, చట్టం,ధర్మం,న్యాయం అంటూ పోతే మీడియా లో పనిచేయలేని పరిస్థితులు వస్తాయని హితబోధచేస్తు నిర్లక్ష్యంగా, నిర్భయంగా మాట్లాడుతున్న సమయంలో అక్కడ చూస్తున్న ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేశారు. ప్రజల మాన ప్రాణాల తో చెలగాటం ఆడు తున్న పట్టించుకునే వారు లేరు. అలాగే ఆత్మకూరులో భూములు, మాఫియా, ఇసుక, మాఫియా,నాటు సారా, మాఫియా, మినర ల్ వాటర్ పేరుతో దోపిడీ మాఫియా,కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం, మాఫియా, దొంగ తనాలు, దోపిడీలతో పాటు ప్రజల ప్రాణాలతో, చెలగాటం ఆడుతున్న మందుల షాపులు, రాజకీయ, అధికార పార్టీ నాయకుల అండదండ లు ఉన్నా యని చెప్పుకుంటూ ధైర్యంతో మాఫియా డాన్లు విచ్చలవిడి గా రాజకీయ తెర చాటున అక్రమ ముగా ప్రజా ధనాన్ని దోచుకుంటు న్న మాఫియాను అరికట్టే స్థితిలో అధికారులు స్పందించడం లేదంటే అధికారుల వైఫల్యమే కారణమా? లేక రాజకీయ నాయకుల అండ దండలు ఉన్నాయని అనుమానం వ్యక్తం అవుతుందని స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఈ సంఘటన పైన,ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపడతారా?లేక అధికార పార్టీ అండదండలు తో సమస్యను నీటుగారుస్తారా?అనే సందేహంతో స్థానిక ప్రజలు వుత్కంట తో వున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ చేపడితే ప్రభుత్వం నిబద్దతతో ప్రజల కోసం పనిచేస్తుం దని, అలాకాకుండా రాజకీయ, ధన బలంతో సమస్యను నీరు గారిస్తే ఈ ప్రభుత్వం మీద ప్రజలలో విశ్వాసం కోల్పోవడం ఖాయమని స్థానిక ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ అధికారుల స్పందన ఎలా వుంటుందో వేచి చూడాలి అని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# ముఖ్యమంత్రి జగన్ మరో డ్రామాకి పూనుకున్నాడు

### అధికారం చేతుల్లో పెట్టుకొని... సీమ గర్జన ఏమిటి?

### రాయలసీమ ప్రజలను మోసం చేయడానికే ఈ సీమ గర్జన



ఆదోని, డిసెంబర్ 2 తెలుగు ప్రభ (క్రైమ్) : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అధికారంలో ఉండి సీమ ప్రజలు మోసం చేయడానికి జగన్ సీమ గర్జన అనే మరో డ్రామాకి తెర తీశాడని ఆదోని టిడిపి మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆమె నివాసంలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో రాయలసీమ లోని వైస్సార్సీపీ నాయకులు మరియు ఎమ్మెల్యేలు రాయలసీమ ప్రజలను మోసం చేయడానికి మరొక డ్రామా కు తెర లేపారు అన్నారు.మీరు అధికారం లో ఉండి మీరు గర్జనలు చేయటం ఏమిటి అన్నారు.ప్రతిపక్షాలు విపక్షాలు చేస్తే సరి గాని అధికారం లో మీరు ఉండి సీమ గర్జన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నా మన్నారు ఎందుకు సీమ గర్జన అలాగే ఎవరి కోసం చెప్పాలన్నారు. సీమలో పెండిగ్ ప్రాజెక్టుల కోసం సిద్దేశ్వరం గుండ్రేవుల పెట్నికోట రిజర్వాయర్ కోసం మీ సీమ గర్జన అన్నారు. సీమలో వలసలు కరువుల నివారణకు మీ సీమ గర్జన అని ఆమె ఎద్దేవా చేశారు. సీమలో రైతుల అలాగే నిరుద్యోగుల ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఆపటానికి సీమ గర్జన.మాహక్కు శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం సీమలో రాజధానికి కోసం సీమగర్జన ఉండదు.విశ్వవిద్యాలయాలు రాయలసీమ నుండి ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నందున సీమ గర్జనని అన్నారు. అలాగే విభజన చట్టంలో ఉన్న రైల్వేజోన్ గుంతకల్లుకి,కడపకు ఉక్కు పరిశ్రమ తరలిపోతున్నందుకా ఈ గర్జనఅన్నమయ్య ప్రాజెక్టు తెగి 79 మంది చనిపోతే పట్టించుకోలేని ముఖ్యమంత్రి అన్నారు. సీమలో పరిశ్రమలు పెట్టాలని నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగా లు కల్పించాలని అన్నారు. ముఖ్యంగా సీమలో రోడ్లు సరిగా ల్యాక ఏపిస్ఆర్టిసి వారు బస్సులు నిలిపివేస్తే పట్టించుకోకు న్నట్లు పాలను తాగిస్తున్నావు. సీమలో నీళ్ల నిధులు నియమకాల హక్కులకై సాధించటం కోసం సీమగర్జన చేస్తున్నారా.సీమ జిల్లా లో ఎంతో మంది రైతు లు పత్తి విత్తనాలు తో మోసపోయారు. పంటలు సరిగా పండక గిట్టుబాటు ధర లేక అల్లాడి పోతున్నారని అన్నారు . అదేవిదంగా రైతకూలీలు పనులు లేక వలస పోతున్న పట్టించు కోవడం లేదు. అధిక వర్షాలు తో ఎంతో మంది రైతు లు నష్టపోయారు.

ఇప్పటికైనా రాయలసీమ వైస్సార్సీపీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యేలు.అందరు కూడా రాయలసీమ అభివృద్ధి కై పాటు పడితే బాగుంటుంది. లేక పోతే అదే సీమ ప్రజలు మీపై తిరుగుబాటు చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు.

# పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి గుమ్మనూరు



దేవనకొండ, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : పార్టీలకతీతంగా కుల మత భేదాలు లేకుండా వైసిపి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తుందని రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మండలంలోని అలారుదిన్నె గ్రామంలో నిర్వహించారు. ముందుగా మంత్రివర్యులు గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న సచివాలయ సేవల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత భవనాలైన సచివాలయం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. నిర్ణీత గడువులోపు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తు న్నాయి అన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబు దారి తనతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి అన్నారు. మంత్రి వర్యులు గ్రామంలో ఇంటి ఇంటికి నేరుగా వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వారి ఇంటికి చేకూరుస్తున్న లబ్ధి గురించి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే, వారి వివరాలు సేకరించి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, వాలంటీర్లకు మరియు సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామంలో పర్యటిస్తుండగా గ్రామస్తులు త్రాగునీటి, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్య ఉందని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే మంత్రివర్యులు స్పందించి సిసి రోడు, డ్రైనేజ్ కోసం అలారు దీన్నే గ్రామానికి రూ 15.00 లక్షల రూపాయలను మంజూరు చేశారు. వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు ,గుమ్మనూరు నారాయణ స్వామి, ఎంపీడీవో గౌరీ దేవి, వ్యవసాయ అధికారి సురేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ మురళీమోహన్,ఏ.పి.ఓ కృష్ణమూర్తి, ఏ.పి.ఎం రమేష్, జడ్పీటీసీ కిట్టు, ఎంపీపీ భర్త లుమాంబా, ఎంపీటీసీ లక్ష్మీ దేవి, సర్పంచ్ మల్లయ్య, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, మండల వైసీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, నిరజల్ రెడ్డి, దివాకర్ నాయుడు, మోహన్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి,,రాజన్న, రామచంద్ర, చంద్రన్న, నరసింహస్వామి, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



## జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సీపీఐ జిల్లా నాయకులు రఘు రామ్మూర్తి



నందికొట్కూరు రూరల్, డిసెంబర్ 2 (తెలుగుప్రభ) : ఇటీవల జగన్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో చేపట్టిన గృహ నిర్మాణలో కనీస వసతులు లేక లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారాని సీపీఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి ప్రభుత్వానికి అధికారులకు పట్టదా అంటూ విమర్శించారు. శుక్రవారం నందికొట్కూరు లో కొణిదెల రోడ్డులో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గృహాలను, వాటికి కల్పించిన మౌలిక వసతులను సిపిఐ నాయకులు పరిశీలించారు. అనంతరం సీపీఐ జిల్లా నాయకులు రఘురామ మూర్తి మాట్లాడుతూ సాక్షాత్తు గొప్పగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేరుతో జరుగుతున్న ఇళ్ల నిర్మాణలబ్ధి దారులకు కనీస వసతులు కరువై నిర్మాణంలు పెరు భారంగా మారిపోయాయని విమర్శించారు. లబ్ధి దారులకు పట్టాలు కేటాయించి ఇళ్ళ నిర్మాణానికి సంభందించిన రోడ్లు డ్రానేజ్, విద్యుత్ దీపాలు,మంచి నీటి వసతి కల్పించడంలో సైతం ప్రభుత్వం ఘోరంగా విఫలం అయేందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కేటాయించి లక్ష 80 వేలు పునాదులు, బేస్మెంట్,వరకే సరిపోతుందని నిర్మాణాలు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నించారు. జగనన్న పక్క గృహాల లబ్ది దారులకు గృహ నిర్మాణం భారం తగ్గాలంటే ప్రభుత్వం వెంటనే ప్రతి లబ్దిదారులకు 7 లక్షలు పట్టణ ప్రాంతంలో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శేషన్న, ఏఐటీయూసీ పట్టణ నాయకులు ఎన్ రాముడు, బోయ జగదీష్ బి ప్రతాప్, ఎస్ ముత్తు జావాలి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జలకళ రైతులకు వరం



దేవనకొండ, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : వైఎస్సార్ జలకళ పథకం రైతులకు వరం అని రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని కరివేముల గ్రామంలో వైయస్సార్ ఉచిత జలకళ పథకాన్ని తెలుగు అంజనేయ అనే రైతు పొలంలో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం గత మూడేళ్లుగా పంటల బీమా అందించిందన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రాయితీ ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించి రైతుల కు ట్రాక్టర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతాంగ అభివృద్ధి వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి పద్మావతి, ఎంపీడీవో గౌరీ దేవి, ఏపీవో కృష్ణమూర్తి,మండల జడ్పిటిసి కిట్టు, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి నాయకులు నిజాలు రెడ్డి, మోహన్ రెడ్డి, దివాకర్ నాయుడు,జలకళ కాంట్రాక్టర్ హనుమంత రెడ్డి,ఈసీ రంగస్వామి, టి.ఏ పరీదప్ప, వెంకప్ప, మహేష్,నాయక్,వెంకటేష్, ఎల్ కె శీను,వీరేష్, తెలుగు శీను,మదన్ మోహన్ రెడ్డి,రామచంద్ర,రాజన్న, చంద్రన్న,గుండు రంగస్వామి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## గుడిగంట దొంగలించిన నిందితులు అరెస్టు



గూడూరు, డిసెంబర్ 2, (తెలుగు ప్రభ): గూడూరు మండలం పొన్నాకల్ గ్రామంలో ఇటీవల శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వెలుపల గల జయ గంటను దొంగలించిన ఇద్దరూ నిందితులను గూడూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరణ ప్రకారం గత మూడు రోజుల క్రితం పొన్నకల్ గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన గుడి గంటను దొంగలించారు. స్థానిక గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం గూడూరు పట్టణ శివారులో అనుమానితులుగా తిరుగుచున్న బోయ సంజన్న, బోయ రంగస్వామిని పట్టుకుని విచారిస్తుండగా వారు వద్ద నుండి ముక్కలుగా చేసిన గంటను గుర్తించారు. దీంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు. మరో నిందితుడు సుంకన్న పరారిలో ఉన్నారని త్వరలో వారిని కూడా పట్టుకొని రిమాండుకు తరలిస్తామని వారన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పని



దేవనకొండ, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తామని డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి,ఏ.పి.డి పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం దేవనకొండ సి.ఎల్.ఆర్.సి భవనంలో క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవనకొండ , పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, ఆస్పరి, కోడుమూరు మండలాల ఏ.పి.ఓలు,టి.ఏ,ఈ.సీ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులు కల్పించాలని వలసలు నివారించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి కూలీకి రోజుకు 257 రూపాయలు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొలతల ప్రకారం పని చేయించాలని తెలిపారు. హౌసింగ్ కింద మంజూరు అయిన లబ్ధిదారులు స్టేజ్ వారీగా 90 రోజుల మస్టర్ వేయాలని వేయాలని సూచించారు.2023 మార్చి నాటికి ప్రతి కుంటుంబం 100 రోజుల పనులు పూర్తి చేసుకొనే విధంగా పనులు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దేవనకొండ, పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, ఆస్పరి, కోడుమూరు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం



దేవనకొండ, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో కర్ణాటక అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ భూపాలుడు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోటకొండకు చెందిన చెన్నకేశవులు, ముక్కెర వెంకటేశ్వర్లు,చిట్యాల తిప్పయ్య, కృష్ణగిరి మండలం ఆగవేలి ఎరుకల పెద్దమద్దిలేటి అనే నలుగురు వ్యక్తులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒరిజినల్ ఛాయిస్ టెట్రా 288 ప్యాకెట్లను అక్రమంగా విక్రయిస్తుండగా దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్టు తెలిపారు. సిబ్బంది చంద్రశేఖర్ రాజు, దస్తగిరి, మహేష్, ప్రతాప్ పాల్గొన్నారు.




## ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న వైద్యులు

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ వ్యర్థ పదార్థాల అధ్యయన సంస్థ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర ఇన్స్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , ఐ పి ఎల్ ఎ సంస్థల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 12వ అంతర్జాతీయ వ్యర్థ పదార్థాల సుస్థిర నిర్వహణ సదస్సులో శుక్రవారం కార్యక్రమంలో ఉత్తమ వైద్య సేవలకు అందించిన ప్రతిష్టాత్మకమైన ఐకాన్ పురస్కారాలలో నంద్యాల కిడ్నీ సెంటర్ ద్వారా గత 12 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ భార్గవ వర్ధన రెడ్డికి అత్యుత్తమ వైద్య సేవ పురస్కారం, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ ఈశ్వరి నిర్వహిస్తున్న నయన నేత్ర మరియు దంత ఆసుపత్రికి ఉత్తమ సేవలందించిన ఆసుపత్రిగా, అత్యున్నత వైద్య నైపుణ్య పురస్కారం ప్రముఖ రేడియాలజీ నిపుణులు డాక్టర్ పనిల్ కుమార్‌కు తిరుపతి అంతర్జాతీయ సదస్సు ముగింపు ఉత్సవంలో అందజేశారు. అంతర్జాతీయ వైద్య సంఘం కోశాధికారి, మాజీ జాతీయ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి వాన్ ఖేడ్ ఖర్, అంతర్జాతీయ సదస్సు నిర్వహణ చైర్మన్, కలకత్తా జాదవ్ పూర్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ సాదన్ కుమార్ ఘోష్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఈ పురస్కారాల లో భాగంగా శాలువా, పురస్కార జ్ఞాపిక , ప్రశంసా పత్రం, బంగారు పతకం అందించి ఘనంగా సత్కరించారు.

# కోట్ల దిగజారి మాట్లాడటం తగదు

- కోట్లపై ఘాటు వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు బి.వై. రామయ్య
- కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు జిల్లాకు ఏం చేశారు?
- సోమిశెట్టి నోరు అదుపులో పెట్టుకో అంటూ హెచ్చరిక
- టీడీపీ నేతలు కర్నూలు అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- 5న రాయలసీమ గర్జన, 7న జయహో బిసి మహాసభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




కర్నూలు, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): మాజీ కేంద్ర రైల్వే సహాయ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి రాజకీయాల కోసం దిగజారి మాట్లాడటం తగదని వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై. రామయ్య సూచించారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బి.వై. రామయ్య మాట్లాడుతూ జిల్లాలో విలువలతో రాజకీయాలు చేస్తారనే కోట్ల కుటుంబంపై ప్రజల్లో మంచి అభిప్రాయం, గౌరవం ఉండేదని, కానీ మోసం, వెన్నుపోటు, దగ రాజకీయాలకు కేరాఫ్ అయిన తెలుగుదేశం పార్టీలో ఎప్పుడైతే కోట్ల కుటుంబం చేరిందో అప్పటి నుంచి దిగజారుడు రాజకీయాలు మొదలెట్టారని మండిపడ్డారు. చంద్రబాబు లాగే కోట్ల అబద్ధాలు చెప్పడం బాగా నేర్చుకున్నారని ఎద్దేవా చేశారు. కోట్ల విజయభాస్కర రెడ్డి ఎప్పుడూ కూడా ఇలా దిగజారి మాట్లాడలేదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి పదవిలో ఉండి ఉమ్మడి జిల్లాకు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. కోట్ల కుటుంబం జిల్లాకు కె.సి. కెనాల్ తప్ప చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల ముందు టిడిపి తూతూమంత్రంగా గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులకు జిఓలు ఇచ్చి నిధులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైయస్ఆర్ సిపి వచ్చాకే వాటికి మహర్దశ లభించిందన్నారు. పశ్చిమ ప్రాంతంలో కరువు తగ్గి ఉపాధి కల్పించి అభివృద్ధి చేసింది వైసిపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు రైతుల ద్రోహి అంటూ మాట్లాడిన కోట్ల ప్రస్తుతం బాబు జపం చేస్తూ దిగజారిపోయారని విమర్శించారు. వయస్సులో చిన్నవాడైనా నాడు నేడు మనబడి, అర్బన్ హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు వంటి విప్లవాత్మక సంస్కరణలతో అవినీతి రహితంగా పథకాలకు జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ఫలితంగా జగన్ సభలకు ప్రజలు లక్షల్లో హాజరు అవుతున్నారన్నారు. వైయస్ కుటుంబం పాలన చేస్తున్నప్పుడే ప్రకృతి సహకరిస్తుందని చెప్పడానికి గత నాలుగేళ్లే నిదర్శనం అన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, నోరు మూసుకోకపోతే గుట్టు విప్పాతామంటూ హెచ్చరించారు. జిల్లాలో అన్ని ఎమ్మెల్యే, ఎంపి, జెడ్పీటీసీ, ఎంపిటిసి, మున్సిపాలిటీలు, వార్డు సభ్యులు ప్రతిదీ వైయస్ఆర్ సిపి క్లిన్ స్విప్ చేసిందనేది గుర్తుంచుకోని మాట్లాడాలని హితవు పలికారు. పవన్ కళ్యాణ్ కు పార్టీ గుర్తు, జెండా, ఎజెండా ఆయనకే తెలియదని, అవన్నీ టిడిపి ఆఫీస్ నుంచి వచ్చాకే ఆయన మాట్లడతాని విమర్శించారు. కర్నూలు న్యాయరాజధాని విషయంలో బిజెపి రెండు నాలుకల ధోరణి మానుకోవాలని, అమరావతిలో అమరావతికి, కర్నూలులో కర్నూలుకు మద్దతు ఇస్తున్నట్లు చెప్తు ప్రజలకు తప్పుదోవ పట్టిస్తుండటం బిజెపికే చెల్లిందన్నారు. న్యాయరాజధానికి మద్దతు ఇవ్వని పార్టీలు అభివృద్ధి నిరోధులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. బిసి సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చింది సిఎం జగనేనని పేర్కొన్నారు. అనంతరం ఈ నెల 5న ఉదయం 10 గంటలకు ఎస్టిబిసి గ్రౌండ్‌లో జెఎసి ఆధ్వర్యంలో జరగనున్న సీమ గర్జనకు సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించి, దానికి వైయస్ఆర్ సిపి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఈ నెల 7న ఉదయం 9 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జయహో బిసి మహాసభ గోడపత్రికలు ఆవిష్కరించి, ఈ సభకు బిసిలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో వైయస్ఆర్ సిపి నగర అధ్యక్షురాలు సితర సత్యనారాయణమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్. మద్దయ్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, జిల్లా వ్యవహాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, బి.సి. కార్పొరేషన్ డైరెక్టర్స్ ఎన్.గోపాల్ రెడ్డి, సాయి, కర్నూలు నియేజకవర్గ పరిశీలకులు క్ర హర్ష వర్ధన్ రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి దేవుపూజ ధనుంజయ ఆచారి, నాయకులు బత్తుల లక్ష్మ య్య, బంగారు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ బీసీ కళాశాల మైదానంను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

- 5న రాయలసీమ లక్ష గర్జన కార్యక్రమం
- ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలి
- భద్రతా ఏర్పాట్లపై ఆరా తీసి పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సూచనలు, సలహాలు



కర్నూలు బ్యూరో, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): డిసెంబర్ 5న కర్నూలులో రాయలసీమ లక్ష గర్జన కు తలపెట్టిన కార్యక్రమం సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్ శుక్రవారం కర్నూలు నగరంలోని బహిరంగ సభ , పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి వికేంద్రీకరణకు మద్దతుగా రాయలసీమలో హైకోర్టు కోసం కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటుపై పరిపాలన వికేంద్రీకరణ పేరుతో కర్నూలు నగరానికి న్యాయ రాజధాని ప్రకటించడం జరిగింది. మూడు రాజధానులకు మద్దతుగా డిసెంబర్ 5న కర్నూలు నగరంలోని ఎస్టీ బీసీ మైదానంలో జరగబోయే రాయలసీమ లక్ష గర్జన కార్యక్రమం గురించి జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుండి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏయే రూట్‌లలో రావాలి, వాహనాలలో వచ్చిన వారు ఆ వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో పోలీసు అధికారులకు పలు సూచనలు, సలహాలను జిల్లా ఎస్పీ తెలియజేశారు. భారీగా జనం తరలి రానుండడంతో వాహనాలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా కర్నూలు ఎస్టీబిసి కళాశాల, సుంకేశుల రోడ్డు లో ఉన్న సెయింట్ జోసఫ్ కళాశాల, ఎపిఎస్పీ 2వ బెటాలియన్, కర్నూలు మెడికల్ కళాశాల, జిల్లా పరిషత్ , ఎగ్జిబిషన్ గ్రౌండ్, కోల్స్ కళాశాల మైదానాలలో పార్కింగ్ స్థలాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. జిల్లా ఎస్పీ వెంట సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, అడిషనల్ ఎస్పీలు డి. ప్రసాద్, జి.నాగబాబు, కర్నూలు పట్టణ డిఎస్పీ కెవి మహేష్, సిఐలు శ్రీనివాసులు, ఎస్ఐలు ఉన్నారు.



## మహిళా సంక్షేమానికి పెద్దపీట

**ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి**

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ కు వచ్చినాయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట బాలికల బిసి గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ప్రాంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థినీల ఇబ్బందులను దృష్టిలో ఇంచుకొనే ఈ గురుకుల పాఠశాలను ప్రాంభించామని ఇది పిల్లల ఉన్నతికి ఉపయోగకరంగా ఉంటుందని తల్లిదండ్రులతో అన్నారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 2, 3, 17 వ వార్డులో ఇండ్లకు తిరిగి కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందిన పతకాలను వివరించారు. అలాగే ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాల గురుంచి ప్రజలకు వివరించారు. అనంతరం పట్టణంలోని ఫ్లై ఓవర్ నుండి జాతీయరహదారి వరకు 9.70 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నాలుగు వరుసల రోడ్డును ప్రారంభించారు. అనంతరం జాతీయరహదారి వరకు మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో అడుగడుగునా మంత్రికి ప్రజలు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు మాజీ ఎంపీపీ శ్రీరాములు, కేశవయ్య గౌడ్, దినేష్ గౌడ్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.



## జీవో నెంబర్ 53ను రద్దు చేయాలి

ఆస్పరి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ) : జీవో నెంబర్ 53ను వెంటనే రద్దు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది, ఎమ్మార్పీఎస్ నాయకులు బీటెక్ వీరభద్ర, వసంత కుమారులు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దళితులకు దక్కాల్సినటువంటి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారు మళ్లించి దళితుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. 53 కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి జీవో 53ను రద్దు అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రమణ బాబుకు వినిత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల కన్వీనర్ భరత్, దోసకాయ ఈరన్న, హరి, నరసప్ప, రమేష్, పరమేశు, హనుమన్న, తదితరులు పాల్గొన్నారు.




## ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి చూపాలి

**చీఫ్ సెక్రటరీ డా.జవహర్ రెడ్డి**

కర్నూలు, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి చూపా లని చీఫ్ సెక్రటరీ డా.జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాల యం నుంచి హౌసింగ్, ప్రయారిటీ భవనాలు, హెల్త్ మరియు స్పందన తదితర అంశాల పై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రౌండింగ్ కాని ఇళ్లు ఇంకా ఏవైనా ఉంటే త్వరగా మొదలు పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి శనివారం హౌసింగ్ రోజుగా ప్రతిపాదించిందని జిల్లా కలెక్టర్లు అందరూ వారి వారి జిల్లాలో ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించి ఇళ్ల నిర్మాణాల పనులలో పురోగతి సాధించాలని అన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు సంబంధించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంకా మొదలు పెట్టనివి ఎన్ని ఉన్నాయి, ఎన్ని పూర్తైనాయి, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. హెల్త్ కి సంబంధించి హై రిస్క్ చేస్తున్న ప్రెగ్నెన్సీ తో ఉన్న ఏ ఒక్క మహిళ కూడ మరణించకుండా వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను శ్రద్ధతో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ లు అందరూ వారి పరిధిలో ఉన్న జిల్లా వైద్య అధికారులకు ఆదేశాలు జారీచేయాలని అన్నారు. గర్భవతులు ఆసుపత్రిలో రిజిస్టర్ చేసుకున్నప్పటి నుండి వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని, హై రిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలను ప్రసవానికి వారం రోజులు ముందుగానే ఆస్పత్రిలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎమ్ హెచ్ఓ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అలాగే నీటికి సంబంధించిన పథకాల గురించి కూడ మ్యాప్ తయారు చేసి ఇవ్వాలని ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, సిపిఓ అప్పలకొండ, ప్రొబేషనరీ డెప్యూటీ కలెక్టర్లు ఎన్.మనోజ్ రెడ్డి, జి.వి.రమణ కాంత్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నాటుసారా, అక్రమ మద్యంపై విస్తృత దాడులు

కర్నూలు, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): అక్రమంగా నాటుసారా తయారీ, నిల్వ, అక్రమ మద్యం, అక్రమ రవాణా, అమ్మకాలపై జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్ ఆదేశాల మేరకు గత నెల రోజులుగా జిల్లా పోలీసు యంత్రాంగం, సెబ్ అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు, సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విస్తృతంగా దాడులు చేశారని సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ శుక్రవారం ఒక ప్రకటనలో వివరాలను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూలనకు జిల్లా పోలీసులు సమిష్టిగా నాటుసారా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. నాటుసారా తయారుచేసే 14 గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.



**నవంబర్‌లో విస్తృత దాడులు**

నాటుసారాపై విస్తృతంగా దాడులు. నాటు సారాపై 62 కేసులు, 65 మంది అరెస్టు, 851 లీటర్ల నాటుసారా సీజ్, 4,325 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం, 2,660 కేజిల బెల్లం సీజ్, 1 బెల్లం వ్యాపారి అరెస్టు, 6 వాహనాలు సీజ్ చేయడం జరిగింది.

**అక్రమ(తెలంగాణ, కర్ణాటక) మద్యం రవాణాపై దాడులు...**

అక్రమ మద్యం పై 128 కేసులు, 150 మంది అరెస్టు , 2,339 లీటర్ల మద్యం సీజ్, 27 వాహనాలు సీజ్. నాటు సారా పై 16 మందిని బైండోవర్ చేయడం జరిగింది. అక్రమ మద్యం పై 26 మందిని బైండోవర్ చేయడం జరిగింది. (బ్రీచ్ ఆఫ్ బాండ్) షరతులను ఉల్లంఘించిన ముగ్గురి పై బాండ్లు జప్తు చేసి రూ. 68 వేలు జరిమానా విధించడం జరిగింది. నాటుసారాపై విస్తృతంగా గ్రామాలలో ఆర్ స్ఐ, 12 మంది స్పెషల్ పార్టీ పోలీసులచే దాడులు చేస్తున్నామన్నారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే అక్రమ నాటుసారా తయారీ, అక్రమంగా మద్యం రవాణా, విక్రయాలకు పలుమార్లు పాల్పడే వ్యక్తులపై పిడి యాక్టులు కూడా నమోదు చేయడం జరుగుతుందని సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్ ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రతి గ్రామంలోనూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



జూపాడుబంగ్లా, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలో శుక్రవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ టిడిపి పార్టీ తలపెట్టిన కార్యక్రమములో భాగంగా స్థానిక టిడిపి నాయకులు నియోజకవర్గ అధికారప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, జూపాడు బంగ్లా మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, తర్తూర్ రమణారెడ్డి, లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, శివ రామిరెడ్డి, సంపత్ యాదవ్, డిసి గిరి, పిక్కిరి శ్రీనివాసులు, ఉషనయ్య గౌడ్, రవి కుమార్ యాదవ్, వీరారెడ్డి, షాలు ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో రేషన్ దుకాణంలో బియ్యంతో పాటు సంక్రాంతి క్రిస్మస్ కానుక రంజాన్ తోపాలను అందించే వారమన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యుత్, బస్ చార్జీలు, అమాంతం పెంచేసి ప్రజలపై ఆర్థిక భారం మోపారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. రైతులుతాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం

**10 లక్షలు అస్తి నష్టం**

ఎమ్మిగనూరు, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణం శిల్పా ఎస్టేట్ లో విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. శుక్రవారం సాయంకాలం 5 గంటల సమయంలో శిల్పా ఎస్టేట్ లో అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్న బాంబే జ్యూవెలరీ షాపు యజమాని ఎం అయుబ్ బేగ్ డుప్లెక్స్ ఇంటి లో అగ్ని ప్రమాదం సంభవించడంతో దాదాపు 10 లక్షలు అస్తి నష్టం జరిగింది. ఆయుబ్ షాపు వెళ్లారు .ఇంటి లో కుటుంబ సభ్యులు ఉన్నారు.ఉన్నట్టు పై అంతస్తు లో హోమ్ థియేటర్ గది నుండి కరెంట్ వైర్లు కాలిన వాసన వచ్చాయి. అలాగే డోర్ ,కిటికిలలో పొగ వ్యాపించింది. దీంతో కుటుంబ సభ్యులు భయంతో బయటికి వచ్చారు.స్పందించిన స్థానికులు అగ్ని మాపక సిబ్బంది కు సమాచారం ఇచ్చారు. ఫైర్ స్టేషన్ అధికారి ,సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.దీంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తో పాటు స్నేహితులు,కుటుంబ సభ్యులు స్పందించి మంటలను అదుపు చేయడానికి కృషి చేశారు. ఇంటి టాప్ కు పిఒపి లో గాని లేక హోమ్ థియేటర్ లో కానీ విద్యుత్ వైర్లు షాట్ సర్క్యూట్ ఆయి మంటలు వచ్చి ఉండవచ్చునని భావిస్తున్నారు. హోమ్ థియేటర్ గది పూర్తిగా అగ్నికు ఆహుతి అయింది. హాల్ లోని పిఒపి ,గ్రిల్ గ్లాసు దెబ్బతిని పనికి రాకుండా పోయాయి. విద్యుత్ అధికారులు కరెంట్ కనెక్షన్ కట్ చేసి ప్రమాదాన్ని నివారించారు.

# కోటి ఆశలు... కృష్ణమ్మ నీటిపైనే...

- అప్పుడు ఇప్పుడు అంటున్న జలవనరుల శాఖ
- ఆలస్యం ఎందుకన్నది ప్రశ్నార్థకమే
- నాలుగు నియోజకవర్గాల రైతుల ఎదురుచూపులు

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 2 (తెలుగు ప్రభ): నాలుగు నియోజకవర్గాల రైతుల కోటి ఆశలు కృష్ణమ్మ నీటిపైనే ఆధార పడ్డాయి. ఎనిమిది సంవత్సరాల నుండి పాలకులు అప్పుడు ఇప్పుడు అంటూ రైతులను ఉదరిస్తున్నారు.. గత ప్రభుత్వంలోనే నీటి తరలింపుకు పునాదిపడ్డ ముందుకు సాగలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికి నెరవేరలేదు. ఆలస్యానికి కారణమేందో అర్థం కాక ఎవరు మా ఆశలను నెరవేరుస్తారో తెలియక రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ప్రధాన అస్త్రంగా మార్చుకునేందుకు అధికార పార్టీ ఎదురుచూస్తున్నారన్నది కొందరి అభిప్రాయం.

**అప్పుడు ఇప్పుడు అంటున్న జనవనరుల శాఖ...**

68 చెరువులకు నీరు నింపే కార్యక్రమంలో భాగంగా హంద్రీ నీవా 90వ కిలోమీటర్ వద్ద అలంకొండ వద్ద పంప్ హౌస్ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ నుండి అల్లం కొండ సమీపంలోని పులిచెర్ల వద్ద ఎత్తిపోతల పథకం ని ఏర్పాటు చేశారు. దాదాపు 3,800 హెచ్పి సామర్థ్యం గల మోటార్లను బిగించి అక్కడి నుంచి చెరువులకు మూడు చానల్ల ద్వారా నీటిని పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దీని ద్వారా పత్తికొండ, క్రిష్ణగిరి, తుగ్గలి, ప్యాపిలి, వెల్దుర్తి, దేవనకొండ,





కల్లూరు, డోన్ మండలాల్లో సస్యశ్యామలము చేయనున్నారు. గత నెలలో ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు విజయవంతమైనట్లు తెలిపారు. ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయని అక్కడక్కడ పంటలు వేసి ఉండడంతో పనులకు ఆటంకం కలుగుతుందని వారు చెబుతున్నారు. ఈ విషయము గత సంవత్సర కాలం నుండి అధికారులు చెబుతూనే ఉన్నారంటూ రైతులు అంటున్నారు. అయితే ఆలస్యం కావడానికి ప్రధానమైన కారణం మరొకటి ఉంటుందని రైతుల అభిప్రాయపడుతున్నారు.

**ఆలస్యం ఎందుకన్నది ప్రశ్నార్థకమే...**

ఈ పథకం కోసం మొత్తం 186 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇప్పటికే 160 కోట్ల వరకు నిధులు మంజూరు చేశామని ఇప్పటి ప్రభుత్వం లెక్కలు చెబుతుంది. ఇంకా మిగిలింది 26 కోట్ల రూపాయల పనులు మాత్రమే అన్న మాట. కానీ ఇప్పటివరకు ఎప్పుడు నీరు విడుదల చేస్తామన్న తేదీ మాత్రం ఖరారు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నేటి విడుదల కార్యక్రమాన్ని ప్రధాన హస్తంగా మార్చు కొని నాలుగు నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు సాధించాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా ఉందంటూ కొందరు రైతుల అభిప్రాయపడుతున్నారు. అందుకే పనులు పూర్తయినా కూడా నతనడకన సాగేటట్లు చేస్తూ ఆలస్యం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించిన చెరువులు కు పంపిణీ చేయడానికి ఏమి అడ్డం ఉన్నదన్నది ప్రశ్నార్థకంగా మారింది. మూడు చానల్ల ద్వారా నీటిని పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని సిద్ధం చేశారు. కానీ విడుదలకు మాత్రం నోచుకోవడం లేదు.

**నాలుగు నియోజకవర్గాల రైతుల ఎదురుచూపులు ...**

వ్యవసాయం భారంగా మారుతున్న సమయంలో కృష్ణాజలాలు తమ పొలాలకు వస్తాయని అనుకుంటున్న రైతుల ఆశలను తీర్చేవారు ఎవరని వారు ఆశగా చూస్తున్నారు. మొత్తం 68 చెరువుల కింద దాదాపుగా 10 నుండి 15 వేల ఎకరాలలో భూమి సాగులోకి రానుంది. గత రెండు శాసనసభ ఎన్నికల సమయంలో చెరువులు నింపుతామని నేతలు ఇచ్చిన హామీ ఎప్పుడు నెరవేరుతుందో అని కళ్ళు కాయలు కాసేలా అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. ఈ ప్రభుత్వం సైతం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సర కాలంలో చెరువులను నింపే కార్యక్రమం పూర్తి చేస్తామని చెప్పినా ఇప్పటికీ నెరవేరలేదు. మరి వారి కల తీరేది ఎన్నడు, ఆ భూములు సాగులోకి వచ్చేది ఎన్నడు అన్నది వేచి చూడాల్సిందే.

## జనవరి నుంచి మారుతీ సుజుకి వాహనాలు ప్రియం

ముంబై, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): దేశీయ కార్ల తయారీదారు మారుతీ సుజుకి తన కస్టమర్లకు షాకిచ్చింది. వచ్చే ఏడాది జనవరి నుంచి కార్ల ధరలను భారీగా పెంచేందుకు యోచిస్తోంది. ప్రధానంగా ద్రవ్యోల్బణం, నియంత్రణ అవసరాల నిమిత్తం 2023, జనవరి నుంచి ధరల పెంపు ఉంటుందని శుక్రవారం ప్రకటించింది. అలాగే ఎలక్ట్రిక్ కాంపోనెంట్స్ కొరత డిసెంబరు కార్ల ఉత్పత్తిపై ప్రభావాన్ని చూపిస్తుందనే ఆందోళన వ్యక్తం చేసింది. అమ్మకాలు పెరుగుతున్నప్పటికీ, ఎలక్ట్రిక్ కాంపోనెంట్స్ కొరత కారణంగా దేశీయ మోడళ్ల ఉత్పత్తిపై ప్రభావం చూపుతోంది. ద్రవ్యోల్బణం, ఖర్చుల నియంత్రణ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ధరల పెరుగుదల 2023 జనవరిలో ఉంటుందని ప్రకటించింది. మోడల్‌ని బట్టి, ధర పెంపు ఉంటుందని ప్రకటించిన మారుతి పెంపు ఎంత శాతం అనేది ధృవీకరించలేదు.




నవంబర్ 2022లో మొత్తం అమ్మకాలలో 14 శాతం పెరుగుదల సాధించింది మారుతీ సుజుకి. గత ఏడాది ఇదే కాలంలో 1,39,18 యూనిట్లతో పోలిస్తే ఈ ఏడాది నవంబర్‌లో 1,59,044 యూనిట్లను విక్రయించింది. దేశీయ విక్రయాలు 1,35,055 యూనిట్లుగా ఉన్నాయి. కాంపాక్ట్ సెగ్మెంట్ (స్విఫ్ట్, సెలెరియో, ఇగ్నిస్, బాలెనో , డిజైర్) అమ్మకాలు గతేడాది నవంబర్‌లో 57,019 యూనిట్ల నుంచి 72,844 యూనిట్లకు పెరిగాయి. మిడ్‌సైజ్ సెడాన్ సియాజ్ అమ్మకాలు 1,554 యూనిట్లుగా ఉండగా, యుటిలిటీ వెహికల్ సెగ్మెంట్ (విటారా బ్రెజ్జా, ఎస్-క్రాస్, ఎర్టిగా) అమ్మకాలు ఈ ఏడాది నవంబర్‌లో 32,563 యూనిట్లకు పెరిగాయి.

# లాభాల జైత్రయాత్రకు బ్రేక్..

**18,700 దిగువకు నిఫ్టీ!**

ముంబై, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస ఎనిమిది రోజుల లాభాల నుంచి శుక్రవారం విరామం తీసుకున్నాయి. ఉదయమే నష్టాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరోవైపు వరుస లాభాల నేపథ్యంలో గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాలను స్వీకరించారు. మరోవైపు ఆటో, బ్యాంకింగ్ వంటి కీలక రంగాల్లో విక్రయాలు కూడా సూచీల కుంగుబాటుకు దోహదం చేశాయి. చివరకు సెన్సెక్స్ 415.69 పాయింట్ల నష్టంతో 62,868.50 వద్ద ముగిసింది. నిఫ్టీ 116.40 పాయింట్లు నష్టపోయి 18,696.10 వద్ద స్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.81.33 వద్ద నిలిచింది. సెన్సెక్స్30 సూచీలో 09 షేర్లు లాభపడ్డాయి. డాక్టర్ రెడ్డీస్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎంఅండ్ఎం, హెచ్‌యూఎల్, మారుతీ, నెస్లే ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్, ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, టీసీఎస్ షేర్లు నష్టపోయాయి.



తెలంగాణలో రూ.9,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అమరరాజా బ్యాటరీస్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకొంది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 1.06 శాతం పెరిగి రూ.652.60 వద్ద స్థిరపడింది. వీనస్ పైప్స్ షేరు ఈరోజు 5.10 శాతం పెరిగి రూ.715 వద్ద స్థిరపడింది. హిమాలయన్ ఫైనాన్స్ ఓపెన్ మార్కెట్‌లో 5 మిలియన్ల షేర్లను కొనుగోలు చేయడమే ర్యాలీకి కారణం. టాటా స్టీల్ గత నాలుగు రోజుల్లో 6 శాతానికి పైగా పెరిగి 3 నెలల గరిష్ఠానికి చేరింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఉక్కు ఎగుమతులపై సుంకాన్ని తొలగించిన విషయం తెలిసిందే. శుక్రవారం స్టాక్ ధర 1 శాతం పెరిగి రూ.111.95 వద్ద స్థిరపడింది. బ్లాక్ డీల్ ద్వారా 5 శాతం షేర్లు చేతులు మారిన నేపథ్యంలో పాలసీబజార్ మాతృసంస్థ పీబీ ఫిన్‌టెక్ షేరు ఇంట్రాడేలో 6 శాతానికి పైగా పెరిగింది. చివరకు 5.10 శాతం లాభంతో రూ.485.60 వద్ద ముగిసింది.

## యస్ బ్యాంక్‌లో వాటాలకు కార్లైల్‌కి గ్రీన్ సిగ్నల్




ముంబై, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): యస్ బ్యాంక్‌లో 9.99 శాతం వరకూ వాటాలు కొనుగోలు చేయడానికి ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజాలు ది కార్లైల్ గ్రూప్, యాడ్వెంట్‌లకు రిజర్వ్ బ్యాంక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యస్ బ్యాంక్‌లో రూ. 8,000 కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ఈ ఏడాది జూలైలో ఈ రెండు సంస్థలు ప్రతిపాదించాయి. నిబంధనల ప్రకారం బ్యాంక్‌లో 5 శాతానికి మించి వాటాలు తీసుకోవాలంటే ఆర్‌బీఐ అనుమతి తప్పనిసరి. కార్లైల్, యాడ్వెంట్ ప్రతిపాదనలపై రిజర్వ్ బ్యాంక్ రెండు వేర్వేరు లేఖల ద్వారా నవంబర్ 30న 'షరతులతో కూడిన ఆమోదం' తెలిపినట్లు బ్యాంక్ వెల్లడించింది.

# ఓలా ఎలక్ట్రిక్ బైక్.. ఊహించని అమ్మకాలు..

**మళ్లీ అదే సీన్ రిపీట్!**

న్యూఢిల్లీ, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): ప్రముఖ విద్యుత్తు ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ నవంబర్‌లో 20 వేల యూనిట్లను విక్రయించినట్లు ప్రకటించింది. పండుగ సీజన్ తర్వాత కూడా తమ విక్రయాలు జోరు ఏ మాత్రం తగ్గలేదని తెలిపింది. ఎలక్ట్రిక్ వాహనాలు జనాదరణ పొందుతున్న తరుణంలో ఓలా కంపెనీ విడుదల చేసిన ఈవీ బైకలు అమ్మకాలు విపరీతంగా జరుగుతున్నాయి. సేల్స్‌లో మరో సారి 20వేల మార్క్‌ను అందుకున్నట్లు ఓలా సహ వ్యవస్థాపకుడు సీఈఓ భవిష్ అగర్వాల్ ట్వీట్ చేశారు. కాగా గత అక్టోబర్‌లోనూ సేల్స్ 20 వేలు దాటాయంటూ ఓలా ప్రకటించిన సంగతి తెలిసిందే.

అందులో.. తమ ద్విచక్ర వాహన బ్రాండ్ మెరుగైన వృద్ధిని సాధించింది. స్కూటర్ మార్కెట్ వాటాలో 50 శాతం సొంతం చేసుకున్నాం. నవంబర్‌లో మా అమ్మకాలు మళ్లీ 20,000 యూనిట్లను దాటాయి. భారతదేశంలో అతిపెద్ద ఈవీ కంపెనీగా మార్చిన మా కస్టమర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు. జూన్ 2021లో 1,400 ఈవీల నుంచి ప్రస్తుతం 90 శాతం ఈవీ సెగ్మెంట్ షేర్ కలిగి ఉంది. 2025 చివరి నాటికి అన్ని 2వాట్స్ విభాగాలలో ఈవీలకు 100 శాతం షేర్ ఉండబోతోందని ట్వీట్ చేశారు.

నవంబర్‌లో ఎన్ని ఎలక్ట్రిక్ స్కూటర్లు అమ్ముడయ్యాయి అనే డేటాను ఓలా కంపెనీ స్పష్టంగా వెల్లడించలేదు. 20,000 యూనిట్లు అమ్మకాలను మరో సారి అందుకున్నట్లు మాత్రమే ప్రకటించింది. ఓలా ప్రస్తుతం భారత్‌లో ఎస్1 ఎయిర్, ఎస్1, ఎస్1 ప్రోల పేరుతో విక్రయాలు జరుపుతోంది. దీని ధరలు రూ. 84,999 నుంచి రూ. 1.39 లక్షలుగా ఉంది( ఎక్స్-షోరూమ్). వీటిలో ఎస్1 ప్రో ఒక సారి ఫుల్ చార్జింగ్‌తో 116కి.మీ.ఫర్‌అవర్ అత్యధిక వేగంతో 180కి.మీ వరకు ప్రయాణించగలదు.



# టెస్లా నుంచి హెవీ డ్యూటీ ఎలక్ట్రిక్ ట్రక్కు..

డెట్రాయిట్, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): అత్యాధునిక ఫీచర్లతో కూడిన విద్యుత్తు కార్లకు పెట్టింది పేరైన టెస్లా.. ఇక నుంచి భారీ వాణిజ్య వాహనాలను కూడా అందించనుంది. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ఈ వాహన తయారీ సంస్థ 2017లో సెమీ ట్రక్‌ను ఆవిష్కరించిన విషయం తెలిసిందే. 2019లో వీటి తయారీని ప్రారంభించింది. తాజాగా మూడు ట్రక్‌లను పెప్సికోకు అందజేసింది. నెవాడాలోని ఫ్యాక్టరీలో వీటిని పెప్సికోకు మస్క్ ఆధ్వర్యంలో అందజేశారు.

వీటిలో ఒకదాన్ని మస్క్ స్వయంగా ఫ్యాక్టరీలో అందరి ముందు నడిపి పరీక్షించారు. ఒక ట్రక్ తెల్ల రంగులో, మరొకటి పెప్సికో లోగోతో, మరోదాన్ని ఫ్రిటో-లే రంగులతో రూపొందించారు. ఈ సెమీ ట్రక్‌ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 37,000 కిలోల బరువుతో 800 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని మస్క్ తెలిపారు. వెనుక యాక్సిల్స్‌లో నాలుగు ఇండిపెండెంట్ మోటార్లను అమర్చారు. 20 సెకన్లలో 0-60ఎంపీహెచ్ వేగాన్ని అందుకుంటుంది. ఆటోమేటిక్ క్లచ్, రీజనరేటివ్ బ్రేకింగ్ వంటి ఫీచర్లు సైతం ఉన్నాయి. ధరను అధికారికంగా వెల్లడించలేదు. అయితే, 1,50,000 డాలర్లు ఖరీదు చేసే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పెప్సికో మొత్తం 100 ట్రక్కులకు ఆర్డర్ చేసింది. వాల్‌మార్ట్, ఫెడెక్స్ సహా మరికొన్ని కంపెనీలు కూడా వీటికోసం ఇప్పటికే ఆర్డర్ పెట్టినట్లు సమాచారం. 2024 నాటికి 50 వేల ట్రక్కులను తయారు చేయాలని టెస్లా ప్రణాళికలు రచిస్తోంది.



తటస్థ కర్బన ఉద్గారాల సరకుల రవాణా కోసం చేపట్టిన ప్రత్యేక ప్రాజెక్టులో పెప్సికో పాల్గొంటోంది. అందులో భాగంగా స్వచ్ఛ ఇంధన రవాణా సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు కాలిఫోర్నియా ఎయిర్ రిసోర్సెస్ బోర్డ్ 15.4 మిలియన్ డాలర్ల నిధులను సమకూరుస్తోంది. వీటిలో బ్యాటరీతో కూడిన 15 టెస్లా ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు; విద్యుత్తు, సహజవాయువుతో నడిచే పవర్ ట్రక్కులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. విద్యుత్తు ట్రక్కులపై 40 వేల డాలర్ల ట్యాక్స్ క్రెడిట్‌ను పొందేందుకు అమెరికా ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తోంది.

## విప్రో చేతికి ప్రముఖ స్టార్టప్ కంపెనీ




బెంగళూరు, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): పారిశ్రామిక ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) ఉత్పాదనల స్టార్టప్ సంస్థ లైన్‌క్రాఫ్ట్‌డాట్‌ఏఐ కొనుగోలు కోసం ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇండస్ట్రియల్ ఆటోమేషన్ రంగ సంస్థ విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ వెల్లడించింది. అయితే, ఇందుకోసం ఎంత వెచ్చిస్తున్నదీ వెల్లడించలేదు. తమ డిజిటల్ సర్వీసులను మరింత మెరుగుపర్చుకునేందుకు ఈ డీల్ తోడ్పడగలదని విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ సీఈవో ప్రతీక్ కుమార్ తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఆటోమేషన్‌లో అపార అనుభవం గల లైన్‌క్రాఫ్ట్.. తయారీ సంస్థలు నిర్వహణ సామర్థ్యాలను మెరుగుపర్చుకునేందుకు కావల్సిన తోడ్పాటును అందిస్తుంది.

## దేహాత్ రూ.486 కోట్లు సమీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): అగ్రిటెక్ స్టార్టప్ దేహాత్ రూ.486 కోట్ల నిధులను సమీకరించింది. సోఫినా వెంచర్స్, టెమసెక్‌తోపాటు ఇప్పటికే కంపెనీలో పెట్టుబడులు పెట్టిన ఆర్‌టీపీ గ్లోబల్ పార్ట్‌నర్స్, ప్రోసస్ వెంచర్స్, లైట్‌రాక్ ఇండియా ఈ మొత్తాన్ని సమకూర్చాయి.

కంపెనీ నిధులు సమీకరించడం గడిచిన రెండేళ్లలో ఇది మూడోసారి. 2012లో దేహాత్ ఏర్పాటైంది. 10,000లకు పైచిలుకు దేహాత్ సెంటర్స్ ద్వారా దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో 15 లక్షల మంది రైతులను డిజిటల్ వేదికగా కొనుగోలుదార్లతో అనుసంధానించింది.

## ఎన్ఎండీసీ నగర్నార్ ప్లాంటుకు బిడ్ల ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): ఎన్ఎండీసీకి చెందిన నాగర్నాల్ ఉక్కు ప్లాంటులో వ్యూ హాత్మక వాటాలను విక్రయించేందుకు కేంద్రం ప్రాథమికంగా బిడ్లను ఆహ్వానించింది. సందేహాలను సమర్పించేందుకు డిసెంబర్ 29, బిడ్లను దాఖలు చేసేందుకు 2023 జనవరి 27 ఆఖరు తేదీ అని దీపం తెలిపింది. చత్తీస్‌గఢ్‌లోని నగర్నార్‌లో ఎన్ఎండీసీ 3 మిలి యన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో ఎన్ఎండీసీ ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్‌ని ఏర్పాటు చేస్తోంది. దీన్ని ఎన్ఎండీసీ నుండి ఎన్ఎండీసీ స్టీల్‌గా విడగొట్టి, ఎక్స్చేంజీల్లో లిస్ట్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## రహస్యంగా ఐపీఓకి దరఖాస్తు చేసుకున్న తొలి కంపెనీ టాటా ప్లే!

ముంబై, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): ప్రి-ఫైలింగ్ మార్గాన ఐపీఓకి దరఖాస్తు చేసుకున్న తొలి కంపెనీగా టాటా ప్లే (గతంలో టాటా స్కై) నిలిచింది. నవంబరు 29న ఈ కంపెనీ రహస్యంగా సెబీకి పబ్లిక్ ఇష్యూకి సంబంధించిన ముసాయిదా పత్రాలను సమర్పించింది. పత్రికల్లో ప్రకటనల ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఐపీఓకి సంబంధించిన కొన్ని నిబంధనల్ని సెబీ గత నెలలోనే సవరించింది. అందులో భాగంగా కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి సంబంధించిన వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఐపీఓకి సంబంధించిన అన్ని అంశాల్లో కంపెనీకి స్పష్టత వచ్చే వరకు ఈ వివరాల్ని రహస్యంగా ఉంచొచ్చు. ముసాయిదా పత్రాలు కేవలం సెబీకి మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యామ్నాయ విధానాన్ని రహస్య ఫైలింగ్‌గా పేర్కొంటున్నారు. ఇది అమెరికాలో ఇప్పటికే అమల్లో ఉంది.




ఐపీఓ దరఖాస్తుపై సెబీ తమ పరిశీలనలను సంస్థకు తెలియజేస్తుంది. తదనుగుణంగా కంపెనీలు మార్పులు చేసి మరోసారి పత్రాలు సమర్పించాలి. అప్పుడు మాత్రం వివరాల్ని బహిర్గతం చేయాల్సి ఉంటుంది. ఐపీఓకి వెళ్లేందుకు కంపెనీలు కచ్చితంగా నిర్ణయించుకునే వరకు వ్యాపారపరమైన రహస్యాలు బహిర్గతం కాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే సెబీ ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై చాలా కంపెనీలు ఈ మార్గాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# షాకిచ్చిన బంగారం, వెండి ధరలు

న్యూఢిల్లీ, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): బంగారం వినియోగదారులకు షాక్.. వరుసగా మూడో రోజు మార్కెట్ లో బంగారం ధరలు పెరిగాయి. గత మూడ్రోజులుగా తగ్గుముఖం పట్టిన గోల్డ్ రేట్..ఇప్పుడు ఒక్కసారిగా పెరగడం మొదలైంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు వరుసగా పెరుగుతూ వస్తూనే ఉంది. శుక్రవారం ఏకంగా.. రూ.200 పెరగడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇక దేశ రాజధానిలోని న్యూఢిల్లీలో కూడా 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 53,330 కొనసాగుతుంది. 22 క్యారెట్ల బంగారంపై ధర రూ.100 పెరిగి, రూ.48,800గా ఉంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 48,800 ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 53,330గా ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్స్ బంగాంర ధర రూ. 48,750 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 53,180గా కొనసాగుతోంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 48,750 కాగా, 24 క్యారెట్స్ గోల్డ్ రేట్ రూ. 53,180గా ఉంది.



వెండి ధరల విషయానికి వస్తే.. వెండి ధరరలు కూడా బంగారం బాటలోనే కొనసాగుతున్నాయి. వెండి ధరల్లో పెరుగుదల కనిపించింది. వరుసగా రెండు రోజుల పాటు వెండి ధరల్లో పెరుగుదల కనిపించింది. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో వెండి ధరలు పెరిగాయి. దేశరాజధాని న్యూఢిల్లీలో కిలో వెండి ధర రూ. 63,600, ముంబైలో రూ. 63,600గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 69,800, విజయవాడ లో కిలో వెండి ధర రూ. 69,800, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 69,800 వద్ద కొనసాగుతోంది.

## డేటా సెంటర్స్‌కు రూ.81,247 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): దేశంలోని డేటా సెంటర్స్ 2020 నుంచి రూ.81,247 కోట్ల పెట్టుబడులను అందుకున్నాయని ప్రాపర్టీ కన్సల్టెంట్ కొలియర్స్ ఇండియా తెలిపింది.



'డేటా వినియోగం పెరుగుతుండడంతో ఇటువంటి కేంద్రాలకు డిమాండ్ అధికం అయింది. పైగా అనేక రాష్ట్రాలు అందించే సబ్సిడీ స్థలం, స్టాంప్ డ్యూటీ మినహాయింపు మొదలైన ప్రోత్సాహకాలతో డేటా సెంటర్ ఆపరేటర్లు ఉత్సాహంగా ఉన్నారు. అనుకూలమైన ప్రభుత్వ విధానాలతో గత 2-3 ఏళ్లలో ఈ రంగంలో పెట్టుబడులు పెరిగాయి. ప్రస్తుతం డేటా సెంటర్లు 1.03 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొలువుదీరాయి. 2025 నాటికి ఇది రెండంతలు కానుంది. హైదరాబాద్‌సహా ఏడు ప్రధాన నగరాల్లో డేటా సెంటర్ల సామర్థ్యం 770 మెగావాట్లకు చేరుకుంది. దాదాపు సగం డేటా కేంద్రాలు ముంబైలో కొలువుదీరాయి. విజయవాడ వంటి నగరాల్లోనూ ఇటువంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రధాన సంస్థలు భావిస్తున్నాయి' అని వివరించింది.

## బ్లాక్ ఫ్రై డే సేల్స్‌లో 20 మిలియన్ డాలర్ల నష్టం

న్యూయార్క్, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): ప్రపంచ వ్యాప్తంగా యాపిల్ మొబైల్స్‌కి ఎంత క్రేజ్ ఉంటుందో అందరికీ తెలుసు. చాలామంది పండుగ ఆఫర్స్ టైంలో వాటి ప్రైజ్ కొంత తగ్గితే కొనాలని చూస్తుంటారు. అయితే, ఈ డిసెంబర్‌లో క్రిస్‌మస్ పండుగని పురస్కరించుకొని బ్లాక్ ఫ్రై డే సేల్స్ ప్రారంభించారు. ప్రతీ పండుగ టైంలో 20 మిలియన్ డాలర్లు విలువచేసే యాపిల్ ఫోన్లు అమ్ముడయ్యేవి. అయితే, ఈ సీజన్ మాత్రం ఆ కంపెనీకి నష్టాల్లోనే ముగిసేలా ఉంది. దీనికి కారణం మార్కెట్‌లో యాపిల్ ఫోన్లకి డిమాండ్ ఎక్కువ ఉండటం, దానికి తగ్గ ప్రొడక్షన్ లేకపోవడమే అంటున్నారు యాజమాన్యం. ఈ పండుగ సీజన్‌లో ఐఫోన్ 14 ప్రో, 14 ప్రో మ్యాక్స్ ఫోన్లే ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. ఈ సిరీస్ మొబైల్స్ కేవలం చైనాలోనే తయారవుతాయి. అయితే, చైనాలో లాక్‌డౌన్ కారణంగా ప్రొడక్షన్ ఆగిపోయింది. డిమాండ్‌కి తగ్గ సప్లై లేకపోవడంతో యాపిల్‌కి 20 మిలియన్ల నష్టం వచ్చింది. అయితే, కొన్ని కారణాలచేత చైనాలో ఉన్న యాపిల్ మాన్యుఫాక్చరింగ్ యునిట్‌ని తొలగించి భారత్‌లో స్థాపించాలని చూస్తున్న విషయం తెలిసిందే.



## ఉద్యోగం నుంచి విరమణ తీసుకున్న వారికి 'మారికో' మరో అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్2 (తెలుగుప్రభ-ట్రేడింగ్): ఏదేని కారణంతో మధ్యలోనే ఉద్యోగం నుంచి వైదొలగారా.. మళ్లీ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాలని అనుకుంటున్నారా.. అయితే మీలాంటి వారి కోసమే ఎఫ్ఎమ్‌సీజీ సంస్థ 'మారికో'.. 'ఫోనిక్స్' పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఉద్యోగ జీవితంలో కనీసం ఒక ఏడాది విరామం ఇచ్చిన వృత్తి నిపుణులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది.

'ఆరోగ్య కారణాలు కావచ్చు.. వేరే ఇతర ఆశయాల సాధన కోసం కావచ్చు.. ఉద్యోగ జీవితానికి విరామం ఇచ్చిన వారి వ్యక్తిత్వాన్ని ఈ కార్యక్రమం గౌరవిస్తుంద'ని సంస్థ తెలిపింది. అయితే విరామానికి ముందు కనీసం రెండేళ్ల పాటు ఉద్యోగం చేసిన అనుభవం ఉన్న వాళ్లు ఈ కార్యక్రమానికి అర్హులని పేర్కొంది. ఇందులో ప్రాజెక్ట్ ఆధారితంగా నియామకాలు ఉంటాయి. 6 నెలలు, 9 నెలలు, 12 నెలల సమయానికి కన్సల్టెంట్‌లుగా నియమించుకుంటారు. ఆ తర్వాత వారి పనితీరు, ఉద్యోగ ఖాళీల ఆధారంగా.. వారిని పూర్తి స్థాయిలో కంపెనీలోకి చేర్చుకుంటారు. లేటరల్ హైరింగ్‌లో.. అనుభవం ఆధారంగా నేరుగా నియామకాలు చేపడతారు.

Teluguprabha మజిలీ

రియల్ ఎస్టేట్ real estate



**ఇండియాలో రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి బాటలో ప్రయాణిస్తోంది. ప్రజలు తమ అవసరాలకు తగ్గట్టు వివిధ రకాల ప్రాపర్టీల గురించి ఆరా తీస్తున్నారు. ఇండియాలో రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి బాటలో ప్రయాణిస్తోంది. ప్రజలు తమ అవసరాలకు తగ్గట్టు వివిధ రకాల ప్రాపర్టీల గురించి ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాన నగరాల్లో మిడ్ రేంజ్, ప్రీమియం ఇళ్లకు డిమాండ్ కనిపిస్తోందని తాజాగా వెల్లడైంది. ఎక్కువ మంది మిడ్ రేంజ్ సెగ్మెంట్లో ఇళ్లను కొనుగోలు చేయాలని భావిస్తున్నారని స్క్వేర్ యార్డ్స్ అనే రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫామ్ పేర్కొంది. గతేడాది మార్కెట్ వాటాలతో పోలిస్తే ఈ ఏడాది గృహ నిర్మాణం రంగం వేగవంతమైన అభివృద్ధిని కనబరచింది. అయితే ప్రస్తుతం కొంత కాలంపాటు రుణాల వడ్డీల ప్రభావం కనిపించవచ్చని నిపుణులు భావిస్తున్నారు.**

# ప్రధాన నగరాల్లో అలాంటి ఇళ్లకే.. డిమాండ్ ఎక్కువ

గృహనిర్మాణ రంగం అభివృద్ధి 2022 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఊపందుకుంది. ఆ ఏడాది మొదటి త్రైమాసికం డిమాండ్‌ను కూడా అధిగమించింది. స్క్వేర్ యార్డ్స్ నివేదిక ప్రకారం.. కొత్త రెసిడెన్షియల్ లాంచ్‌లు 2022 రెండో త్రైమాసికంలో ఇయర్ ఆన్ ఇయర్ 170 శాతం పెరిగాయి.

ఇండియాలోని మొదటి ఆరు నగరాల్లో దాదాపు 79,000 కొత్త హౌసింగ్ యూనిట్లు ప్రారంభమయ్యాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, పూణే, గురుగ్రామ్‌లలో 2021 రెండో త్రైమాసికంతో పోలిస్తే 2022లో అదే సమయానికి కొత్త లాంచ్‌లు 250 శాతం పెరుగుదలను నమోదు చేశాయి. బెంగళూరు, హైదరాబాద్‌లలో కూడా కొత్త లాంచ్‌లు 80 శాతం పెరిగినట్లు నివేదిక స్పష్టం చేస్తోంది.


## మిడ్‌సెగ్మెంట్ గృహాలకు డిమాండ్

2022 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆన్‌లైన్‌లో 38 శాతం మంది ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో గృహాల కోసం సెర్చ్ చేశారు. ఆ తర్వాత హైదరాబాద్ 22 శాతంతో ఉంది. 2022 రెండో త్రైమాసికంలో రూ.30- రూ.60 లక్షలు, రూ.60-రూ.100 లక్షల బడ్జెట్‌లోని ప్రాపర్టీల కోసం గృహ కొనుగోలుదారులు ఎక్కువగా సెర్చ్ చేసినట్లు నివేదిక తెలిపింది.

## ప్రాపర్టీ రేట్లు, రుణాల వడ్డీల ప్రభావం

ప్రాపర్టీ ధరలు పెరగడం, రుణ రేట్ల పెంపు కారణంగా, హౌసింగ్ యూనిట్ల కొత్త లాంచ్‌లు 2022 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రెండు శాతం తగ్గాయని నివేదిక పేర్కొంది. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, గురుగ్రామ్‌లో మాత్రమే క్వార్టర్-ఆన్-క్వార్టర్‌లో వరుసగా 16 శాతం, 12 శాతం పెరుగుదల కనిపించింది. అయితే ఇతర ప్రధాన నగరాల్లో కొత్త లాంచ్‌లు ఆ స్థాయిలో జరగలేదని నివేదిక తెలిపింది.

ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో కొత్త ప్రాజెక్టులు అత్యధికంగా 38 శాతం పెరిగాయి. ఆ తర్వాత పూణె 21 శాతం, బెంగళూరు 14 శాతం, హైదరాబాద్ 20 శాతం వాటాను నమోదు చేశాయి.



## బెంగళూరులో 3బీహెచ్‌కేలకు డిమాండ్

2022 రెండో త్రైమాసికంలో బెంగళూరు, గురుగ్రామ్‌లలో 43 శాతం కంటే ఎక్కువ 3బీహెచ్‌కే ఇల్లు అమ్ముడుపోయాయి. ప్రధాన ఆరు నగరాల్లో సెర్చ్ చేసిన ప్రాపర్టీస్‌లో ప్లాట్లు 24 శాతం ఉన్నాయి. గురుగ్రామ్, నోయిడా, పూణే వంటి నగరాలు ప్లాట్ల కోసం ఎక్కువగా సెర్చ్ చేశారు. మొత్తానికి 2022 రెండో త్రైమాసికంలో మిడ్‌సెగ్మెంట్ ప్రాపర్టీలకు డిమాండ్ పెరిగింది. ఈ కేటగిరీలోని ఇళ్లకు డిమాండ్ 57 శాతం పెరిగింది. అయితే రూ.1కోటి కంటే ఎక్కువ విలువైన ప్రీమియం కేటగిరీ రెసిడెన్షియల్ యూనిట్ల వాటా కూడా మొదటి త్రైమాసికంతో పోలిస్తే 10 శాతానికి పైగా పెరిగింది.





# ఇల్లు కొంటే టెస్లా కార్ ఉచితం

**కొత్త ఇల్లు కొంటే ఫర్నీచర్, హోమ్ అప్లయెన్సెస్ ఉచితంగా ఇచ్చే రియల్ ఎస్టేట్ సంస్థల్ని చూశాం. ఇక కొన్ని సంస్థలు లక్కీ డ్రా నిర్వహించి బంగారు నగల్ని బహుమతిగా ఇస్తుంటాయి. కానీ ఓ కంపెనీ ఇల్లు కొంటే టెస్లా కార్‌ను ఉచితంగా ఇస్తామని ప్రకటించింది.**



రియల్ ఎస్టేట్ కంపెనీలు కస్టమర్లను ఆకట్టుకోవడానికి అనేక ఆఫర్స్ ప్రకటిస్తుంటాయి. ఇల్లు కొనేవారికి ఫర్నీచర్ కూడా ఉచితంగా ఇస్తాయి. ఇక ఇంట్లో రిఫ్రిజిరేటర్, ఏసీ, వాషింగ్ మెషీన్ లాంటివి కూడా ఫ్రీగా ఇస్తుంటాయి. న్యూజిల్యాండ్‌లో ఓ కంపెనీ ఏకంగా టెస్లా కార్‌నే ఉచితంగా ఇస్తామని ప్రకటించింది.

న్యూజిల్యాండ్‌లోని బార్‌ఫుట్ అండ్ థాంప్సన్ రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఓ అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. 7 బెడ్‌రూమ్ ఇల్లు కొనేవారికి టెస్లా మోడల్ వై కార్ ఉచితంగా ఇస్తామని ఈ రియల్ ఎస్టేట్ సంస్థ చెబుతోంది. టెస్లా కంపెనీ వై మోడల్ కార్ ధర సుమారు రూ.70 లక్షలు ఉంటుంది. 70 లక్షల విలువైన కార్ ఉచితంగా ఇస్తామని కంపెనీ ప్రకటించడం విశేషం.

న్యూజిల్యాండ్‌లోని అతిపెద్ద నగరం అయిన ఆక్లాండ శివారులో 7 బెడ్‌రూమ్ ఇల్లు ఉంది. ద్వీప దేశం అయిన న్యూజిల్యాండ్‌లో ఏడాదిగా రియల్ ఎస్టేట్ మార్కెట్ క్షీణిస్తోంది. గృహ రుణాలు భారం కావడంతో రియల్ ఎస్టేట్ డిమాండ్ తగ్గుతోంది. మార్ట్‌గేజ్ రేట్స్ కూడా ఎక్కువగా ఉండటంతో కొత్తగా ఇల్లు కొనాలనుకునేవారు పెద్దగా ఆసక్తి చూపించట్లేదు.

దీంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి కంపెనీలు అనేక ఆఫర్స్ ప్రకటిస్తున్నాయి. అందులో భాగంగా ఓ రియల్ ఎస్టేట్ సంస్థ టెస్లా కార్‌ను ఉచితంగా ఇస్తామంటోంది. ఈ రియల్ ఎస్టేట్ సంస్థ అమ్ముతున్న ఇంటి ధర సుమారు రూ.14 కోట్లు కాగా, ఈ ఇల్లు కొనేవారికి రూ.70 లక్షల విలువైన టెస్లా కార్ ఉచితంగా లభిస్తుంది. న్యూజిల్యాండ్‌లో ఈ అడ్వర్టైజ్‌మెంట్ వైరల్‌గా మారింది. మూడు రోజుల్లోనే 50 ఇమెయిల్స్ వచ్చాయి. టెస్లా కార్ ఉచితం అనేసరికి కస్టమర్లలో ఆసక్తి కనిపించింది. కానీ ఒక్కరు కూడా ఇల్లు కొనేందుకు ముందుకు రాలేదు. నగరానికి శివారు ప్రాంతంలోని ఇల్లు కావడంతో కొనడానికి ఎవరూ ఆసక్తి చూపించట్లేదు.న్యూజిల్యాండ్‌లోని రియల్ ఎస్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఈవారంలో రిలీజ్ చేసిన డేటా ప్రకారం మీడియన్ హౌస్ 10.9 శాతం తగ్గి 825,000 డాలర్లకు చేరుకుంది. ఇక ఇళ్ల అమ్మకాలు కూడా బాగా పడిపోయాయి. గతేడాది 7,486 ఇళ్లను అమ్మితే ఈ ఏడాది 4,892 ఇళ్లు మాత్రమే అమ్ముడుపోయాయి.

# ఆస్ట్రేలియాతో సిరీస్‌కు తెలుగమ్మాయి




## ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్.. భారత మహిళల జట్టు ప్రకటన!

న్యూఢిల్లీ, డిసెంబర్2 (తెలుగుప్రభ): స్వదేశంలో ఆస్ట్రేలియా మహిళలతో టీ20 సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ఆల్ ఇండియా ఉమెన్స్ సెలక్షన్ కమిటీ ప్రకటించింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ఇక ఈ హోం సిరీస్‌కు స్టార్ ఆల్ రౌండర్ పూజా వస్త్రాకర్ గాయం కారణంగా దూరమైంది. ఇక స్వదేశీ సిరీస్‌లో భాగంగా భారత జట్టు ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. డిసెంబర్ 9న ముంబై వేదికగా జరగనున్న తొలి టీ20తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇక ఇప్పటికే ఈ సిరీస్ కోసం ఆస్ట్రేలియా క్రికెట్ తమ జట్టును ప్రకటిచింది.

**ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు భారత జట్టు**

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రాధా యాదవ్, రాజేశ్వరి గైక్వాడ రేణుకా సింగ్ ఠాకూర్, మేఘనా సింగ్, అంజలి, ఎస్ మేఘన, రిచా ఘోష్ (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్

**భారత పర్యటనకు ఆస్ట్రేలియా జట్టు:** అలిస్సా హీలీ (కెప్టెన్), తహ్లియా మెక్‌గ్రాత్ (వైస్ కెప్టెన్), డార్సీ బ్రౌన్, నికోలా కారీ, ఆష్లీ గార్డనర్, కిమ్ గార్త్, హీథర్ గ్రాహం, గ్రేస్ హారిస్, జెస్ జోనాస్సెన్, అలనా కింగ్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్ బెత్ మూనీ, ఎల్లీస్ పెర్రీ, మేగాన్ షట్‌ల్యాండ అన్నాబెల్ సుదర్‌ల్యాండ.

**ఆదోని నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు..**

ఏపీకి చెందిన యువ క్రీడాకారిణి భారత మహిళా క్రికెట్ జట్టుకు ఎంపికైంది. త్వరలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరగనున్న టీ20 సిరీస్‌కు జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఆ జట్టులో కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన అంజలి ఎంపికైంది. డిసెంబర్ 9 నుంచి 20 వరకు ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు జట్టులో స్థానం సంపాదించుకుంది. టీమ్ ఇండియాకు అంజలి ఎంపిక పట్ల ఆదోని ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె కుటుంబసభ్యులకు స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు. అంజలి తండ్రి పాఠశాల ఉపాధ్యాయుడు కాగా.. తల్లి గృహిణి. స్థానిక మిల్టన్ ఉన్నత పాఠశాలలో అంజలి పదోతరగతి వరకు చదివింది. ఆ తర్వాత క్రికెట్‌పై ఆమెకున్న ఆసక్తిని గమనించి తల్లిదండ్రులు.. ఆ రంగంలో ప్రోత్సహించారు. దీంతో క్రికెట్ వైపు అడుగులు వేసిన అంజలి.. అంచలంచెలుగా ఎదిగి భారత జట్టుకు ఎంపికైంది.

# ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా కీరన్ పోలార్డ్!

## రషీద్ ఖాన్‌కు కూడా సారథ్య బాధ్యతలు



ముంబై, డిసెంబర్2 (తెలుగుప్రభ): ఐపీఎల్ 2023 ప్రారంభానికి ముందు, ముంబై ఇండియన్స్‌లో కీలక ప్లేయర్ అయిన కీరన్ పొలార్డ్ షాకింగ్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నట్లు తెలిపి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడీ కరేబియన్ క్రికెటర్. అయితే అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు లీగ్ క్రికెట్‌లో బోలెడు అనుభవం ఉన్న పోలార్డ్‌ను వదులుకోవడానికి ముంబై ఇష్టపడడం లేదు. ఆటగాడిగా కాకున్నా కనీసం కోచింగ్ స్టాఫ్‌గా నైనా అతని సేవలు పొందాలని ముంబై టీం మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఇందులో భాగంగా యూఏఈ ఐఎల్‌టీ20 లీగ్‌లో ముంబై ఎమిరేట్స్ కెప్టెన్సీ పగ్గాలను కీరన్ పొలార్డ్‌కు అప్పగించింది. అలాగే అఫ్గనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్‌కు సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఎంఐ కేప్‌టౌన్‌కు సారథ్య బాధ్యతలను అప్పగించింది. వీరిద్దరిపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. ఆయా లీగ్‌లలో తమ జట్లను ఉన్నత శిఖరాలకు చేరుస్తారనే నమ్మకం ఉందని ముంబై ఫ్రాంచైజీ వీరిద్దరి నియామకానికి సంబంధించి ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు రోహిత్ శర్మ నాయకుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ముంబై ఫ్రాంఛైజీల కెప్టెన్ల జాబితాలో పొలార్డ్, రషీద్ కూడా చేరడం విశేషం. ముంబై జట్టుతో ఆటగాడిగానే కాదు రోహిత్ గైర్హాజరీలో కొన్నాళ్ల పాటు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు పోలార్డ్. దీంతో అతని సేవలను గుర్తించిన ముంబై అతనిని ఐపీఎల్‌లో ముంబై టీం బ్యాటింగ్ కోచ్‌గా నియమించింది. ఇక ఐపీఎల్–2022లో గుజరాత్ టైటాన్స్‌కు రషీద్ ఖాన్ వైస్ కెప్టెన్‌గాగా వ్యవహరించాడు. హార్దిక్ సారథ్యంలోని గుజరాత్ ఏకంగా ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడు సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ముంబై జట్టుకు సారథిగా ఎంపిక కావడం విశేషం.

# రుతురాజ్ శతకం వృథా

## విజయ్ హజారే ట్రోఫీ విజేతగా సౌరాష్ట్ర

### విజయం అనంతరం సౌరాష్ట్ర కెప్టెన్ భావోద్వేగం



అహ్మదాబాద్, డిసెంబర్2 (తెలుగుప్రభ): విజయ్ హజారే ట్రోఫీని సౌరాష్ట్ర జట్టు దక్కించుకుంది. ఫైనల్లో అద్భుత ప్రదర్శన చేసింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా.. జరిగిన ఫైనల్లో మహారాష్ట్ర జట్టుపై గెలుపొంది ట్రోఫీని దక్కించుకుంది. సౌరాష్ట్ర బ్యాట్స్‌మన్ షెల్డన్ జాక్సన్‌కే ఆ ఘనత దక్కుతుంది. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా ఒంటరి పోరాటం చేసి (133 పరుగులు, 136 బంతుల్లో, 12 ఫోర్లు, 5 సిక్స్‌లు) జట్టును విజయ తీరాలకు చేర్చాడు. సెంచరీతో కదంతొక్కిన ఈ ఆటగాడు నాటౌట్‌గా నిలిచాడు. మహారాష్ట్ర నిర్దేశించిన 249 పరుగుల లక్ష్యాన్ని సౌరాష్ట్ర 46.3 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి చేధించింది. రుతురాజ్ గైక్వాడ్ శతకం వృథా అయ్యింది.



విజయం అనంతరం సౌరాష్ట్ర జట్టు ఆటగాళ్లు మైదానంలో సంబరాలు చేసుకున్నారు. సౌరాష్ట్ర కెప్టెన్ జయదేవ్ ఉనద్కత్.. గ్రౌండ్‌ను ముద్దాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. చివరిసారిగా 2017–18 సీజన్లో విజయ్ హజారే ట్రోఫీ ఫైనల్ చేరిన సౌరాష్ట్ర జట్టు ఐదేళ్ల తర్వాత తన కల నెరవేర్చుకుంది. ఇప్పటివరకూ రెండుసార్లు విజయ్ హజారే ట్రోఫీని దక్కించుకున్న జట్టుగా నిలిచింది.

సౌరాష్ట్ర ఇన్నింగ్స్ చివర్లో షెల్డన్ జాక్సన్‌కు చిరాగ్ జానీ అద్భుత సహకారం అందించాడు. బంతితో రాణించి హ్యాట్రిక్ వికెట్లు తీసిన చిరాగ్ జానీ.. బ్యాట్‌తోనూ రాణించాడు.

అంతకుముందు మహారాష్ట్ర సారథి రుతురాజ్ గైక్వాడ్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఆ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఆదిలోనే వికెట్ కోల్పోయి కష్టాల్లో కూరుకుపోయిన మహారాష్ట్రను రుతురాజ్ ఆదుకున్నాడు. అర్ధశతకం చేసేంత వరకూ స్లోగా ఆడిన రుతురాజ్ ఆ తర్వాత గేర్ మార్చాడు. 96 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన రుతురాజ్.. 125 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 131 బంతుల్లో 108 రన్స్ చేసిన



రుతురాజ్.. రెండో పరుగు కోసం ప్రయత్నించి రనౌట్‌గా వెనుదిరిగాడు.

మహారాష్ట్ర జట్టులో రుతురాజ్ తర్వాత అజీమ్ కాజీ (37 పరుగులు, 33 బంతుల్లో, 3 సిక్స్‌లు, 1 ఫోర్) చేసినవే రెండో అత్యధిక పరుగులు. నౌషద్ షేక్ (31* పరుగులు, 23 బంతుల్లో, 4 ఫోర్లు), సత్యజిత్ బచ్చవ్ (27 పరుగులు, 59 బంతుల్లో, 3 ఫోర్లు) పరుగులు చేశారు. మహారాష్ట్ర జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది.

# సూర్య కుమార్.. ఆ ఒక్క విషయంలో మెరుగవ్వాలి

## టీమిండియా మాజీ ఆటగాడు వసీం జాఫర్



న్యూఢిల్లీ, డిసెంబర్2 (తెలుగుప్రభ): గత కొంతకాలం నుంచి అంతర్జాతీయ క్రికెట్లో సూర్య కుమార్ యాదవ్ పేరు మారుమోగిపోతుంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. టీమిండియా తరఫున కాస్త ఆలస్యంగా అరంగటం చేసిన సూర్య కుమార్ యాదవ్ ఏకంగా తన బ్యాటింగ్ తీరుతో అదరగొడుతున్నాడు అని చెప్పాలి. ప్రస్తుతం ప్రతి ఒక్కరు కూడా సూర్యకుమార్ బ్యాటింగ్ చూసి ఏకంగా మంత్రముగ్ధులు అవుతున్నారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రపంచ క్రికెట్ ప్రేక్షకుల దృష్టిని మొత్తం తన వైపు తిప్పుకుంటున్నాడు సూర్య కుమార్.

అంతేకాదు మిస్టర్ 360 ప్లేయర్ అనే ఒక అరుదైన బిరుదును కూడా అందుకొని.. ఇక ఆ బిరుదుకు తన ఆట తీరుతో సార్థకం చేస్తున్నాడు అని చెప్పాలి. మైదానం నలువైపులు కూడా ఎంతో అలవోకగా షాట్లు ఆడుతూన్న సూర్య కుమార్.. తనను అడ్డుకునే బౌలర్ లేడేమో అని అనిపించేంతలా విధ్వంశం సృష్టిస్తూ ఉన్నాడు. ఈ క్రమంలోనే ఇప్పటివరకు ఎంతో మంది మాజీ ఆటగాళ్లు స్పందించి సూర్య కుమార్ యాదవ్ ఆట తీరుపై ప్రశంసలు కురిపించడం చూసాం. కానీ ఇటీవల టీమిండియా మాజీ ఆటగాడు వసీం జాఫర్ మాత్రం ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

ఒక్క విషయంలో సూర్య కుమార్ యాదవ్ మరిత మెరుగుపడాల్సిన అవసరం ఉంది అంటూ షాకింగ్ కామెంట్స్ చేశాడు వసీం జాఫర్. న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భాగంగా సూర్యకుమార్ అవుట్ అయిన తీరుపై స్పందించాడు వసీం జాఫర్. టి20లో స్లిప్ ఫీల్డర్లు ఉండరు కాబట్టి బతికిపోవచ్చు. ఈ విషయంలో సూర్య కుమార్ యాదవ్ మరింత మెరుగుపడాలి. లేకపోతే సూర్యకుమార్ టెస్ట్ ఫార్మాట్ క్రికెట్లో ఎలా ఆడతాడు అని అనుమానం వ్యక్తం అవుతుంది అంటూ వసీం జాఫర్ వ్యాఖ్యానించాడు. కాగా ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రెండు వన్డే మ్యాచ్‌లలో కూడా స్లిప్లో ఉన్న ఫీల్డర్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు సూర్యకుమార్.

# రోహిత్, ధావన్‌కు అతడు ప్రత్యామ్నాయం

## మాజీ క్రికెటర్ సాబా కరీం

న్యూఢిల్లీ, డిసెంబర్2 (తెలుగుప్రభ): రానున్న వన్డే ప్రపంచకప్ కోసం టీమ్‌ఇండియా సన్నద్ధతను మొదలుపెట్టింది. ఈ టోర్నమెంట్ ముంగిట న్యూజిలాండ్‌తో టీ20 ఫలితం నిరాశపరిచిన విషయం తెలిసిందే. దీంతో డిసెంబర్ 4న బంగ్లాదేశ్‌తో జరగనున్న వన్డే సిరీస్ కోసం జట్టు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ సాబా కరీం ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కేఎల్ రాహుల్‌ను రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌కు ప్రత్యామ్నాయంగా భావిస్తానని తెలిపాడు. 'కేఎల్ రాహుల్‌ను నేను శిఖర్ ధావన్, రోహిత్ శర్మకు ప్రత్యామ్నాయ ఓపెనర్‌గా చూస్తాను. రాహుల్ క్లాస్ ఆటగాడు. ఓపెనర్‌గా అతడు బాగా ఆడాడు. ఫామ్ అందుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోడు. కానీ, అతడు ఏ స్థానంలో బ్యాటింగ్‌కి దిగుతాడో తెలియదు. ఒకవేళ ఓపెనర్ స్థానం కాకపోతే మిడిలార్డర్‌లో ఆడిస్తాం. కానీ, ఆ స్థానాన్ని ఎంతకాలం పొడిగించగలం? ఇప్పటికే దానికి చాలా పోటీ ఉంది. ప్రస్తుతం జట్టులో నెలకొన్న సందిగ్ధత ఇదే. కెప్టెన్, మేనేజ్‌మెంట్ కలిసి వీలైనంత త్వరగా దీనికి పరిష్కారం చూపాలి' అని తెలిపాడు.



కొత్త ఆటగాళ్లు రజత్ పటిదార్, రాహుల్ త్రిపాఠికి జట్టులో అవకాశం కల్పించడంపై మాట్లాడుతూ.. 'జట్టులో వీరిద్దరూ ప్రతిభావంతులు. భారత టీ20 లీగ్, దేశీయ క్రికెట్‌లో ఇప్పటికే నిరూపించుకున్నారు. వైట్ బాల్ క్రికెట్‌లో మార్పులు చేయాల్సిన అవసరాన్ని నేను ఇంతకుముందే సూచించాను. ఆటగాళ్ల సామర్థ్యాలను ముందుగానే లెక్కించకుండా ఇలాంటి యువకులకు ఎక్కువగా అవకాశాలు ఇస్తే బాగుంటుంది. కొత్తగా ప్రయత్నించాలనుకునే క్రికెటర్లకు ఇది చాలా మంచి సమయం. ఈ విషయంలో ముందుగా సెలక్షన్ కమిటీ, టీమ్ మేనేజ్‌మెంట్‌తో కలిసి ప్రణాళికలు తయారుచేయాలి' అని సాబా కరీం వివరించాడు.

# ఐపీఎల్ వేలంలోకి వారిద్దరూ ఎంట్రీ..

## రికార్డులు బద్దలు కావాల్సిందే!



ముంబై, డిసెంబర్2 (తెలుగుప్రభ): ఐపీఎల్–2023 మినీ వేలానికి సమయం అసన్నమవుతోంది. డిసెంబర్ 23న కొచ్చి వేదికగా ఈ మినీ వేలం జరగనుంది. ఈ మినీవేలంలో మొత్తంగా 991 మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. 21 మంది తమ బేస్‌ప్రైజ్ రూ. 2 కోట్లుగా నమోదు చేసుకున్నారు. ఈ జాబితాలో ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్ బెన్ స్టోక్స్, స్టార్ ఆల్ రౌండర్ సామ్ కర్రాన్, న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. కాగా ఈ లిస్టులో భారత్ నుంచి ఒక్క ఆటగాడి పేరు కూడా లేకపోవడం గమనార్హం.

ఈ ఏడాది ఐపీఎల్ దూరమైన ఇంగ్లండ్ స్టార్ ఆటగాళ్లు బెన్ స్టోక్స్, సామ్ కర్రాన్ కోసం మినీ వేలంలో ఫ్రాంఛైజీలు పోటీపోడే అవకాశం ఉంది. కాగా గతేడాది చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సామ్ కర్రాన్‌ను మళ్లీ అదే ఫ్రాంచైజీ దక్కించుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

అదే విధంగా కేన్ విలియమ్సన్ విడిచి పెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. స్టోక్స్‌ను ఈ వేలంలో ఎలాగైనా సొంతం చేసుకుని సారథ్య బాధ్యతలు అప్పజెప్పాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏదైనా గానీ వీరిద్దరికి మాత్రం వేలంలో భారీ ధర దక్కడం ఖాయంగా కన్పిస్తోంది.

ఇక వీరిద్దరూ ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఫైనల్లో సంచలన ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్‌ను బెన్ స్టోక్స్ విజేతగా నిలపగా.. సామ్ కర్రాన్ టోర్నీ ఆసాంతం అదరగొట్టాడు. ఇక ఈ మెగా టోర్నీలో మొత్తం 13 వికెట్లు పడగొట్టిన కర్రాన్.. ప్లేయర్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు.

# 657 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్

## పాకిస్తాన్‌తో ఇంగ్లండ్ టెస్టు మ్యాచ్

రావల్పిండి, డిసెంబర్2 (తెలుగుప్రభ): రావల్పిండి వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతోన్న తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ భారీ స్కోర్ సాధించింది. 101 ఓవర్లలో ఇంగ్లండ్ 657 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ బ్యాటర్లలో జాక్ క్రాలీ(122), బెన్ డక్కట్ (107), ఓలీ పోప్(108), హ్యారీ బ్రూక్ (153) సెంచరీలతో చెలరేగారు. 506/4 వద్ద రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ మరో 151 పరుగులు చేసి ఆలౌటైంది. పాకిస్తాన్ బౌలర్లలో స్పిన్నర్ జహీద్ ఆహ్మద్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. నషీం షా మూడు వికెట్లు, మహ్మద్ అలీ రెండు, హారీష్ రఫ్ ఒక్క వికెట్ సాధించారు. కాగా 17 ఏళ్ల తర్వాత పాక్ గడ్డపై తొలి టెస్టు మ్యాచ్ ఇంగ్లండ్ ఆడుతోంది. అయితే ఈ చారిత్రత్మక టెస్టు తొలి రోజు పాకిస్తాన్ బౌలర్లకు ఇంగ్లండ్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు.



టీ20 తరహాలో ఆడిన ఇంగ్లీష్ బ్యాటర్లు తొలి రోజు ఏకంగా 506 పరుగులు రాబట్టారు. ఇక తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన పాకిస్తాన్ లంచ్ సమయానికి వికెట్ నష్టపోకుండా 17 పరుగులు చేసింది.

# రికీ పాంటింగ్‌కు అస్వస్థత..

## ఆసుపత్రిలో చేరిక

పెర్త్, డిసెంబర్2 (తెలుగుప్రభ): ఆస్ట్రేలియా బ్యాటింగ్ దిగ్గజం, మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అస్వస్థతకు గురయ్యాడు. మ్యాచ్ కామెంట్రీ చేస్తూ అనారోగ్యానికి గురవడంతో ఆసుపత్రిలో చేరినట్లు ఆస్ట్రేలియా మీడియా సంస్థలు వెల్లడించాయి. పాంటింగ్‌కు ఛాతిలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అయితే ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి స్పష్టమైన సమాచారం లేదు. పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆటకు పాంటింగ్ కామెంటటేర్‌గా ఉన్నాడు. ఈ మ్యాచ్‌కు 40 నిమిషాల పాటు వ్యాఖ్యాతగా వ్యవహరించిన 47 ఏళ్ల పాంటింగ్.. లంచ్ విరామం సమయంలో కామెంట్రీ బాక్స్ నుంచి వేగంగా బయటకు వెళ్లారని ఆస్ట్రేలియా మీడియా కథనాలు వెల్లడించాయి. పాంటింగ్ వెంట ఆయన స్నేహితుడు, ఆస్ట్రేలియా మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ కూడా ఉన్నారు. ఛాతిలో నొప్పితో అసౌకర్యంగా ఉండటంతో ముందుజాగ్రత్త చర్యగా ఆసుప్రతిలో చేరినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.



1999 నుంచి 2007 వరకు ప్రపంచకప్‌లో వరుస విజయాలు సాధించిన ఆస్ట్రేలియా జట్టులో పాంటింగ్ భాగస్వామిగా ఉన్నాడు. 2006, 2009లో పాంటింగ్ నేతృత్వంలో ఆసీస్ వరుసగా రెండు సార్లు ఛాంపియన్ ట్రోఫీ సాధించింది. ప్రస్తుతం అతడు భారత టీ20 మెగా లీగ్‌లో ఢిల్లీ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.

# ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన డ్వేన్ బ్రావో

## సీఎస్కే బౌలింగ్ కోచ్‌గా కొత్త అవతారం



ముంబై, డిసెంబర్2 (తెలుగుప్రభ): ఐపీఎల్ 2023 సీజన్‌కు వెస్టిండీస్ మరో స్టార్ ఆటగాడు దూరం కానున్నాడు. స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు శుక్రవారం వీడ్కోలు పలికాడు. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా బ్రావో రికార్డు సాధించాడు. అతను ఈ లీగ్‌లో 183 వికెట్లు పడగొట్టాడు. బ్రావో 2022 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడాడు. 2023 ఐపీఎల్ సీజన్ త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో అనుభవజ్ఞుడైన బ్రేవో సేవల్ని సీఎస్కే వినియోగించుకోవాలనుకుంది. అందుకోసం అతడని తమ జట్టు బౌలింగ్ కోచ్‌గా నియమించింది. బ్రావో ట్విట్టర్ వేదికగా ఐపీఎల్‌కు వీడ్కోలు పలుకుతున్న విషయాన్ని అభిమానులతో పంచుకున్నాడు.

'టీ 20 లీగ్స్‌లో కెల్లా కష్టమైన ఐపీఎల్‌లో 15 ఏళ్ల పాటు ఆడాను. ఈ రోజు ఐపీఎల్‌కు వీడ్కోలు పలుకుతున్నాను. ఈ 15 ఏళ్ల జర్నీ ఎత్తుపల్లాలతో చాలా గొప్పగా సాగింది. ఈ రోజు నాకు, నా కుటుంబానికి, ముఖ్యంగా నా అభిమానులకు విచారకరమైన రోజు. నేను క్రికెట్ ఆడే రోజులు ఇక ముగిసిపోయాయి. బౌలింగ్ కోచ్‌గా కొత్త బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇన్ని రోజులు నాపై ప్రేమ కురిపించి, నాకు మద్ధతుగా నిలిచిన మీ అందరికీ ధన్యవాదాలు' అంటూ ఈ 39 ఏళ్ల క్రికెటర్ ట్వీట్ చేశాడు.

ఐపీఎల్‌లో 161 మ్యాచ్‌లు ఆడిన బ్రావో 183 వికెట్లు తీశాడు. 1,560 రన్స్ చేశాడు. ఈ లీగ్‌లో అతను 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. బ్రావో ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు.

# కొవిడ్ కొట్టిన దెబ్బ..

## వరుసగా నాలుగోసారి రద్దయిన ఫార్ములా–1 గ్రాండ్ ప్రిక్స్

షాంఘై, డిసెంబర్2 (తెలుగుప్రభ): కొవిడ్ 19 మహమ్మారి కారణంగా చైనాలో నిర్వహించాల్సిన ఫార్ములా–1 గ్రాండ్ ప్రిక్స్ వరుసగా నాలుగో ఏడాది రద్దైంది. కొవిడ్ ఆంక్షల కారణంగా ఈ యేడాది కూడా ఎఫ్–1 గ్రాండ్ నిర్వహించడం లేదని శుక్రవారం చైనీస్ ఫార్ములా వన్ వెబ్‌సైట్‌లో ప్రకటించారు. కొవిడ్19 పరిస్థితి వల్ల కొనసాగుతున్న ఇబ్బందుల కారణంగా 2023 చైనీస్ గ్రాండ్ ప్రిక్స్ జరగడం లేదు. ప్రమోటర్, సంబంధిత అధికారులతో సంభాషణను అనుసరించి ఫార్ములా–1



తదుపరి నిర్వహణ ఎప్పుడనేది నిర్ణయిస్తారు అని సదరు వెబ్‌సైట్‌లో రాసుకొచ్చారు. ఇప్పటికే విడుదల చేసిన ఫార్ములా–1, 2023 క్యాలెండర్‌లోని స్లాట్‌ను భర్తీ చేయడానికి ప్రత్యామ్నాయాలను వెతుకుతున్నారు. అనంతరం నిర్వహించాల్సిన పరిస్థితులు, సాధ్యాసాధ్యాలపై నిర్ణయం తీసుకోనున్నారు. చైనాలో ఫార్ములా–1 గ్రాండ రేసు 2019లో షాంఘైలో జరిగింది. ఆ ఏడాదిలో కొవిడ్ రావడంతో 2020 నుంచి వరుసగా రద్దు అవుతూ వస్తోంది. వచ్చే ఏడాది తొలినాళ్లలో నిర్వహించాల్సిన రేసుకు కూడా కొవిడ్ అడ్డు పడింది. నిజానికి చైనాలో లాక్‌డౌన్ ఆంక్షలపై ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీంతో దేశ పాలనా యంత్రాంగం దిగి వచ్చి అనేక ఆంక్షలను సడలించారు. ఈ నేపథ్యంలో ఎఫ్–1 రేసుపై రద్దు నిర్ణయం తీసుకోవడం గమనార్హం.



# సాయిధరమ్ తేజ్ కొత్త చిత్రం ప్రారంభం

డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ ఫలితంతో సంబంధంలేకుండా వరుసగా సినిమాలు చేస్తుంటాడు. 'పిల్లా నువ్వులేని జీవితం' వంటి బ్లాక్‌బస్టర్‌తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సాయిధరమ్ 'సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, సుప్రీమ్, చిత్రలహరి' వంటి సినిమాలతో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. గతేడాది ఈయన నటించిన 'రిపబ్లిక్' మూవీ రిలీజై ఫ్లాప్‌గా మిగిలింది. ప్రస్తుతం ఈయన కార్తిక్ దండు దర్శకత్వంలో ఓ మిస్టరీ థ్రిల్లర్ సినిమా చేస్తున్నాడు. సుకుమార్ రైటింగ్స్ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమా సెట్స్‌పైన ఉండగానే సాయిధరమ్ తాజాగా మరో సినిమాను ప్రారంభించాడు. జయంత్ పనుగంటి దర్శకత్వంలో సాయిధరమ్ తేజ్ తన 16వ సినిమా చేస్తున్నాడు. తాజాగా ఈ సినిమా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయింది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.




## దండమూడి బాక్సాఫీస్, సాయి స్రవంతి మూవీస్ బ్యానర్స్ ప్రొడక్షన్ నెం.1

# కథ వెనుక కథ టైటిల్, ఫస్ట్ లుక్ లాంచ్

డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): విశ్వంత్ దుద్దుంపూడి శ్రీజిత ఘోష్, శుభ శ్రీ హీరో హీరోయిన్లుగా సాయి స్రవంతి మూవీస్ సమర్పణలో దండమూడి బాక్సాఫీస్, సాయి స్రవంతి మూవీస్ బ్యానర్స్ ప్రొడక్షన్ నెం.1గా దండమూడి అవనింద్ర కుమార్ నిర్మిస్తున్న చిత్రం 'కథ వెనుక కథ'. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి సంబంధించి టైటిల్ లాంచ్, ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు.

ఈ సందర్భంగా నిర్మాత దండమూడి అవనింద్ర కుమార్ మాట్లాడుతూ ఈ సినిమా ఫస్ట్ కాపీ చూశాం. ట్విస్టులు బాగున్నాయి. మీడియా ఈ చిత్రాన్ని చూసి సహకరించాలి. ఇకపై అన్ని భాషల్లో చిత్రాలను తెరకెక్కిస్తాం. ప్రేక్షకులందరికీ వినోదాన్ని అందించాలని కోరుకుంటున్నాం. సినిమా కోసం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాయి ఎంతో కష్టపడ్డాడు. చిత్రానికి పని చేసిన అందరికీ థాంక్స్. అలీ, సుమన్ ఇలా అందరూ చక్కగా నటించారు. పాటలు అద్భుతంగా వచ్చాయి అని అన్నారు.

సునీల్ మాట్లాడుతూ 'కథ వెనుక కథ'లో చాలా కథలుంటాయి. స్క్రీన్ ప్లే బాగుంటుంది. నాకు మంచి పవర్ ఫుల్ పాత్ర దొరికింది. డీబీఓ (దండమూడి బాక్సాఫీస్) అని చూస్తే హెచ్‌బీఓ గుర్తొచ్చింది. హెచ్‌బీవో స్థాయిలో డీబీఓ సక్సెస్ అవ్వాలి. సినిమాలో నాకు మంచి పాత్రను ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు థాంక్స్. సినిమా వల్ల వందల కుటుంబాలు బాగుంటాయి. సినిమా హిట్ అయితే వేల కుటుంబాలు బాగుపడుతాయి అని అన్నారు.

కమెడియన్ అలీ మాట్లాడుతూ దండమూడి అవనింద్ర కుమార్ గారిది గోల్డెన్ హ్యాండ్. ఏ వ్యాపారం చేసినా కలిసి వస్తుంది. సినిమా హిట్ అయితేనే డబ్బులు వస్తాయి. కానీ డబ్బుల కోసం ఆలోచించకుండా సినిమాలు తీస్తూనే ఉంటాను అని చెబుతున్నారు. గొట్టిపాటి సాయి గారిని నిర్మాతగా చేశారు. అనుకున్న బడ్జెట్‌లో అద్భుతంగా సినిమాను నిర్మించారు. కథ వెనుక కథ మంచి కథ. డైరెక్టర్ చైతన్య కృష్ణకు ఈ కథ బాగా నచ్చింది. నాకు కథ చెప్పిన వెంటనే నచ్చింది. అవనింద్ర కుమార్ కరోనా సమయంలో ఆయుర్వేద మందు తయారు చేసి పదిలక్షల మందికి పంచారు. సినిమా బాగుందంటే జనాలు ఆదరిస్తారు. సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అని అన్నారు.

## శ్రీ మల్లికార్జునస్వామి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్-2 చిత్రం



# జనవరిలో ప్రారంభం

డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): 'మా ఊరి ప్రేమకథ' చిత్రంలో హీరోగా నటించి ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న మంజునాథ్ అదే ఉత్సాహం, ఎనర్జీతో మరో డిఫరెంట్ కథా చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో నయామి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీ మల్లికార్జునస్వామి క్రియేషన్స్ పతాకంపై వర్ష–వర్షిణి సమర్పణలో మంజునాథ్ స్వీయ దర్శకత్వంలో శ్రీమతి లక్ష్మి దేవి–యస్వీ మహేంద్ర నాథ్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ప్రొడక్షన్ నెంబర్–2 చిత్రం జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్ర విశేషాలను దర్శక, నిర్మాతలు తెలియజేశారు. హీరో, దర్శకుడు మంజునాథ్ మాట్లాడుతూ 'ఒక లేబర్ కుర్రాడు జీవితంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. విలేజ్ నుంచి సిటీకి వచ్చిన ఒక లేబర్ యువకుడు అనుకోని పరిణామాల వల్ల అతని జీవితం ఎలా టర్న్ అయింది అనేది మెయిన్ చిత్ర కాన్సెప్ట్. ఫ్యామిలీ, సెంటిమెంట్, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ అన్నీ ఈ చిత్రంలో ఉంటాయి.. హీరోగా, దర్శకుడిగా నాకు ఈ చిత్రం మంచి టర్నింగ్ పాయింట్ అవుతుంది అని గట్టి నమ్మకం ఉంది. అన్నారు. నిర్మాతలు శ్రీమతి లక్ష్మి దేవి, ఎస్వీ.మహేంద్ర నాథ్ మాట్లాడుతూ 'తెలుగు తెరపై ఇప్పటి వరకూ రాని ఓ సరికొత్త కాన్సెప్ట్‌తో కమర్షియల్ అంశాలు జోడించి అత్యధిక భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ప్రముఖ నటీ, నటులు అందరూ ఈ చిత్రంలో నటిస్తున్నారు. జనవరి మొదటి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంబించనున్నాం. ఇందులో నాలుగు భారీ యాక్షన్ సన్నివేశాలు, ఐదు పాటలు ఉంటాయి. ఇప్పటికే పాటల రికార్డింగ్ పూర్తయింది. రెండు పాటలు సెట్స్ వేసి షూట్ చేస్తాం. మరో మూడు పాటలు అవుట్ డోర్‌లో చిత్రీకరిస్తాం. కర్ణాటక, బెంగళూర్, కొచ్చిన్, హైదరాబాద్‌లలో షూటింగ్ జరిపి రెండు షెడ్యూల్స్‌లలో సినిమా పూర్తి చేయాలనీ పక్కాగా ప్లాన్ చేశాం అన్నారు.

## సీనియర్ నటి కృష్ణ వేణికి

# ఆకృతి – ఘంటసాల శతాబ్ది పురస్కారం



డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): భారత దేశ చరిత్రలో అందరూ గుర్తించుకోని గర్వించ దగ్గ నటి, గాయని, నిర్మాత కృష్ణవేణి అన్నారు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్స్ కార్పోరేషన్ చైర్మన్ అనిల్ కూర్మ చలం. ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో శుక్ర వారం ఆకృతి – ఘంటసాల శతాబ్ది పురస్కారం ఆయన సుప్రసిద్ధ సినీ నటి, గాయని, నిర్మాత సి.కృష్ణ వేణి ప్రదానం చే సి ప్రసంగించారు. ఆమె ఎన్టీఆర్ లాంటి మహానటుడుకి తమ మనదేశం చిత్రంలో తొలి అవకాశం ఇవ్వడం మరచి పోలేని విషయం అన్నారు. ఘంటసాల శతాబ్ది పురస్కారం ఆయనను తొలి సారి సంగీత దర్శకుని చేసిన కృష్ణ వేణికి ఆకృతి సంస్థ ఇవ్వడం అత్యంత ఔచిత్యంగా వుందన్నారు. ఎవరినైనా సక్సెస్ తర్వాతనే గుర్తు పెట్టు కుంటారు. కానీ ఎంతోమందికి సక్సెస్ ఇచ్చిన కృష్ణ వేణికి తగినంత గుర్తింపు రాకపోవడం బాధాకరం అన్నారు. ఈ వేదిక ద్వారా ఈ మహనీయురాలితో పరిచయం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణా పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్ మాట్లాడుతూ ఘంటసాల శత జయంతి పురస్కారాన్ని కృష్ణవేణి ఇవ్వడం ఆమెకు ఆకృతి ఇచ్చిన అరుదైన గౌరవం అన్నారు. ఇప్పటి తరం సినిమా వాళ్ళకు ఆమె జీవితం ఒక పుస్తకంలా ఉపయోగ పడుతుంది అన్నారు. ప్రముఖ సినీ నటి రోజా రమణి కృష్ణవేణి ఒక లెజెండ్ అంటూ ప్రశంసించారు. ఘంట సాల కోడలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. పూర్వ ప్రధాని పి.వి. మనుమరాలు అజిత స్పందిస్తూ కృష్ణ వేణి నీ చూడాలన్న నా కల ఇప్పటికి నెరవేరింది అన్నారు. కార్యక్రమానికి ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఫిక్కీ సీఎండీ అచ్యుత జగదీష్ చంద్ర, నటుడు మోహన కృష్ణ  మున్నగు పాల్గొన్నారు.



# డిజిటల్ ప్రీమియర్‌కి సిద్ధమైన ఊర్వశివో రాక్షసివో

డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): టాలీవుడ్ యంగ్ హీరో అల్లు శిరీష్, అను ఇమ్మాన్యుయేల్ జంటగా నటించిన 'ఊర్వశివో రాక్షసివో' చిత్రం గత నెలలో థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించిన రీతిలో వసూళ్ళను సాధించలేదు. రాకేష్ శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కి సిద్ధంగా ఉంది. తెలుగు ఓటిటి ప్లాట్‌ఫామ్ ఆహా వీడియో ఈ చిత్రాన్ని డిసెంబర్ 9, 2022న తన ప్లాట్‌ఫారమ్‌లో ప్రీమియర్ చేయనున్నట్లు ప్రకటించింది. థియేటర్‌లలో సినిమాను చూడలేకపోయిన వారు వచ్చే శుక్రవారం నుంచి ఆహాలో చూడవచ్చు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో వెన్నెల కిషోర్, సునీల్, ఆమని, శంకర్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ధీరజ్ మొగిలినేని, విజయ్ ఎం.అచ్చు రాజమణి నిర్మించిన ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు.

# ధమ్కీ ఫస్ట్ సింగిల్ రెడీ



డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ తన తదుపరి చిత్రం 'ధమ్కీ' కోసం మరోసారి మెగాఫోన్ పట్టాడు. నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం యొక్క ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, పాన్ ఇండియన్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. ఫస్ట్ సింగిల్‌ను డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్లు తాజాగా వెల్లడించారు. టైమ్ ఇంకా వెల్లడి కాలేదు. తెలుగుతో పాటు హిందీలో కూడా ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్లా పాటను విడుదల చేయనున్నారు మేకర్స్. రావు రమేష్, రోహిణి, హైపర్ ఆది, పృథ్వీరాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని వన్మయే క్రియేషన్స్, విష్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 17, 2023న థియేటర్లలో విడుదల కానుంది.

# పీవీఆర్ ఆర్ట్ ప్రొడక్షన్ నెం–1 షూటింగ్ ప్రారంభం




డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): పీవీఆర్ ఆర్ట్స్ పతాకంపై  ప్రొడక్షన్ నెం–1 గా రామ్ తేజ్, గరిమ జంటగా రూపొందుతోన్న  నూతన చిత్రం ఈ రోజు ఫిలించాంబర్‌లో షూటింగ్ ప్రారంభమైంది. అక్షయ్ కృష్ణ నల్ల దర్శకత్వంలో పీవీఆర్ నిర్మిస్తున్నారు. ఆనంద్ రాజ్ ఓంకారం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. సమాజంలో జరుగుతోన్న అన్యాయాలను, అక్రమాలను ఓ సామాన్య యువకుడు ఎలా ఎదుర్కొన్నాడు అన్నది చిత్ర కథాంశం. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టగా ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ కెమెరా స్విచ్చాన్ చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పీవీఆర్ ప్యాషన్‌తో ఈ సినిమా నిర్మిస్తున్నాడు. దర్శకుడు అక్షయ్ కృష్ణకు ఫిలిం ఇండస్ట్రీలో ఎంతో అనుభవం ఉంది. కాన్సెప్ట్ బాగుంటే కొత్త, పాత, చిన్నా, పెద్ద అని చూడకుండా ప్రేక్షకులు సినిమాలను ఆదరిస్తున్నారు. అలాంటి మంచి కాన్సెప్ట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. తెలంగాణ ఫిలించాంబర్ తరఫున నా వంతు సాయం సినిమా రిలీజ్ సమయంలో చేస్తా అన్నారు.

ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ మాట్లాడుతూ సినిమా సక్సెస్ అయితే అదే పెద్ద సినిమా. కంటెంట్ బావుంటే సినిమాలను ఆదరించ డానికి ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. ఒక మంచి  కంటెంట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు.


దర్శకుడు అక్షయ్ కృష్ణ నల్ల మాట్లాడుతూ కథ నచ్చి మా నిర్మాత పీవీఆర్ నిర్మించడానికి ముందుకొచ్చారు. ఎక్కడా రాజీ పడకుండా నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నారు. మీడియా నేపథ్యంలో సినిమా ఉంటుంది. అన్ని వర్గాలకు నచ్చే విధంగా సినిమా ఉంటుంది.  త్వరలో చీరాలలో షూటింగ్ ప్రారంభిస్తాం అన్నారు.



## ఫైబ్రోమయాల్జియా

# విశ్రాంతి తీసుకునేలా చేసింది : పూనమ్

డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): ప్రముఖ తెలుగు నటి పూనమ్ కౌర్ తనకు ఫైబ్రోమయాల్జియా వ్యాధి నిర్ధారణ అయినట్టు ప్రకటించింది. మరో తెలుగు నటి సమంత మయోసైటిస్‌తో బాధపడుతున్నట్టు ఇటీవలే ప్రకటించడం గమనార్హం. అంతలోనే పూనమ్ కౌర్ తన అభిమానులకు చేదు వార్త వినిపించింది. తాను ఫైబ్రోమయాల్జియా బారిన పడ్డట్టు పూనమ్ కౌర్ ఇన్ స్టా గ్రామ్ ద్వారా వెల్లడించింది. శరీరం అంతటా తీవ్రమైన నొప్పి, అలసట, డిప్రెషన్ ఫైబ్రోమయాల్జియా వ్యాధి లక్షణాలు. దీన్ని చూసిన అభిమానులు జాగ్రత్తలు తీసుకుని, త్వరగా కోలుకోవాలంటూ కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం పూనమ్ కౌర్ నటించిన నాతి చరామి సినిమా విడుదల కావాల్సి ఉంది. 'ఎన్నో ప్రణాళికలతో ఉత్సాహంగా ఉన్న వ్యక్తిని ఫైబ్రోమయాల్జియా, నిదానించి విశ్రాంతి తీసుకునేలా చేసింది' అంటూ పూనమ్‌కౌర్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొంది.



# న్యాయం కోసం పోరాడే ఓ తల్లి కథ విట్ నెస్

డిసెంబర్ 2 (తెలుగుప్రభ – సినిమా): పారిశుధ్య కార్మికుల కష్టాలను కళ్ళకు కట్టినట్టు చూపించేలా తెరకెక్కిన చిత్రం 'విట్‌నెస్'. మన సమాజంలో ఇప్పటికీ ప్రబలంగా ఉన్న అత్యంత అమానవీయ పద్ధతుల్లో మాన్యువల్ స్కావెంజింగ్ ఒకటి. కార్మికులు ప్రాణాలకు తెగించి మరీ మురుగు కాల్వలు శుభ్రం చేస్తుంటారు. అనేక చర్యలు, విధానాలు అమలులో ఉన్నప్పటికీ, దీనివల్ల ప్రతి సంవత్సరం ఎందరో పేద కార్మికుల ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈ సమస్య ఆధారంగా తెరకెక్కిన 'విట్‌నెస్'ను సోనీ లివ్ అందిస్తోంది. పార్థిబన్ అనే 20 ఏళ్ల కుర్రాడు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ సెప్టిక్ ట్యాంక్‌ను క్లీన్ చేస్తూ మరణిస్తాడు. ఆ కుర్రాడి మరణానంతరం, అతని తల్లి ఇంద్రాణి న్యాయం కోసం పోరాడుతుంది. ఆ పోరాటంలో ఆమె గెలిచిందో లేదో తెలియాలంటే విట్ నెస్ చూడాలి. ప్రముఖ నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి దర్శకుడిగా, సినిమాటోగ్రాఫర్‌గా దీపక్ వ్యవహరించారు.  శ్రద్ధా శ్రీనాథ్, రోహిణి, షణ్ముగ రాజా, అజగం పెరుమాళ్, జి.సెల్వ, రాజీవ్ ఆనంద్, తమిళరసన్, శ్రీనాథ్ తదితరులు నటించిన ఈ చిత్రం డిసెంబర్ 9 నుంచి తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో సోనీ లివ్‌లో మాత్రమే ప్రసారం కానుంది.

Printed and Published by Samayamanthri Chandra Shekara Sarma on behalf of Janachaitanya Publications, printed at M/S.PRAGATHI PUBLICATIONS H.NO.81-130-C1 Venkateshwara Nagar, Kurnool - 518002, Andhra Pradesh. Published from H.NO.40-319, Third Floor, Room No 2, Somisetty Complex, Opp, Raj Theatre, Kurnool - 518001, Kurnool District, Andhra Pradesh.
Editor : Samayamanthri Chandra shekara Sarma. RNI No - APTEL/2015/65440, Email id : editor@teluguprabha.net, Website : www.teluguprabha.net